

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

24-11-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 294, పేజీలు : 10+4 వెల : 6.50



అప్పన్న సన్నిధిలో భారత్ క్రికెటర్లు 2లో

సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తి కన్నుమూత 5లో


# విద్యార్హతతోనే 'కళ్యాణమస్తు'

## షాదీ తోఫాకు కూడా అవే నిబంధనలు

## ఆ రెండు పథకాల లబ్ధిదారులకు నగదు జమ చేసిన సిఎం జగన్

## నూరుశాతం అక్షరాస్యత దిశగా సాగుతున్న రాష్ట్రం



గురువారం కళ్యాణమస్తు, షాదీతోఫా నగదు జమచేస్తున్న సీఎం జగన్

**విజయవాడ, నవంబరు 23,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం రాష్ట్రంలో ఏ సంక్షేమ పథకాన్ని అమలులోకి తీసుకుని వచ్చిన భవిష్యత్తు ప్రయోజనాలకు దృష్టిలో పెట్టుకుంటుందని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రాన్ని సంపూర్ణ సాక్షరాతాంధ్రగాచూడాలన్నదే తన లక్ష్యం అన్నారు. చదువులను మరింతగా ప్రోత్సహించే దిశలోనే వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీ తోఫా కార్యక్రమాలను నిర్మాణాత్మకంగా అమలులోకి తీసుకుని వచ్చామని ఏపీ .కేవలం వందకు వందశాతం సాక్షరతే అనే దిశలో తమ ప్రభుత్వం ఆలోచించడం లేదన్నారు. నూటికి నూరుశాతం పట్టభద్రులుగా ఉండాలన్నదే లక్ష్యంగా పెట్టుకుందన్నారు.అప్పుడే సంపూర్ణ అక్షరాశ్యతను సాధిస్తామన్నారు. కల్యాణమస్తు, షాదీతోఫా కార్యక్రమం ద్వారా లబ్ది లభించాలంటే వధువు,వరులు ఇద్దరు కచ్చితంగా 10వ తరగతిలో కనీస ఉత్తీర్ణతను సాధించాలన్నారు. బాల్య వివాహాలను నివారిం ≫2



### విశాఖలో 35 ప్రభుత్వ శాఖలకు

# భవనాల కేటాయింపు

## ఉత్తర్వులు జారీ

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ పట్టణంలో 35 ప్రభుత్వ శాఖల కార్యాలయాలను ఏర్పాటుకు భవనాలను కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. మంత్రులు,ఉన్నతాధికారులు,కార్యదర్శులకు భవనాలు కేటాయిస్తూ ఆదేశాల జారీ చేసింది.2.27లక్షల చదరపు అడుగుల స్థలం అందుబాటులో ఉందని ప్రభుత్వం ఉత్త_ర్వుల్లో తెలిపింది. కార్యాలయాలు,విడిది అవసరాలకు కుడా భవనాలు కేటాయించింది. ఆంధ్ర యూనివర్శిటీ, రుషికొండ, చినగదిలి సమీపంలో భవనాలు కేటాయించారు.పలు శాఖలకు ఎండాడ, హనుమంత్వాక ప్రాంతాల్లో కేటాయించారు.జీఏడీ,ఆర్ధిక, గ్రామ,వార్డు సచివాలయ, ఇంధన మినహా ఇతర శాఖలకు భవనాలు కేటాయించారు.

అధికారుల కమిటీ సిఫార్సుల మేరకు ప్రభుత్వ శాఖలకు భవనాలు కేటాయించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.సీఎం క్యాంపు కార్యాలయం ఎక్కడో ప్రభుత్వం జీవో వెల్లడించలేదు.ప్రభుత్వం తీసుకుంటున్న ఈ నిర్ణయాలను అనుసరించి విశాఖలో వివిధ కీలక శాఖలు మజిలీ కార్యాలయాలను నిర్వహిస్తాయని భావిస్తున్నారు.ఏపీ ప్రభుత్వ పరిపాలనా వికేంద్రీకరణలో భాగంగా విజయవాడ(అమరావతి)లో శాసన రాజధాని, విశాఖ పరిపాలన రాజధాని ఏర్పాటు చేస్తానని ప్రకటించింది.కర్నూలు హైకోర్టును ఏర్పాటు చేసి న్యాయరాజధానిని చేస్తానని వెల్లడించింది.ఈ ప్రతిపాదనకు అసెంబ్లీ మద్దతు ≫2

### ఒబిసి జాబితాలోకి

# తూర్పు కాపులు!

## రంగం సిద్ధం: ఎంపి జివిఎల్



**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** తూర్పు కాపులను ఒబిసి జాబితాలో చేర్చేందుకు పూర్వరంగం సిద్దమైందని భారతీయ జనతాపార్టీ ఎంపి జివిఎల్ నరసింహారావు స్పష్టం చేసారు.ఈ విషయంలో సందేహాలకు తావులేదన్నారు.నేషనల్ కమిషన్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ (ఎనసిబిసి) తూర్పు కాపులను ఒబిసి జాబితాలో చేర్చేందుకు ఒకటి, రెండు రోజుల్లో సిఫార్సు చేయనుందన్నారు. విజయవాడలో ఆయన మీడియాకు విడుదల చేసిన ప్రకటనల్లో గత సెప్టెంబరు13న జరిగిన ఎన్‌సిబిసి సమావేశంలో తూర్పుకాపులను ఒబిసి జాబితాలో చేర్చే విషయంపై అన్ని కొణాల్లో చర్చ జరిగిందన్నారు. ఎస్‌సిబిసీ సిఫార్సు చేస్తే ,దాదాపు పని అయిపోయినట్లేనన్నారు.గత ప్రభుత్వాలు ఆ దిశగా ఏ మాత్రం కృషి చేయలేదని ఆయన విమర్శించారు.

ఏపీ సచివాలయంలో డిస్ట్రిక్ డెవలప్‌మెంట్ కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ తొలి సమావేశం జరిగిందన్నారు.తాను ఈ సమావేశంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వం పథకాల వారిగా జారీ చేసే నిధులకు తగిన ప్రచారం కల్పించకోవడంపై ప్రశ్నించినట్లు తెలిపారు.జలజీవన్ మిషన్(జేజెఎం) కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం తన వాటా నిధులు ఎందుకు కేటాయించడంలేదని ప్రశ్నించినట్లు తెలిపారు.దేశంలో నరేంద్రమోడీ ప్రధాని కావడం ఖాయమన్నారు.

తమ పార్టీ తెలంగాణాతో సహా ఎన్నికలు జరిగే అయిదు రాష్ట్రాల ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తోందన్నారు.తమ పార్టీ ఏపీలో జనసేనతో మాత్రమే కలిసి పోటీ చేయలనుకుంటుందన్నారు. పార్టీలో కొందరు వ్యవహార నాయకుల వ్యవహార సరళి వారి ఆలోచన వైఖరికి అనుకూలరీతిలో ఉంటుందన్నారు.ఆ అంశాలు అధిష్టానం పరిధి లోనివన్నారు.



బస్సు యాత్ర సభకు హాజరైన జనసందోహం



గురువారం బొబ్బిలిలో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర సభలో మాట్లాడుతున్న డిప్యూటి సిఎం ముత్యాల నాయుడు తదితరులు

# వైఎస్సార్ ప్రభుత్వంతోనే సామాజిక న్యాయం

**బొబ్బిలి (విజయనగరం జిల్లా) నవంబరు 23 ప్రభాతవార్త:** గిరిజన ప్రాంతానికి చెందిన వ్యక్తిని ఉప ముఖ్యమంత్రిని చేసిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని, సామాజిక సాధికారత అంటే ఇదేనని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. గురువారం సాయంత్రం బొబ్బిలిలో స్థానిక శాసన సభ్యులు శంబంగి వెంకట చినప్పలనాయుడు అధ్యక్షతన వైఎస్సార్సీ సామాజిక బస్సు యాత్ర జరిగింది. దీనికి ముందు వైఎస్సార్సీ ప్రజా ప్రతినిధులు, పార్టీనాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ పరిధిలోని రామభద్రపురం నుండి భారీ బైకుర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్సు యాత్ర జరిగింది. ఈ సందర్భంగా బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ బొబ్బిలిలో గతంలో ఎన్నడు చూడని అభివృద్ధి జగన్‌మోహనరెడ్డి పాలనలో చూస్తున్నామన్నారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయడంలో భాగంగానే విశాఖలో పరిపాలన రాజధాని పెట్టాలనే సిఎం జగన్‌ఆలోచన అని, ఇదిఉత్తరాంధ్రాకి సువర్ణ అవకాశమన్నారు. సామాన్య రైతుకుటుంబంలో పుట్టిన వ్యక్తులను ప్రజాప్రతినిధులుగా చేయడమేకాకుండా ఉన్నత ≫2

### ఐఆర్‌ఆర్ కేసు:

# బాబు బెయిలుపై నేడు హైకోర్టు విచారణ

**విజయవాడ, నవంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని ప్రాంతంలో అంతర్గత రహదారి (ఐఐఆర్)లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిందితునిగా ఉన్నారు.ఈ కేసులో తనకు ముందస్తుగా బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఆయన తరపు న్యాయవాదులు ఎపి హైకోర్టును ఆశ్రయించారు.ఈ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్ ఈ నెల24న అంటే శుక్రవారం హైకోర్టు విచారించనున్నది.ఇప్పటికే ఈ కేసులో చంద్రబాబు న్యాయవాదులు హైకోర్టు ముందు తమ వాదనలు విన్పించారు.గురువారం సీఐడి న్యాయవాది శుక్రవారం తన వాదనలను విన్పిస్తూంది.

# నేడు విశాఖకు పవన్



**అమరావతి, నవంబరు 23, ప్రభాత వార్త ప్రతినిధి:** మత్స్యకారులకు ఆపత్కాలంలో అండగా నిలబడేందుకు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ శుక్ర వారం విశాఖపట్నం రానున్నారు. మత్స్యకారుల జీవనోపాధికి దోహదపడే ఫిషింగ్ బోట్లు ఇటీవల అర్ధరాత్రివేళ అగ్ని ప్రమాదంలో దహనం అయ్యాయి... ఆ బోట్లు యజమానులను పరామర్శించి రూ.50వేలు చొప్పున ఆర్థికాసయం అందజేయనున్నారు.. మత్స్యకారులకు అండాగ నిలిచేందుకు స్వయంగా తానే సహాయం చేయటానికి వస్తానని పవన్ మాట ఇచ్చారు.. ఈమేరకు శుక్రవారం మధ్యాహ్నం విశాఖకు చేరుకుని ఫిషింగ్ హార్బర్‌లోని ఘటనాస్థలాన్ని పరిశీలిస్తారు. బాధిత మత్స్యకారులతో సయయంగా ఆయన మాట్లాడతారు.. వారి జీవనస్థితిగతులను అడిగి తెసుకుంటారని పార్టీశ్రేణులు తెలిపారు.



ఉపాధ్యాయులను విచారిస్తున్న డిప్యూటీ డిఇఒ రాజగోపాల్‌రెడ్డి

### విద్యాశాఖాధికారితో

# విచారణ కమిటీ ఉక్కిరిబిక్కిరి

- డెలివరీ చలానాతో పరారైన అధికారి
- అయోమయంలో విచారణ కమిటీ, కస్తూర్బా యాజమాన్యం
- అధికారి ఆదేశాలు బేఖాతరు
- స్కూళ్ల విచారణకు డుమ్మా

**రాజంపేట, నవంబరు 23, ప్రభాతవార్త:** విద్యాశాఖలో జరుగుతున్న మండల విద్యాశాఖాధికారి అక్రమాలకు ఉమ్మడి కడప, అన్నమయ్య జిల్లాలోని విద్యాశాఖ ఉన్నతాధికారులకు పెద్ద సమస్యగా మారింది. గత ఆరు నెలల నుంచి ఓబులవారిపల్లె మండలంలో విద్యాశాఖాధికారిగా అక్రమాలు, అవినీతి,ఆగడాలు 6నెలలుగా మితిమీరిపోతూ మండలంలోని ఉపాధ్యాయులను విద్యపట్ల ఆసక్తిలేకుండా వివాదాలతో ఊగిసలాడు ≫2



టన్నెల్ నుండి కార్మికులను వెలికి తీసేందుకు ప్రభుత్వం చర్యలు



ఘటనా ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్ సింగ్

# తుదిదశకు 'టన్నెల్' రెస్క్యూ ఆపరేషన్

## 41 మంది కార్మికులను రక్షించేందుకు చర్యలు

**డెహ్రాడూన్, నవంబర్ 23:** ఉత్తరాఖండ్ సిల్క్యారా టన్నెల్ కుప్పకూలిన ఘటనలో అందులో చిక్కుకుపోయిన 41 మంది కార్మికులను రక్షించేందుకు రెస్క్యూ కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయి. విదేశీ నిపుణులతో పాటు ఎన్డిఎంఎ, ఇతర ఏజెన్సీలు గత 12 రోజులుగా వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. తాజాగా వారి ప్రయత్నాలు తుది దశకు చేరుకున్నాయి. మొత్తం 52 మీటర్లు దూరంలో చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు మరో 10 మీటర్లు డ్రిల్లింగ్ చేస్తే సరిపోతుంది. వారిని విజయవంతంగా బయటకు తీసుకురావచ్చు. తాము మిమ్మల్ని రక్షించే పనుల్లో దగ్గరకు వచ్చామని కార్మికులకు ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్ దామి భరోసా ఇచ్చారు. ఇదిలా ఉంటే ఉత్తరకాశీ సొరంగం వద్దకు స్థానిక గ్రామస్తులు దేవతామూర్తులను పల్లకీలో అక్కడికి తీసుకువచ్చారు. టన్నెల్‌లో కార్మికులు చిక్కుకుపోయినప్పటి నుంచి స్థానికంగా ఉన్న ≫2



గురువారం శ్రీసిటీలో ఏసి పరిశ్రమను ప్రారంభించిన జపాన్ ప్రతినిధులు

### శ్రీసిటీలో మరో

# ఏసి పరిశ్రమ

## ఆగ్నేయ ఆసియాలోనే అతిపెద్ద ప్లాంట్

## 75.5 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు

**తడ, నవంబరు 23 ప్రభాతవార్త:** తడకు సమీపంలోని శ్రీసిటీ పారిశ్రామిక వాడలో జపాన్‌కు చెందిన బహుళజాతి ఎయిర్ కండిషనింగ్ తయారీ కంపెనీ డైకిన్ తన ఉత్పత్తులు ప్రారంభించింది. డైకిన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (డిఐఎల్) అనుబంధ సంస్థ డైకిన్ ఎయిర్ కండిషనింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ గురువారం శ్రీసిటీలోని డొమెస్టిక్ టారిఫ్ జోన్‌లో 75.5 ఎకరాల విస్తీర్ణంలో ఈ అధునాతన పరిశ్రమను ప్రారంభించింది. ఇది ఆ సంస్థకు సంబంధించి మన దేశంలో ప్రారంభించబడిన మూడవ యూనిట్. ఆగ్నేయ ఆసియా ఖండంలో అతిపెద్ద పరిశ్రమగా చెబుతున్నారు.

జపాన్ కాన్సుల్ జనరల్ మసయుకి టాగా, ఇన్వెస్ట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మరియు సిఇఒ నివృతిరాయ్, జపాన్‌లోని మాజీ భారత రాయబారి సుజన్ హినోయ్, శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి సమక్షంలో ఈ పరిశ్రమను ప్రారంభించారు. డిఐఎల్ సిఇఒ మరియు ప్రెసిడెంట్ మసనోరి టోగావా, డైకిన్ ఇండియా ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కన్వల్‌జీత్ జావా నూతన ఉత్పత్తి కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్లాంట్‌లో ఏడాదికి 1.5 మిలియన్ ఏసి యూనిట్లతో పాటు కంప్రెసర్లు, కంట్రోలర్ బోర్డులు, ఇతర విడిభాగాలను ఉత్పత్తి చేయనున్నారు. పెరుగుతున్న దేశీయ అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా ఈ పరిశ్రమ అత్యాధునిక ఉత్పత్తులను అందిస్తుందని నిర్వాహకులు తెలిపారు. 2050నాటికి నికర జీరో కార్బన్ ఉద్గారాలను సాధించాలనే డైకిన్ ఆకాంక్షకు అనుగుణంగా దేశీయ అవసరాలతోపాటు పశ్చిమఆఫ్రికా, శ్రీలంక, భూటాన్,నేపాల్, బంగ్లాదేశ్, దక్షిణ అమెరికా, తూర్పు ఆఫ్రికా వంటి ఎగుమతి ≫2



గురువారం వైఎస్ జగన్‌తో రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సుల్ జనరల్ చాంగ్- న్యూన్ కిమ్ భేటీ

## సీఎం జగన్‌తో కొరియా కాన్సుల్ జనరల్ భేటీ

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డితో రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సుల్ జనరల్ చాంగ్- న్యూన్ కిమ్ గురువారం మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో సీఎం జగన్‌తో సమావేశమయ్యారు.రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సుల్ జనరల్ చాంగ్- న్యూన్ కిమ్‌కు సీఎం జగన్ ఆయన రాక సందర్భంగా పుష్పగుచ్ఛం అందించారు.ఆయనకు రాష్ట్ర ప్రభుత్వం తరపున జ్ఞాపికను అందించారు.ఈ సందర్భంగా రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సుల్ జనరల్ చాంగ్- న్యూన్ కిమ్ ఏపీ ప్రభుత్వ విధానాలు,అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు గురించి విన్నాను తెలిపారు.పేదరిక నిర్మూలన దిశలో విద్యకు ఇంత ప్రాధాన్యతను ఇవ్వడం,అందరికి వైద్య అందించడం విశేషంగా అభివర్ణించారు.తమ రాష్ట్రంలో ఉన్న తలో సృజనాత్మకత శక్తి అధికంగా ఉందని సీఎం జగన్ రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సుల్ జనరల్ చాంగ్- న్యూన్ కిమ్‌కు వివరించారు.కృత్రిమ మేధస్సు ను వినియోగించుకునే దిశలో వారికి విద్యా సహాయం కల్పిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులకు ప్రాథమిక విద్యాస్థాయి నుంచే ఏఐని అభివృద్ధి చేస్తామన్నారు. పారిశ్రామికరణ పరంగా తమ రాష్ట్రంలో అనుకూల పరిస్థితులున్నాయన్నారు. జిఐసిలో తమ రూ.లక్షల కోట్లలో పెట్టుబడులు వచ్చినట్లు వివరించారు.రిపబ్లిక్ ఆఫ్ కొరియా కాన్సుల్ జనరల్ చాంగ్- న్యూన్ కిమ్ తాము ఏపీకి అన్ని విధాలుగా సహకరిస్తామని తెలిపారు.

## వైఎస్సార్ ప్రభుత్వంతోనే సామాజిక న్యాయం

≫ పదవులు ఇచ్చి జగన్ తన పక్కన కూర్చో బెట్టుకున్నారని, సామాజిక న్యాయానికి, సాధికారతకి ఇదే నిదర్శనమని అన్నారు. బీసీలకు 17 మంత్రి పదవులను ఇచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్, వైఎస్సార్సీపీ విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ బొబ్బిలికి రెవెన్యూ డివిజన్ తెచ్చి ఈ ప్రాంత ప్రజల కల సాకారం చేసిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. బొబ్బిలిలో సాధికార యాత్రకు వచ్చిన అశేష జన వాహినిని చూస్తుంటే పట్టలేని ఆనందంగా ఉందన్నారు. దీనికి బల్లి శంబంగి వెంకట చినప్పలనాయుడును మళ్లీ ఎమ్మెల్యే స్థానంలో కూర్చో బెడతారన్న భరోసా వచ్చిందన్నారు.

ఈ ప్రాంతంలో చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యపై దృష్టి పెడతామని అన్నారు. గత ప్రభుత్వంలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని దానిని వైఎస్సార్సీపీ ప్రభుత్వంలోని మంత్రి బొత్స సత్యనారాయణతో పాటు తామంతా కలిసి సరిదిద్దుతామని మజ్జి శ్రీనివాసరావు ఈ సందర్భంగా హామీ తాగునీరు ,సాగునీరు, తదితర ప్రజల అవసరాలను గుర్తించి వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని అన్నారు. గత పాలకులు చేయని అభివృద్ధిని బొబ్బిలి ప్రాంతానికి ఎమ్మెల్యే శంబంగి చేసి చూపించారని అన్నారు. సుజయ కృష్ణ రంగారావు మంత్రి పదవి కోసం వైఎస్ఆర్‌సిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి వెళ్లారని, ఎమ్మెల్యేగా, మంత్రిగా ఆయన బొబ్బిలికి చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. పైగా వైఎస్సార్సీపీ చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ బొబ్బిలిలో మున్సిపల్ చైర్మన్‌గా బేబీ నాయన ఎన్ని సమావేశాలకు హాజరయ్యారో చెప్పగలరా అని ప్రశ్నించారు. అలాంటి వ్యక్తికి అభివృద్ధి అంటే ఎలా తెలుస్తుందని ఆక్షేపించారు.

ఇందిరమ్మ కాలనీ, వైఎస్ఆర్ కాలనీలలో, నాయుడు కాలనీలలో పలు అభివృద్ధి పనులు చేసామని అన్నారు. అభివృద్ధికి సహకరిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహనరెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయడం మన కర్తవ్యమన్నారు. ఉప ముఖ్యమంత్రి, సాలూరు ఎమ్మెల్యే పీడిక రాజన్నదొర, ఎమ్మెల్యేలు జోగారావు, బొత్స అప్పల నరసయ్య, పప్పల శ్రీవాణి, ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎంఎల్‌సీ పెనుమత్స సూర్య నారాయణరాజు, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు, కోఆర్డినేటరు శంబంగి వేణుగోపాలనాయుడు, శ్రీకాంత్, ఎంపిపి శంబంగి లక్ష్మి, సంకిలి శాంతకుమారి తదితరులు కూడా ఈ సభలో పాల్గొన్నారు.



సింహాచలం అప్పన్న సన్నిధిలో భారత్ క్రికెటర్లు

## అప్పన్న సన్నిధిలో భారత్ క్రికెటర్లు

**సింహాచలం,నవంబరు23,ప్రభాతవార్త:** భారత క్రికెట్ జట్టు సభ్యులు వాషింగ్ టన్ సుందర్ ,తిలక్ వర్మ బృందం గురువారం సింహాచలం శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామివారి దర్శించుకున్నారు. ఈఓ. ఎస్. శ్రీనివాసమూర్తి ,ప్రధానార్చకులు శ్రీనివాసాచార్యులు పరివారం క్రికెటర్లకు సంప్రదాయంగా స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకున్న క్రికెటర్లు స్వామివారిని ప్రార్థించుకున్నారు. అంతరాలయంలో అర్చకులు వీరి పేరున అర్చన చేశారు. అర్చకులు గోవింద నామస్మరణ చేయగా క్రికెటర్లు శ్రుతికలిపారు. గోదాదేవి సన్నిధిలో పారాయణులిచ్చారు. క్రికెటర్లను వేదా మండపంలో ఆశీనులనుచేసి నాదస్వర వాయిద్యాలు వేద పండితులు మంత్రోచ్ఛరణల నడుమ అర్చకులు ఆశీర్వాదం చేశారు. స్వామివారి చిత్ర పటం, శేష వస్త్రాలు, ప్రసాదాలను, క్షేత్ర మహత్యం పుస్తకాలను, ఈఓ క్రికెటర్లకు అందజేశారు. అనంతరం అంతాకలిసి ఆలయ శిఖర దర్శనం చేసుకున్నారు. ధ్వజస్తంభం వద్ద క్రికెటర్లు సాష్టాంగ ప్రణామం చేసుకున్నారు. అధికారులు ,ఉద్యోగులు క్రికెటర్లతో ఫోటోలు దిగారు. క్రికెటర్లు బృందంతో నగరానికి చెందిన మాజీ క్రికెటర్ గౌరీశంకర్ ఉన్నారు.

# ఆర్థిక అవకతవకలు

## సీఎం సహా 41 మందికి హైకోర్టు నోటీసులు

**విజయవాడ,నవంబరు23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఆర్థిక పరిస్థితుల్లో అవకతవకలు జరిగాయని అభియోగాలతో నర్సాపురం ఎంపీ కనుమూరి రామకృష్ణం రాజు రాష్ట్ర హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

గురువారం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఏపీ హైకోర్టు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో సహ మొత్తం 41 మంది ప్రతివాదులకు నోటీసులు ఇచ్చింది.ఈ కేసు విచారణను డిసెంబరు 14వ తేదికి వాయిదా వేసింది.రాష్ట్రంలో అమలవుతున్న పథకాల మాటున ఆర్థిక అవకతవకలు జరుగుతున్నాయిని రఘురామ తన పిటిషన్‌లో అభియోగించారు.ఈ అంశాలపై సీబీఐతో విచారణ జరిపించాలని కోరారు.ప్రభుత్వం తరపున ఈ కేసులో ప్రభుత్వం తరపున ఏజీ శ్రీరామ్ వాదనలు వినిపించారు.ప్రజా ప్రయోజన లేకుండా వ్యక్తిగత ఉద్దేశంతో పిటిషన్ వేసారని కోర్టు దృష్టికి తీసుకెళ్ళారు.పిటిషన్‌కు విచారణ అర్హత లేదని వివరించారు. పిటిషనర్ తరపు న్యాయవాది ఈ కేసులో పిటిషన్ వేయగానే ప్రభుత్వం పలు రికార్డులను ధ్వంసం చేసిందని కోర్టుకు తెలిపారు.అందుకు ఆధారాలున్నాయా? మీ అభియోగాలకు రుజువులున్నాయా! అని న్యాయమూర్తి ఏంపీ రామ కృష్ణం రాజు తరపు న్యాయవాదిని ప్రశ్నించారు. ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం 41మందికి ప్రతివాదులకు నోటీసులు జారీ చేయాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

## విచారణ కమిటీ ఉక్కిరిబిక్కిరి

≫ తున్నట్లు తెలుస్తోంది. దీంతో బుధవారం ఆర్‌జేడీ వెంకట కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు కడప జిల్లా డిప్యూటీ విద్యా శాఖాధికారి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆరు మందితో కలిసి విచారణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ మొదటగా మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో అవినీతి అక్రమాలపై విచారణ జరిపినట్లు తెలిసింది. ఈ విచారణలో 150 సెట్ల పాఠ్యపుస్తకాలు, జెవిటిఎ కిట్లు పంపిణీ చేసి 202 కిట్లను పాఠశాలకు అందజేసినట్లు అధికారి తప్పుడు రికార్డును రాసుకుంది. విచారణలో ఈ వ్యవహారం బయట పడింది. విచారణలోనే ఉండకూడని ఈ అధికారి ఆమెకు ఇచ్చిన పొరుగు మండలం ఆయన రైల్వేకోడూరు మండలంలోని పాఠశాలల తనిఖీలకు దుమ్మాకొట్టి పైస్థాయి అధికారులు ఇచ్చిన ఉత్తర్వులను బేఖాతరు చేసినట్లు తెలిసింది. విధులకు దుమ్మా కొట్టడమే కాకుండా అనుమతి లేకుండా విచారణ కమిటీలో ప్రవేశించి అక్కడ బయట పడిన అక్రమాల డెలివరీ నోటీసును చూస్తానని తీసుకొని అధికారుల ముందే పారిపోయినట్లు తెలిసింది.

దీంతో విచారణ కమిటటీ, పాఠశాల యాజమాన్యం సుమారు గంటన్నర పాటు ఉక్కిరిబిక్కిరి, అయోమయంలో పడ్డట్లు తెలుస్తోంది. ఈ అధికారిపై గత 3, 4 నెలల క్రితమే అన్నమయ్య జిల్లాకు చెందిన విద్యాశాఖాధికారుల కమిటీ విచారణ చేపట్టినట్లు సమాచారం. ఈవిచారణలో ఉపాధ్యాయులు పెట్టిన ఆరోపణలు 26 మేరకు విచారణలో 26 పైగా అవినీతి అక్రమాలు చేసినట్లు నిర్ధారణై ఆ నివేదికలో కూడా ఆర్‌జేడీకి పంపినట్లు తెలిసింది. ఈ మేరకు ఆయన రెండు షోకాజులు కూడా ఆ అధికారికి పంపినట్లు తెలుస్తోంది. ఇంత తతంగం జరిగినా ఆ అధికారిపై చర్యలు తీసుకోవడం తుంగలో తొక్కి తిరిగి పక్క జిల్లా అయిన కడప నుంచి ప్రత్యేక విచారణ కమిటీని నియమించడం పట్ల ఆయన అంతర రహస్యం అంతుబట్టడం లేదు. గత ఆరునెలలుగా ఓబులవారిపల్లి మండలంలో విద్యకు విఘాతం కలిగి ఉపాధ్యాయులు, విద్యాశాఖాధికారుల మధ్య వివాదాలు ముదిరి పాకాన పడుతున్నా వీటిని క్షణంలో పరిష్కరించాల్సిన ఆర్‌జేడీ జాప్యంచేయడం పట్ల అంతు పట్టడం లేదు. వివాదానికి ఈ అధికారి ఆజ్యం పోసి పెంచి పోసిస్తున్నట్లు మండలంలోని ప్రతి ఉపాధ్యాయుడి నోటా వస్తున్న మాటగానే ఉంది. విద్యకు మండలానికే ఆదర్శంగా ఉండాల్సిన ఈ విద్యాశాఖాధికారిణి వ్యవహారశైలి ఒక లేగ దూడతో దొడ్డెడు ఆవులు చచ్చాయన్న చందంగా అనుకోవడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదని తెలుస్తోంది.

## రెస్క్యూ ఆపరేషన్

≫ ప్రజలు వారిని రక్షించాలంటూ దేవతలను ప్రార్థిస్తున్నారు. ఈ రోజు డోలీలో దేవీదేవతలను సొరంగం ఉన్న ప్రాంతానికి తీసుకువచ్చారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ అధికారి లెఫ్టినెంట్ జనరల్ సయ్యద్ అటా హస్నైన్ మాట్లాడుతూ 41 మందిని రక్షంచడానికి డ్రిల్లింగ్ పనులు మరో రెండు గంటల్లో పూర్తవుతాయని, కార్మికులు, రెస్క్యూ టీం ఇద్దరూ ప్రమాదంలో ఉన్నారని అన్నారు. కార్మికులను చేరుకోవాలంటే మొత్తం 57 మీటర్లు డ్రిల్లింగ్ చేయాల్సి ఉంటే ప్రస్తుతం 47 మీటర్ల లోతు వరకు పనులు పూర్తయ్యాయి. కార్మికుల చికిత్స కోసం ఇప్పటికే ప్రమాదం జరిగిన స్థలంలో అంబులెన్స్‌లు సిద్ధంగా ఉన్నాయి. వీరికి చికిత్స అందించేందుకు 41 బెడ్లతో ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. నవంబర్ 12న సిల్క్యారా సొరంగం కూలిపోయింది. అందులో పనిచేస్తున్న 41 మంది కార్మికులు చిక్కుకుపోయారు. ఉత్తరకాశీ జిల్లాలో బ్రహ్మఖల్, యమునోత్రి జాతీయ రహదారిపై ఈ సొరంగాన్ని నిర్మిస్తున్నారు.

## భవనాల కేటాయింపు

≫ లభించింది,ఈ క్రమంలో న్యాయసాంకేతిక పరమైన అంశాలను సాంకేతికంగా సరిదిద్దుకుని అనంతరం మూడు రాజధాను బిల్లు తిరిగి ప్రవేశపెడతామని వెల్లడించి సంబంధిత బిల్లును ఉపసంహారించింది.తాజాగా విధానపమైన నిర్ణయాల్లో భాగంగా విశాఖలోను మజిలీ కార్యాలయం ఏర్పాటు చేసుకుని అక్కడ నుంచి పరిపాలనా వ్యవహారాలు సాగించాలని సీఎం జగన్ నిర్ణయించుకున్నారు.ఈ విషయాన్ని ఆయన స్వయంగా వెల్లడించారు.అవసరతను అనుసరించి తాజా నిర్ణయం మేరకు ఆయన విశాఖ,విజయవాడల్లో మకాం చేసిపరిపాలనా వ్యవహారాలు కొనసాగిస్తారు.

## ఎసి పరిశ్రమ

≫ మార్కెట్లకు సేవలు అందించేందుకు వాతావరణ అనుకూల ఎసిలు ఇక్కడ తయారవుతాయని చెప్పారు. ఎయిర్ కండిషనర్ల దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి ప్రభుత్వం అమలు చేసిన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకంలో భాగంగా డైకిన్ సంస్థ భారీ పెట్టుబడితో దీన్ని ఏర్పాటు చేసిందన్నారు.

ఈ సందర్భంగా సంస్థకు చెందిన పలువురు ప్రముఖులతో పాటు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ భారత్ ఆత్మ నిర్భర్ మేకిన్ ఇండియా ఆశయాలకు అనుగుణంగా డైకిన్ సంస్థ సాధించిన విజయాలు, నిబద్ధత అభినందనీయం అని కొనియాడారు.

కేంద్ర టిపిఐఐటి వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరి డి.బాల మురుగన్, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజి ఏజన్సీ గ్రూప్ సిఇఓ కిరణ్ సలికిరెడ్డి, తిరుపతి పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ వి.రామకృష్ణారెడ్డి, తిరుపతి జిల్లా అగ్నిమాపక అధికారి రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్హతతోనే 'కల్యాణమస్తు'

≫ చడం, పిల్లలు చదువులను ప్రోత్సహించడం,పేద కుటుంబాలకు చెందిన చెల్లెమ్మల పెళ్లిళ్లకు అండగా నిలుస్తున్నామన్నారు. ఇదే సందర్భంలో ప్రతి చెల్లెమ్మ, ప్రతి తమ్ముడిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో అడుగులు ముందుకు వేస్తున్నామన్నారు. దూదేకుల, నూర్ భాషాల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని వారికి కుడా వైఎస్సార్ షాదీ తోఫాతో సమానంగా లబ్ది రూ.10,00,000లకు పెంచి అందిస్తున్నట్లు సిఎం జగన్ తెలిపారు. బుధవారం తన వ్యక్తిగత మజిలీ కార్యాలయం నుంచి జూలై-సెప్టెంబరు త్రైమాసికానికి అర్హులైన 10,511 మంది లబ్దిదారులకు రూ.81.54కోట్లు జమచేసారు. మూడు నెలల్లోలో వివాహం చేసుకున్న అర్హులైన 10.511 మంది లబ్దిదారులకు "వైఎస్సార్ కల్యాణ మస్తు", "వైఎస్సార్ షాదీతోఫా" కింద ఈ మొత్తాలను వారి బ్యాంకు ఖాతాలకు కంప్యూటర్ బటన్‌నొక్కి సీఎం జగన్ జమచేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన భారీ మొత్తానికి సంబంధించిన నకలు చెక్కును సిఎం జగన్ ఆవిష్కరించారు. ఇప్పటి వరకు 46,062 మంది వైఎస్సార్ కల్యాణ మస్తు","వైఎస్సార్ షాదీతోఫా" లబ్దిదారులకు రూ.348.84కోట్లు జమ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వివిధ జిల్లా కలెక్టరేట్‌లు, కన్వెన్షన్ సెంటర్‌ల్లో ఉన్న మంత్రులు, ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సీలు. జిల్లా కలెక్టర్లు, ఆయా శాఖ జిల్లా స్థాయి ఉన్నతాధికారులతో నిర్వహించిన వర్చువల్ సమావేశంలో సిఎం జగన్ తెలిపారు. పేద తల్లిదండ్రులకు తమ పిల్లలను చదివించి, వారి వివాహన్ని గౌరవ ప్రదంగా జరిపించే సామాజిక బాధ్యతను నిర్వహించేందుకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఎస్సి, ఎస్టీ. బీసీ. మైనార్టీలు, దివ్యాంగులు, భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లోనుని ఆడపిల్లలకు "వైఎస్సార్ కల్యాణ మస్తు" కార్యక్రమం ద్వారాను మైనార్టీ యువతులకు "వైఎస్సార్ షాదీతోఫా" ను అందిస్తున్నామన్నారు.వధూవరుల వివాహమైన 30 రోజుల లోపు తమ దగ్గర్లోని గ్రామ/వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మధ్య దళారుల ప్రమేయం లేకుండా గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా అర్హులైన వధువు వరులందరికి రూ.1,50,000 వరకు ఆర్థికసాయం అందుతుందన్నారు.వేరిఫికేషన్ పూర్తయిన తరువాత మూడు నెలల పరిధిలో వివాహాలు చేసుకున్న వారికి "వైఎస్సార్ కల్యాణ మస్తు","వైఎస్సార్ షాదీతోఫా" అందిస్తామన్నారు. రాష్ట్రంలోని మహిళలకు సాధికారత కల్పించాలనే లక్ష్యంతో కులాంతర వివాహాలు చేసుకున్న వధువులకు వారి ఖాతాలోనే,అదే కులంలో వివాహాలు చేసుకున్నవధువులకు వారితల్లుల బ్యాంకు ఖాతాల్లో ఆర్థిక సాయాన్ని పలువురి సూచన మేరకు జమచేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.గత ప్రభుత్వ పేద యువతులకు పెళ్లికానుకలను ఇస్తానని చెప్పి మోసగించిందన్నారు.17,709 మంది లబ్దిదారులకు ఇస్తామన్న మొత్తాలు రూ.68.66 కోట్లు ఇవ్వకుండా ఎగొట్టిందన్నారు.తమ ప్రభుత్వం గత ప్రభుత్వం ఇస్తామన్న రెట్టింపు మొత్తాన్ని పేద వధూవరుల పెళ్లికి ఇస్తామని,కార్యచరణను చేపట్టిందన్నారు. ఎస్సీ వర్గాలకు చెందిన వధువుకు పెళ్లికి రూ.లక్ష, ఎస్సీ వర్గానికి చెందిన వధువు కులాంతర వివాహం చేసుకుంటే రూ.1.20లక్షలు,ఎస్‌టీ వధువు పెళ్ళికి రూ.లక్ష,కులాంతర వివాహం చేసుకునే ఎస్టీ వధువుకు 1.20లక్షలు,బిసి వర్గాలకు చెందిన వధువుకు రూ.50వేలు,బీసీ వర్గానికి చెందిన యువతి కులాంతర వివాహం చేసుకుంటే రూ.75వేలు,మైనార్టీ వర్గాలకు చెందిన యువతి వివాహం చేసుకుంటే రూ.లక్ష,విభిన్న ప్రతివంతుల వర్గాల పరిధిలోని వధువుకు రూ.1.50లక్షలు, భవన నిర్మాణ కార్మిక వర్గాలకు చెందిన యువతి వివాహానికి రూ.20వేలు "వైఎస్సార్ కల్యాణ మస్తు","వైఎస్సార్ షాదీతోఫా" కింద అందిస్తామని తెలిపారు.రాష్ట్రంలో విద్యావంతులైన కుటుంబాలు పూర్తిస్థాయిలో వృద్ధి చెందాలన్నలక్ష్యంతో "వైఎస్సార్ కల్యాణమస్తు","వైఎస్సార్ షాదీతోఫా"లు అందించడానికి 10వ తరగతి విద్యార్హతను తప్పనిసరి చేసామన్నారు.ఇక విద్యను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయాలనే తీసుకుంటుందన్నారు.

### వారం - వర్జ్యం

తేది : 24-11-2023, శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
ద్వాదశి రా.7.06, రేవతి సా.4.00,
వర్జ్యం లేదు, దు.ఉ.8.31-9.16,
2) మ.12.16-1.06
శుభసమయం లేదు, అనురాధ కార్తె
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

### వార్తాఫలం

**మేషం :** దీర్ఘకాలం గుర్తుండిపోయే పనులు చేయడానికి అనుకూలం. సాంప్రదాయాలపైన మక్కువచూపుతారు.

**వృషభం :** లౌక్యం లోపించడం వలన కొన్ని సమస్యలు ఏర్పడినా దైవానుగ్రహం వలన ఇబ్బందులేర్పడవు.

**మిథునం :** వైజ్ఞానిక విషయాలు ఆకర్షిస్తాయి. రచనా,వ్యాసంగాల పట్ల ఆసక్తిని కనబరుస్తారు.

**కర్కాటకం :** శుభకార్యాలకు సంబంధించిన విషయంలో మధ్యవర్తులను ఆశ్రయిస్తారు.

**సింహం :** ఆరంభశూరత్వంతో కొత్త పనులను ప్రారంభించే అవకాశాలున్నాయి. ధనలాభం.

**కన్య :** కార్యాలయంలో సమర్థవంతంగా విధులను నిర్వహించగలుగుతారు.

**తుల :** పొదుపు పథకాలకు శ్రీకారం చుడతారు. ఋణం ఇవ్వడం తీసుకోవడం రెండూ తగదు.

**వృశ్చికం :** కాలానుగుణంగా మార్పులు అవసరమని భావిస్తారు. మనోబలం అధికంగా కలిగి ఉంటారు.

**ధనుస్సు :** మిత్రబృందాలతో జరిపే చర్చలు ఆహ్లాదకరంగా సాగుతాయి. పనిభారం అధికంగా ఉంటుంది.

**మకరం :** తగిన చర్యలను చేపడతారు. ఇతరుల మితిమీరిన సలహాలు విసుగుపుట్టిస్తాయి.

**కుంభం :** నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు. ఒక సందర్భంలో మానసికోద్రేకాన్ని కలిగి ఉంటారు.

**మీనం :** ఆహార, ఆరోగ్య నియమాల పట్ల ప్రత్యే శ్రద్ధను కనబరుస్తారు. ధనలాభ సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:23/11/23

DAY - SINGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 847221
2nd Prize Rs.7000/- 57325
3rd Prize Rs.3500/-
23500 24286 43469 53261 56281
57860 62787 65043 94525 97577
4th Prize Rs.200/-
0597 1967 2191 2588 5419 5849 6569
7511 8617 9044
5th Prize Rs.100/-
0003 0814 2223 2551 3939 4070 6775
8863 9266 9467
6th Prize Rs.50/-
0113 2069 3859 5518 7202 8049 9293
0149 2276 3910 5688 7265 8249 9345
0331 2360 3923 5929 7281 8272 9400
0404 2417 4048 6047 7399 8285 9422
0596 2504 4105 6092 7555 8386 9514
0708 2516 4188 6230 7567 8480 9727
1105 2820 4193 6497 7639 8553 9764
1363 2840 4395 6522 7786 8570 9904
1448 2970 4554 6564 7880 8695 9933
1466 3013 4563 6711 7907 8783 9947
1596 3376 4632 6739 7955 8935
1607 3462 4679 6860 7957 8963
1839 3474 5051 7010 7999 9057
1845 3719 5132 7046 8018 9123
2029 3738 5287 7132 8027 9234

DAY - KUIL SERIES Dr No:214
1st Prize Rs.100000/- 198318
2nd Prize Rs.7000/- 20327
3rd Prize Rs.3500/-
06763 12250 17131 23930 32379
35102 42218 52778 60969 75407
4th Prize Rs.200/-
0363 0738 2202 2601 6484 6746 8051
8442 8551 9404
5th Prize Rs.100/-
0105 1811 3282 4445 5191 5416 5554
6829 7603 8197
6th Prize Rs.50/-
0116 1711 3462 4778 6088 7061 8325
0136 1775 3538 4822 6105 7117 8345
0151 1893 3615 4847 6220 7137 8545
0163 2090 3836 4904 6307 7153 8951
0211 2143 3935 4959 6423 7289 8961
0277 2192 4153 5082 6427 7336 9550
0358 2350 4214 5083 6664 7543 9741
0399 2370 4231 5113 6692 7547 9756
0492 2431 4237 5218 6741 7665 9785
0815 2575 4282 5356 6883 7779 9894
1167 2629 4285 5434 6975 7792
1313 2867 4292 5482 7036 7901
1458 3083 4443 5559 7044 8011
1564 3149 4562 5644 7046 8218
1599 3166 4722 5833 7053 8322

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:23/11/23

DAY - ROSA SERIES Dr No:214
1st Prize Rs.100000/- 739775
2nd Prize Rs.7000/- 63588
3rd Prize Rs.3500/-
05857 20569 40174 57829 65051
69842 69996 70368 84236 95407
4th Prize Rs.200/-
0355 3708 3742 3862 3935 4950 5314
5430 6806 7401
5th Prize Rs.100/-
0189 1726 3741 4528 4997 5496 6928
7603 7681 8327
6th Prize Rs.50/-
0391 2081 3212 4270 5500 7663 8870
0787 2106 3324 4317 5576 7697 9184
0873 2192 3349 4335 5800 7703 9221
0962 2193 3479 4463 5875 7708 9257
1032 2213 3565 4552 5969 7772 9269
1040 2355 3587 4633 6251 7961 9495
1091 2418 3707 4755 6304 7976 9553
1118 2485 3812 4926 6354 7986 9708
1370 2608 3836 4963 6391 8077 9772
1402 2624 3842 5191 6531 8115 9941
1691 2681 3848 5361 6893 8455
1728 2931 3993 5401 6975 8457
1966 3055 4130 5411 7100 8597
2013 3064 4176 5434 7405 8714
2037 3168 4259 5471 7411 8854

DAY - DEAR SERIES Dr No:214
1st Prize Rs.100000/- 669350
2nd Prize Rs.7000/- 34000
3rd Prize Rs.3500/-
19054 30660 38154 38821 49446
63219 65396 68915 84269 92139
4th Prize Rs.200/-
0267 0468 0603 2786 2860 3735 4898
5754 8597 8868
5th Prize Rs.100/-
0066 0205 0463 1492 1690 5066 5231
7019 8170 9075
6th Prize Rs.50/-
0005 1563 2805 4315 5780 6557 8831
0234 1597 2819 4319 5791 6758 8954
0237 1716 3286 4365 5801 6962 9220
0248 1740 3341 4645 5887 7217 9358
0415 1877 3393 4743 5941 7348 9394
0460 1956 3600 4861 5946 7358 9519
0510 1957 3644 5081 5976 7371 9710
0527 2031 3745 5083 6014 7540 9789
0765 2184 3797 5235 6046 7550 9812
0925 2266 3930 5308 6381 7827 9843
1036 2372 4022 5407 6427 8241
1258 2395 4115 5529 6449 8255
1360 2516 4117 5547 6490 8405
1389 2726 4204 5559 6536 8557
1469 2758 4242 5732 6556 8728

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:23/11/23

DAY - THANGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 223349
2nd Prize Rs.7000/- 18496
3rd Prize Rs.3500/-
20289 34797 39715 43759 44895
48828 72526 90354 92959 95559
4th Prize Rs.200/-
1288 2342 2413 2908 2996 3739 5117
5972 6192 7072
5th Prize Rs.100/-
0958 1101 1661 2223 2565 3238 3440
6356 7166 8849
6th Prize Rs.50/-
0043 1452 2956 4247 6324 8241 9496
0248 1611 2981 4511 6372 8474 9508
0250 1723 2998 4558 6546 8479 9518
0270 1725 3185 4659 6678 8580 9521
0279 1885 3231 4740 6725 8638 9558
0301 2180 3283 4819 6886 8737 9572
0539 2260 3484 4856 6955 8777 9708
0716 2302 3494 5228 7439 8865 9742
0769 2386 3526 5252 7571 8906 9901
0881 2517 3544 5438 7650 9012 9988
1070 2599 3600 5737 7902 9148
1139 2621 3613 5740 7981 9173
1156 2625 3628 5863 8118 9291
1289 2695 3955 5927 8130 9334
1401 2869 4019 5971 8189 9484

DAY - VAIRAM SERIES Dr No:73
1st Prize Rs.50000/- 469909
2nd Prize Rs.7000/- 56752
3rd Prize Rs.3500/-
01425 06313 51269 53748 54579
60546 78711 88764 90869 95966
4th Prize Rs.200/-
0484 0714 0987 1264 1943 2190 2662
5885 6075 9407
5th Prize Rs.100/-
0308 2901 5018 5155 6110 6502 7259
8687 9801 9956
6th Prize Rs.50/-
0027 1745 3313 4632 6178 8037 9183
0086 1837 3506 4738 6232 8198 9219
0191 1892 3610 4773 6306 8343 9220
0192 1900 3623 4862 6480 8593 9288
0297 1968 3688 4918 6542 8718 9352
0311 2084 3953 5246 6817 8760 9380
0509 2107 3955 5294 6887 8892 9464
0531 2138 4044 5364 6927 8904 9629
0610 2174 4080 5491 7065 8910 9890
0664 2344 4165 5552 7072 9000 9944
0801 2413 4180 5583 7168 9040
1031 2914 4228 5615 7431 9062
1227 3034 4325 5862 7517 9077
1262 3070 4468 5871 7847 9085
1631 3213 4524 6096 8015 9173

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:23/11/23

DAY - NALLANERAM SERIES Dr No:214
1st Prize Rs.50000/- 619270
2nd Prize Rs.7000/- 68917
3rd Prize Rs.3500/-
10951 39250 42350 45582 47657
61227 67140 68480 79706 87599
4th Prize Rs.200/-
0377 0943 1401 3360 4350 4878 5390
7942 9136 9480
5th Prize Rs.100/-
0108 0865 1155 3179 7738 8088 9021
9079 9868 9873
6th Prize Rs.50/-
0018 0616 2652 3674 5467 7634 9190
0082 0656 2655 3680 5544 7644 9244
0143 0826 2661 3716 5674 7660 9280
0144 0997 2684 3943 5801 7745 9448
0158 1045 2714 4064 6216 7815 9494
0178 1087 2939 4132 6238 8129 9509
0186 1207 3050 4175 6587 8136 9556
0209 1438 3055 4341 6787 8168 9652
0278 1527 3072 4398 6983 8290 9940
0284 1857 3192 4503 7073 8308 9989
0374 2182 3316 4711 7192 8727
0404 2213 3355 5071 7318 8889
0468 2312 3518 5122 7356 8922
0536 2318 3641 5195 7484 8984
0592 2479 3662 5455 7499 9000

DAY - MANI SERIES Dr No:73
1st Prize Rs.50000/- 169514
2nd Prize Rs.7000/- 71993
3rd Prize Rs.3500/-
07056 14455 24270 25595 26257
28506 36614 42048 73370 90953
4th Prize Rs.200/-
0390 0832 3644 4326 6100 7478 9127
9341 9666 9990
5th Prize Rs.100/-
0834 1908 4067 4907 5367 6307 6944
7664 8121 8143
6th Prize Rs.50/-
0088 1380 2939 4134 5816 7473 9068
0222 1410 3041 4411 5836 7725 9091
0260 1478 3099 4494 6132 7751 9563
0271 1662 3235 4769 6272 7945 9625
0290 1863 3255 4817 6288 7952 9709
0394 1892 3344 4844 6329 8180 9770
0425 1961 3362 4896 6427 8355 9804
0487 2334 3444 4919 6534 8417 9814
0593 2457 3636 4928 6613 8435 9900
0679 2463 3716 4981 6736 8465 9937
0961 2512 3745 5362 7031 8514
1140 2673 3821 5614 7156 8657
1178 2747 3915 5741 7277 8669
1211 2755 3944 5790 7282 8674
1362 2790 4048 5814 7301 8706

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:23/11/23

DAY - KUMARAN SERIES Dr No:214
1st Prize Rs.50000/- 157750
2nd Prize Rs.7000/- 59732
3rd Prize Rs.3500/-
10071 13726 18034 25223 25939
45983 70105 92526 97240 99009
4th Prize Rs.200/-
0173 2251 2274 2829 3488 3975 4820
6784 7465 8678
5th Prize Rs.100/-
1293 2451 2953 3280 4659 5835 6015
7267 8802 9258
6th Prize Rs.50/-
0015 1761 2580 4214 5550 6706 8654
0174 1838 2586 4240 5722 6828 8658
0387 1858 2683 4500 5766 7030 8677
0553 1866 2751 4551 5876 7039 8820
0555 1948 2801 4767 6007 7305 8916
0731 1956 2974 4879 6082 7352 9280
0838 1988 3034 4929 6328 7417 9322
0963 2009 3176 4961 6391 7626 9829
0970 2171 3413 5039 6447 7705 9949
1082 2201 3633 5097 6458 7841 9984
1099 2424 3636 5162 6460 7851
1113 2428 3720 5316 6496 7868
1227 2447 3889 5390 6517 8262
1315 2455 4020 5469 6523 8427
1671 2552 4046 5481 6559 8618

DAY - VISHNU SERIES Dr No:214
1st Prize Rs.50000/- 454153
2nd Prize Rs.7000/- 68250
3rd Prize Rs.3500/-
09830 38366 45549 46065 54152
71614 79972 80025 83522 96752
4th Prize Rs.200/-
0977 1341 1444 2370 2531 2680 5673
7624 7653 8267
5th Prize Rs.100/-
0782 2735 4267 4373 4687 5352 5720
6224 7996 9329
6th Prize Rs.50/-
0003 1781 3290 4966 6393 7770 9134
0304 1811 3433 4972 6588 7854 9208
0320 1890 3476 5106 6717 7877 9343
0413 1920 3499 5242 6757 7934 9382
0439 2175 3527 5434 6795 7968 9442
0732 2460 3578 5465 6825 7988 9640
0734 2470 3599 5683 6887 8216 9778
0761 2486 3683 5812 6988 8450 9795
0770 2597 3735 5864 7006 8475 9870
0964 2630 4320 5931 7041 8477 9996
1105 2768 4363 6002 7100 8547
1135 2864 4630 6009 7111 8658
1360 2896 4700 6117 7156 8671
1503 2918 4730 6132 7160 8929
1665 2932 4944 6332 7227 9102

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:23/11/23

SWARNALAXMI SERIES Dr No:214
1st Prize Rs.50000/- 859758
2nd Prize Rs.7000/- 72290
3rd Prize Rs.3500/-
15938 26182 26700 37625 48285
48884 59560 61341 61720 83331
4th Prize Rs.200/-
0673 1009 1876 4093 5420 5730 6630
6691 8342 8509
5th Prize Rs.100/-
0132 0832 1667 2117 4789 5490 6095
6689 7977 8639
6th Prize Rs.50/-
0033 1695 2877 4613 6139 7949 9082
0081 1699 2879 4759 6382 8103 9092
0148 1743 2884 4847 6412 8148 9157
0191 1795 3231 4946 6497 8324 9334
0314 1912 3427 5066 6615 8334 9537
0424 1933 3514 5158 6739 8412 9576
0464 1959 3585 5213 6873 8561 9611
0485 2018 3625 5282 7188 8641 9696
0516 2091 3648 5429 7229 8695 9740
0524 2103 3761 5496 7247 8727 9957
0552 2107 4159 5709 7301 8758
0608 2108 4289 5718 7392 8817
0765 2154 4392 5850 7501 9033
1153 2794 4418 5856 7511 9061
1253 2810 4592 5880 7660 9071

DAY - LION SERIES Dr No:73
1st Prize Rs.50000/- 647350
2nd Prize Rs.7000/- 47403
3rd Prize Rs.3500/-
14729 25301 36565 47886 58355
58868 69779 82448 82896 93311
4th Prize Rs.200/-
4711 4762 4803 7100 7343 7379 7504
8030 8306 9770
5th Prize Rs.100/-
0164 0460 2871 3628 4193 4485 4668
4967 5707 9127
6th Prize Rs.50/-
0045 1573 3429 4496 6149 7750 9279
0056 1790 3459 4851 6257 7832 9417
0093 1847 3488 4863 6319 7888 9455
0253 1856 3507 4919 6511 8088 9488
0818 2349 3571 4920 6564 8107 9544
0827 2493 3648 5002 6625 8120 9683
1056 2525 3700 5022 6677 8222 9692
1128 2536 3734 5064 6690 8227 9725
1147 2576 3756 5310 6876 8558 9771
1156 2884 3822 5312 7064 8784 9917
1187 2923 4022 5603 7322 8873
1274 2963 4077 5700 7338 9034
1380 3156 4276 5721 7449 9151
1490 3256 4446 5824 7642 9161
1563 3276 4490 6106 7673 9253



## ప్రజలకు జరిగిన మేలు వివరించేందుకే సామాజిక సాధికార బస్సుయాత్ర

### ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, నవంబర్ 23, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో ఈనెల 24వ తేదీన నిర్వహించనున్న సామాజిక సాధికార యాత్ర, భారీ బహిరంగ సభ నిర్వహణకు సన్నాహాలు పూర్తయ్యాని, ప్రజలకు జరిగిన మేలు వివరించేందుకే సామాజిక సాధికార బస్సు యాత్ర జరుగుతుందని ప్రభుత్వవిప్, టిటిడి బోర్డు డైరెక్టర్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను తెలిపారు. మధ్యాహ్నం గం.3లకు ఎస్‌జిఎస్ కళాశాల నుండి బస్సు యాత్ర ప్రారంభం అవుతుందని, గం.3.30ల కల్లా బలుసుపాడు రోడ్ కూడలిలోని సభా వేదికవద్దకు యాత్ర బస్సు చేరుకుంటుం దన్నారు. మంత్రులు ధర్మాన ప్రసాదరావు, విడు దల రజని, మేరుగ నాగార్జున, ఎంపి నందిగాం సురేష్, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి, శాసన సభ్యులు కొలుసు పార్థసారధి, వెల్లంపల్లి శ్రీని వాసరావు, వసంత కృష్ణప్రసాదు, మల్లాది విష్ణు, మొండితోక జగన్మోహనరావు, కొక్కిలిగడ్డ రక్షణనిధి, శాసన మండలి సభ్యులు తలశిల రఘురామ్, మర్రి రాజశేఖర్, మొండితోక అరుణ్ కుమార్, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ ఖాదర్‌బాషా పాల్గొంటారని వివ రించారు. భారీ ఎత్తున జరగనున్న ఈకార్య క్రమానికి నియోజవర్గంలోని అన్ని గ్రామాల నుండి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, అభిమానులు, శ్రేయోభి కోరారు.

## శివయ్య సన్నిధిలో కార్మికశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి



**శ్రీకాళహస్తి, నవంబర్ 23 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి గురువారం ఏపి రాష్ట్ర కార్మికశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి జవహర్‌నాయక్ విచ్చేశారు. ఆయనకు ఆలయంలోని దక్షిణగోపురం వద్ద ఎఈఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుబ్రమణ్యంలు స్వాగతం పలికారు. ఆలయంలో వెలసిన స్వామిఅమ్మవార్లను ప్రత్యేకదర్శనంతో పాటు పూజలు నిర్వహించుకున్నారు. కార్తీక మాసంలో స్వామిఅమ్మవార్లను దర్శించు కునేం దుకు ప్రభుత్వ అధికారులతో పాటు, తమిళనాడు, కర్నాటక, కేరళ, మహారాష్ట్రలతో పాటు వివిధ ప్రాంతాల విఐపిలు, భక్తులు పూజలు నిర్వహించు కునేందుకు వస్తున్నారు. ఈనేపథ్యంలో గురువారం రాష్ట్రప్రభుత్వ కార్మికశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి జవహర్‌నాయక్ విచ్చేశారు. దర్శనానంతరం తీర్థప్రసాదాలు అందించారు.

# దక్షిణామూర్తికి విశేష అభిషేకాలు-అలంకరణ

**శ్రీకాళహస్తి,నవంబర్ 23 ప్రభాతవార్త** దివ్యక్షేత్రం శ్రీకాళహస్తిలో వెలసిన దేవుళ్ళకు భక్తులు మొక్కులు తీర్చుకుంటూ భక్తి పారవశ్యంతో పులకిస్తున్నారు. ఈ నేపథ్యంలో గురుదక్షిణామూర్తికి షోడషాభిషేకాలు, పట్టణంలోని రెండు చోట్ల వెలసిన షిరిడి సాయి బాబా ఆలయాల్లో బాబాకు విశేష పూజలు, పారాయణం చేస్తూ భక్తి తో మొక్కుకున్నారు. ఈ నేపథ్యంలో కర్నాలవీధిలోనూ, మద్రాసు రోడ్డులో వెలసిన షిరిడి బాబా ఆలయాల్లో భక్తులు కిక్కిరిసిపోయారు. ఇక్కడ అనాథలకు వితరణలు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు. కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తి ప్రదాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది.

**గురుదక్షిణామూర్తికి విశేష పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానా ర్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్య క్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య



ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది.

**ఇక్కడి క్షేత్రపాలకుడు గురు దక్షిణామూర్తి:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురు దక్షిణా మూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురు దక్షిణామూర్తియే అంటారు. ఈ నేపధ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్మాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి.

**చదువుల రేడుకు విశేషాభిషేకాలు:** ఇక్కడ వెలసిన దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు. ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వ హించటం ఆనవాయితి. ఇక్కడ గురు సంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కూడా ఉన్నారు. ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగ స్వామ్యంతో బంగారు తాపటం జరిపించారు. అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వ హించారు. ఉదయం నుంచి గురు దక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణా మూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు, తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయ మానంగా అలం కరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతు లిచ్చారు. పూజలు, అభిషేకాలను ఆలయ ప్రధానా ర్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.



## మత్స్యకారుల ధర్నాకు ఎమ్మెల్యే గొల్లపల్లి మద్దతు

### - పోలీస్ శాఖపై తీవ్ర ఆగ్రహం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, యానం, నవంబర్ 23, ప్రభాతవార్త :** యానం నియోజక వర్గం యానం మత్స్యకారుల ధర్నాకు స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మద్దతు ప్రకటించి పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సావిత్రి నగర్ గ్రామానికి చెందిన కామాడి బైరవ స్వామికి చెందిన బోటుని దగ్ధం చేసిన ఘటనలో పోలీసులు దోషుల్ని పట్టుకోకపోవడంతో గురువారం మత్స్యకారులు పరిపాలనాధికారి కార్యాలయం ఎదురుగా వందలాది మందితో ధర్నా నిర్వ హించారు. ఈ ధర్నాకు స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస అశోక్ మద్దతు ప్రకటించి పోలీసుల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మత్స్యకారులకు అండగా ఉంటానని ప్రజలందరూ కలిసికట్టుగా ఉండి పోరాడితే ఇటువంటి సమస్యలను పరి ష్కరించుకోవచ్చునన్నారు. యానంలో ఒకే సామాజిక వర్గానికి చెందిన కొంతమంది అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఘటనపై అధికారులు సమాధానం చెప్పి తీరాలని దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల కోసం ఎటువంటి పోరా టానికైనా సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే పేర్కొ న్నారు. కార్యక్రమంలో మత్స్యకార గ్రామాల పెద్దలు, నాయకులు పండు సిద్దార్థ కుమార్, నక్క ల సుబ్బన్న, యానం బిజెపి ప్రెసిడెంట్ కనకాల రాజు, సబ్బతి శ్రీనివాస్, సబ్బతి లోకేష్, లంకె లోవరాజు, మహిళలు నాయకులు పాల్గొన్నారు.

## కీచకుడిగా మారిన ఉపాధ్యాయుడు బాలికను నమ్మించి అత్యాచారం

**ప్రభాతవార్త - ఏలూరు, పశ్చిమ** గురువువే తల్లీ దైవం అంటారు కానీ కొంతమంది ఆ ముసుగులో రకరకాల వికృత చేష్టలకు పాల్పడుతున్నారు. దీంతో గురువుల విలువులకు మరక ఎర్పడుతుంది. అభంశుభం తెలియని పిల్లలకు మాయమాటలు చెప్పి లొంగదీసుకుంటున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా ఉండి పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలికపై అత్యాచారం జరిపిన కేసు బుధవారం నమోదయ్యింది. పాఠాలు చెప్పాల్సిన గురువు ప్రేమా పెళ్ళి అంటూ మసిపూసి తాళి కూడా కట్టి బాలికపై అత్యాచారం చేసాడు. భీమవరం రూరల్ మండలం తాడేరు శివారు యమునాపల్లి గ్రామానికి చెందిన పుర్రెళ్ళ సోమరాజు వివాహితుడు ఇద్దరు ఆడ పిల్లలు కూడా వున్నారు. ఇద్దరు కూతుళ్ళు ఉండి కూడా అతనికి ఎలాంటి కనికరం లేకుండా మరో ఆడ కూతురుని దారుణంగా అత్యాచారం చేసాడు. 15 సంవత్సరాలు బాలికను తన మోటారు సైకిల్‌పై తాడేరు తీసుకుని వెళ్ళాడు. అక్కడ బాలిక మెడలో తాళికట్టి తన కామాన్ని తీర్చుకున్నాడు. విషయాన్ని బాలిక తల్లిదండ్రులకు చెప్పడంతో బాలికను తీసుకుని వెళ్ళి ఉండి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. సోమరాజుపై పోలీసులు అత్యాచారం, పోక్సో, బాల్యవివాహ నిరోధక చట్టాల ప్రకారం ఆకివీడు సి.ఐ. కె.సత్య నారాయణ కేసు నమోదు చేశారు. సమగ్ర దర్యాప్తుకు టీచర్‌పై కఠిన చర్యలు తీసుకునేందుకు దిశ డి.ఎస్.పి. ఎన్. మురళి కృష్ణకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఎస్.పి.యు. రవిప్రకాష్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి సోమరాజుపై జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్. వెంకటరమణ ప్రాధమిక దర్యాప్తు జరిపి సస్పెండ్‌కు ఆదేశాలు ఇచ్చినట్లు సమాచారం.



## సామాజిక న్యాయ సారథి సిఎం జగన్

### - రవాణాశాఖ మంత్రి విశ్వరూప్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, శంఖవరం, నవంబర్ 23, ప్రభాతవార్త :** అన్ని సామాజిక వర్గాల్లో వివక్షతకు గురైన వారికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాలనలోనే న్యాయం జరిగిందని రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. ప్రత్తిపాడు నియోజక వర్గంలో ప్రత్తిపాడు అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద గురువారం సాయంత్రం స్థానిక శాసనసభ్యులు పర్వత పూర్ణచంద్రప్రసాద్ ఆధ్వ ర్యంలో సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వ హించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీసీలకు అన్ని రాజకీయ పదవుల్లో పెద్దపీట వేసి అంబేడ్కర్ , పూలే, బాబు జగజ్జీవన్‌రామ్ వంటి మహనీయులు కోరుకున్న సామాజిక న్యాయం అనే పదానికి అసలైన నిర్వచనం చెప్పిన ప్రజా నాయకుడు సీఎం జగన్ అని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీల పట్ల మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తీవ్ర నిర్లక్ష్యం చూపారన్నారు. అంబేడ్కర్ రాజ్యాంగం ద్వారా ఇచ్చిన ఓటును ప్రజలు వైఎస్ జగన్‌కి ఇస్తే ఆయన తన నాలుగున్నర వేల పాలనలో సామాజికంగా, ఆర్థికంగా విద్యా పరంగా నివాస్పరంగా ఆత్మాభిమానం చాటుకునేలా అన్ని వర్గాలకు స్థానం కల్పించారని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే పర్వత మాట్లాడుతూ 14 ఏళ్ళు చంద్రబాబు పేద వర్గాలను మోసం చేస్తే నాలుగున్నర ఏళ్ళలో ఆయా వర్గాలకు అన్ని విధాలా న్యాయం చేసిన నాయకుడు జగన్ అన్నారు. అన్ని వర్గాల ప్రజలను సమానంగా చూసి అందరివాడు అయ్యాడన్నారు. ప్రత్తిపాడు విచ్చేసిన నాయకులకు ఘన స్వాగతం పలికారు. ఈ బస్సు యాత్రలో సాంఘిక సంక్షేమ మంత్రి నాగార్జున, ఎంపీ వంగా గీత, మాజీ మంత్రి కురసాల కన్నబాబు, పార్థసారథి, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కళ్యాణి దవులూరు దొరబాబు, బాపట్ల ఎంపి సురేష్, కుమార్ రాజా, శంఖవరం ఎంపిపి పర్వత రాజబాబు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ తిరుమల పర్యటనకు అప్రమత్తంగా ఉండాలి


### - తిరుపతి జిల్లాకలెక్టర్ ,జిల్లా ఎస్‌పి

**తిరుమల,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** భారతప్రధాని నరేంద్రీమోదీ రెండురోజుల తిరుమల పర్యటన నిమిత్తం ఈనెల 26వతేదీ ఆదివారం రాత్రికి తిరుమలకు విచ్చేస్తున్నారు. 27వతేదీ ఉదయం ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకుని తిరుగుప్రయాణమవుతారు. ప్రధాని మోదీ రెండురోజుల తిరుమల పర్యటనతో తిరుపతి జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించేందుకు నిమగ్నమైంది. ప్రధాని పర్యటనను విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన వ్యూహంపై గురువారం తిరుపతి జిల్లాకలెక్టరేట్‌లో సమీక్షించారు. తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, జాయింట్ కలెక్టర్ డికె బాలాజీ, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, తిరుపతి నగరపాలకసంస్థ కమిషనర్ హరిత, రెవెన్యూ అధికారి పెంచలకిషోర్, జిల్లా అధికారులు సమన్వయంగా వ్యవహరించాలని నిర్దేశించారు. ఏర్పాట్లు పటిష్టంగా ఉండాలని, అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ పనుల కోసం రూ.215 కోట్లు మంజూరు

**రాజంపేట, నవంబరు 23, ప్రభాతవార్త:** అన్నమయ్య జిల్లాలోని రైల్వేకోడూరు నియోజక వర్గానికి మహర్దశ వచ్చింది. నియోజకవర్గంలోని పెనగలూరు, చిట్వేలి మండలాలలోని చెరువులు నీటితో నిండి నిగ నిగలాడుతున్నాయి. వీటికోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.215 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ విషయమై అన్నమయ్య జిల్లా నీటిపారుదల శాఖ ఈఈ వెంకటరామయ్య గురువారం 'ప్రభాతవార్త'కు తెలిపారు. ప్రభుత్వం సాగునీటి కోసం మంజూరు చేసిన రూ.215 కోట్ల నిధులతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేపట్టి సోమశిల వెనక జలాలను తీసుకొని చెరువులు నింపడం జరుగుతుందన్నారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సోమశిల బ్యాక్ వాటర్ నుంచి 0.65 టీఎంసీల నీటిని రెండు మండలాలలోని 18 చెరువులకు నీటిని నింపడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా పెనగలూరు మండలంలో దాదాపు అన్ని చెరువులకు, చిట్వేలి మండలంలోని సుమారు 50% చెరువులకు నీటిని నింపడం సాధ్యమవు తుందన్నారు. ఈ రెండు మండలాలలోని 18 చెరువులకు నీటిని నింపితే దాదాపు 10వేల హెక్టార్ల ఆయకట్టుకు సాగునీటిని అందించవచ్చు న్నారు. దీంతో రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పెనగలూరు, చిట్వేలి మండలాలలో ఎప్పటికీ సాగునీటి కొరత ఉండే అవకాశం దాపురించదన్నారు. ఈ రెండు మండలాలలోని ఆయకట్టు భూములు పచ్చని పైర్లతో సస్యశ్యామలంగా ఉంటాయన్నారు. వీటితో పాటు గతంలో కురిసిన వర్షాలకు తెగిని పెనగలూరు పెద్ద చెరువు మరమ్మతు పనులు కూడా రూ.6కోట్లతో చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పనులకు వారం రోజుల్లో టెండర్లు పిలవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## టిటిడి పురాతన సంపదను కాపాడాలని ప్రధాని మోడీకి లేఖ



**తిరుపతి,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** పురాతన మండపాలు, కట్టడాలను కూల్చి, మరమ్మతులు చేయడం,పునర్నించడంపై టిటిడి అధికారులు చూపుతున్న శ్రద్ధ ,ఈ పనులు చేపట్టేందుకు పీఠాధిపతులు, మఠాధిపతులు సల హాలు ఎందుకు తీసుకోవడం లేదని రాలయసీమ పోరాటసమితి కన్వీనర్, శ్రీవారి భక్తుడు పి.నవీన్‌కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. పురాతన మండపాల పునర్నిర్మాణం చేయడంపై వారి పర్యవేక్షణలోనే వారి సూచనలు మేరకు పనులు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాని నరేంద్రమోదీ 26వతేదీ తిరుమల పర్యటన సందర్భంగా గురువారం ఆయనకు లేఖరాసినట్లు నవీన్ తెలిపారు. తిరుమలలో పునర్నిర్మాణం చేసిన పార్వేటమండపాన్ని నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించి గతంలో ఉన్న పురాతన మండపానికి, మండపానికి గత వ్యత్యాసంపై కోట్లాదిమంది శ్రీవారి భక్తుల్లో ఉన్న అపోహలను తొలగించేలా బహిరంగ ప్రకటన చేయాలన్నారు. తిరుమలలోని పార్వేటమండపం,అలిపిరిలో విశ్రాంతి మండపాల వద్ద పురాతన సంపదను జీర్ణోద్ధారణ, మరమ్మతుల పేరుతో ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా సూచనలు, సలహాలను పరిగణనలోనికి తీసుకోకుండా టిటిడి ఉన్నతా ధికారులు పనులు పూర్తిచేస్తున్నారని శ్రీవారి భక్తునిగా దేశ ప్రధాని కార్యాలయానికి మెయిల్స్, లేఖల ద్వారా పంపించడం, వారి కార్యాలయానికి చేరినట్లు సమాచారం రావడం శుభపరిణామ మన్నారు. తిరుమలలోని పురాతన మండపాలను తొలగించే సమయంలో ఏ ఒక్క మఠాధిపతులను, పీఠాధిపతులను ఆహ్వానించని టిటిడి ఉన్నతాధి కారులు మరమ్మతుల పేరుతో పునర్నిర్మాణం చేసిన తరువాత తిరుమలకు ప్రతిరోజూ ఒక మఠాధిపతిని ఆహ్వానించడం, పార్వేటిమండపాన్ని సందర్శింపజేయడం, టిటిడి అధికారులను అభినందిస్తూ లేఖ విడుదల చేయడాన్ని దేవదేవుడు వేంకటేశ్వరస్వామితో సహా శ్రీవారి భక్తులందరూ గమనిస్తున్నారని నవీన్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

# తిరుమల సమాచారం

## సాలగ్రామపూజతో సర్వజనరక్షణ



**తిరుమల,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** సాలగ్రామాలు సాక్షాత్తు శ్రీమహావిష్ణువు అవతా రమని, సాలగ్రామపూజ వల్ల సర్వజనరక్షణ, సమస్త బాధల నుండి ఉపశమనం కలుగుతాయని పురాణపండితుడు రామకృష్ణశేషసాయి తెలిపారు. సాలగ్రామాలకు చేసిన అభిషేకతీర్థాన్ని సేవిస్తే సమస్త పాపాలు తొలగి ,సర్వవ్యాధులు నివా రించబడు తాయన్నారు. పవిత్రమైన కార్తీకమాసం పురస్కరించుకుని గురువారం ఉదయం నుండి తిరుమల వసంతమండపంలో నిర్వహించనున్న పూజల్లో తొలుత విష్ణుసాలగ్రామపూజ జరి పించారు. మధ్యాహ్నం 3గంటల నుండి 4గంటల వరకు శ్రీదేవిభూదేవిసమేత మలయప్ప స్వామి ఉత్సవమూర్తులను వేంచేపుచేసి ఆగమోక్తంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ముందుగా ప్రార్థనా సూక్తం, అష్టదిక్పాలక ప్రార్థన, నవగ్రహప్రార్థనతో విష్ణుసాలగ్రామ పూజ ప్రారంభించారు.

అనంతరం సుగంధద్రవ్యాలతో సాలగ్రామాలను విశేషంగా అభిషేకం చేశారు. ఉత్సవమూర్తులకు, సాలగ్రామాలకు హారతులు నిర్వహించారు. ఈకార్యక్రమంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, ధర్మగిరి వేదపాఠశాల వేదపండితులు పాల్గొన్నారు.

## వెంకన్న ఆశీస్సులందుకున్నాం -ఇండియన్ హాకీ ప్లేయర్ రజిని



**తిరుమల,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** నూతన వధూవరులుగా ఇండియన్ హాకీప్లేయర్ రజిని దంపతులు గురువారం ఉదయం తిరుమలకు చేరుకున్నారు. స్వామివారి మొక్కులు చెల్లించుకుని ఆశీస్సులందుకున్నట్లు తెలిపారు. ఉదయం స్వామివారిసేవలో పాల్గొన్నారు. టిటిడి అధికారులు వీరికి దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్లు

### నేడు ఆన్‌లైన్‌లో విడుదల - 27న శ్రీవారిసేవ కోటా

**తిరుమల,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవాడా వేంకటరమణా ఆపదమొక్కుల వాడా అనాథరక్షకా "గోవిందా గోవింద అంటూ దేశవిదేశాల నుండి తిరుమలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లను ముందుగానే టిటిడి విడుదల చేస్తోంది. రానున్న 2024 ఫిబ్రవరి నెలకు సంబంధించి ఈ ప్రత్యేక ప్రవేశ దర్శనాల కోటాను నేడు (శుక్రవారం)ఉదయం 10గంటలకు టిటిడి ఐటి విభాగం విడుదల చేస్తోంది. ప్రతిరోజూ 25వేలవరకు ఎస్‌ఇడి దర్శన టిక్కెట్లుతో భక్తులు ప్రశాంతంగా, సంతృప్తికరంగా తిరుమలకు వచ్చి కేటాయించిన సమయంలో స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఈ కోటా ఫిబ్రవరినెలకు నేడు విడుదల చేస్తున్నారు. అలాగే వసతిగదులకు సంబంధించి ఆన్‌లైన్‌లో మధ్యాహ్నం 3గంటలకు విడుదల చేస్తున్నారు. భక్తులు ముందుగానే "టిటిదేవస్థానమ్స్.ఎపి.జిఒవి.ఇన్"వెబ్‌సైట్‌లో దర్శన టిక్కెట్లు, గదులు బుక్‌చేసుకోవాలని టిటిడి కోరింది. అలాగే 2024 ఫిబ్రవరి 16వతేదీ రథసప్తమి పర్వదినం సందర్భంగా శ్రీవారిసేవకుల



స్లాట్లను ఈనెల 27వతేదీ ఉదయం 10గంటలకు టిటిడి విడుదల చేస్తోంది. 18నుండి 50ఏళ్ళ వయోపరమితి భక్తులు మాత్రమే స్లాట్లను బుక్‌చేసుకునేందుకు అర్హులు. శ్రీవారిసేవకులు తమ సేవను "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. తిరుమల.ఓఆర్‌జి"లో బుక్‌చేసుకోవాలి. **-27న బ్రేక్‌దర్శనాలు రద్దు:** తిరుమల ఆలయంలో ఈనెల 27వతేదీ కార్తీకపౌర్ణమిసందర్భంగా కార్తీకదీ పోత్సవం జరుగుతుంది. ఈ సందర్భంగా పరిపాలన కారణాల వల్ల బ్రేక్ దర్శనాలను టిటిడి రద్దుచేసింది. 26వతేదీ ఆదివారం సిఫార్సు లేఖలు స్వీకరించరు. భక్తులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.



## శోభాయమానంగా శ్రీనివాస దివ్యానుగ్రహహోమం

**తిరుమల,నవంబర్ 23ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో సనాతన హిందూ ధర్మప్రచారాన్ని మరింత విస్తృతంగా వ్యాప్తిచేయడంలో భాగంగా భక్తుల చెంతకు భగవంతుడ్ని తీసుకువచ్చే సంకల్పం చేపట్టినట్లు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా ఏడుకొండలవేంకటేశ్వరస్వామి పాదాలచెంత అలిపిరిలోని సప్తగోప్రదక్షిణశాలలో శ్రీనివాస దివ్యానుగ్రహ విశేషహోమం నిర్విఘ్నంగా ఆరంభమైందన్నారు. గురువారం ఉదయం 9గంటలకు ఎస్వీవేదవిశ్వవిద్యాలయం వేదపండితులు శాస్త్రోక్తంగా శ్రీనివాస దివ్యానుగ్రహ హోమం మొదలుపెట్టారు. ప్రతిరోజూ ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు ఈహోమం నిర్వహించనున్నామని, వందమంది భక్తులు కూర్చునేలా ఏర్పాట్లు చేపడుతున్నామన్నారు. గురువారం ఉదయం తొలిరోజు శ్రీనివాసదివ్యానుగ్రహ హోమం ప్రారంభోత్సవం జరిగింది. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ,కుటుంబసభ్యులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి , జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం దంపతులు, రాష్ట్రమంత్రి ఆర్‌కెరోజా, తిరుపతి నగరపాలకమేయర్ డాక్టర్ ఆర్.శిరీష, బోర్డు సభ్యులు తిప్పేస్వామి, సుబ్బరాజు ,దేశ్‌పాండే, యానాదయ్య, సతీష్‌కుమార్, శేఖర్‌రెడ్డి, తిరుపతి నగరపాలకకమిషనర్ హరిత, తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ డికె బాలాజీ ,ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి ,టిటిడి పిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి తదితరులు సాంప్రదాయదుస్తులు ధరించి భక్తితో పాల్గొన్నారు.

## భార్య, భర్తల మధ్య గొడవలు ఒకే కుటుంబంలో ముగ్గురు హత్య

**పిడుగురాళ్ల (పల్నాడుజిల్లా), నవంబర్ 23, ప్రభాతవార్త:** ఒకే కుటుంబంలోని ముగ్గురు హత్యకు గురవటంతో ఆ గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ దుర్ఘటనకు సంబంధించి వివ రాలు ఇలా ఉన్నాయి. పల్నాడుజిల్లా పిడుగురాళ్ల మండలం కోనంకి గ్రామానికి చెందిన అనంత నరేష్‌కు ముప్పాళ్ల మండలం దమ్మాలపాడు గ్రామానికి చెందిన మాధురితో 8 ఏళ్లక్రితం వివాహం జరిగింది. నరేష్ వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తుండేవాడు.. నరేష్‌కు గతంలోనే వివాహం అయ్యింది. విబేధాలు రావటంతో మొదటి భార్యకు విడాకులు తీసుకున్న అనంతరం మాధురిని రెండో పెళ్లి చేసుకున్నాడు.. వీరికి నాలుగేళ్ల కుమారుడు ఉన్నాడు.. వివాహం అనంతరం తరచూ వీరిద్దరి మధ్య మనస్పర్థలు రావటంతో గొడవలు జరుగుతుండేవి. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం నుంచి నరేష్‌కు భార్య మాధురికి గొడవ జరిగిందన్నారు.

వార్త


ఎవరినీ నొప్పించకుండా మంచిని సాధించగలిగిందే ఉత్తమ విధానం.

-పుల్లర్

# ప్రమాదంలో ప్రజాస్వామ్యం?

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి ఒంటబట్టడం లేదు. మరొకటి వదిలి పెట్టడం లేదు అన్నట్లుగా ఉన్నది రాజకీయ నాయకుల పరిస్థితి. ఎన్నికల్లో నిబంధనలు పరిమితికి మించి ఖర్చుపెట్టరాదని, ప్రధానంగా డబ్బు, మద్యంతో ఓటర్లను ప్రలోభపెట్టరాదని స్పష్టంగా తెలుసు. కానీ అవి లేకుండా ఎన్నికల్లో విజయం సాధించలేమనే వాస్తవం కూడా వారికి తెలుసు. అందుకే ఎన్ని అక్రమాలకు పాల్పడి అయినా, మరెన్ని అడ్డదారులు తొక్కి అయినా విజయాన్ని సాధించాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నారు. ఇందులో ఈపార్టీ, ఆపార్టీ అని లేదు. ఎవరి శక్తిమేరకు ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ నిబంధనలను తుంగలో తొక్కి డబ్బును మంచినీరులా ఖర్చుపెడుతున్నారు. మద్యాన్ని ఏరులా పారిస్తున్నారు. ప్రస్తుతం ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులు పెడుతున్న ఖర్చు, చేస్తున్న విన్యాసాలు, వాగ్దానాలు చూస్తుంటే ఇది ప్రజాస్వామ్యమేనాననిపిస్తున్నది. తెలంగాణలో మరోవారం రోజుల్లో పోలింగ్ జరుగుతుండడంతో ప్రచార హోరు తారాస్థాయికి చేరుకుంది. ప్రధానమంత్రి మోడీతోసహా బిజెపి పెద్దలు, అటు కాంగ్రెస్ అధిష్టానం, స్థానికంగా ఉండే బిఆర్ఎస్ నేతలు సుడిగాలిపర్యటనే చేస్తున్నారు. ఈసారి ప్రత్యేకంగా రోడ్డు మార్గంలోనేకాక ముఖ్యనేతలు కొందరు గాలిమార్గంలో హెలికాప్టర్లలో నిర్విరామంగా పర్యటనలు చేస్తూ ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ప్రచార సెగలు నగరాలతోపాటు గ్రామాలను చుట్టుముట్టాయి. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు అన్ని మార్గాలను అవలంబిస్తున్నారు. ఆపదమొక్కులు మొక్కుతున్నారు. రాష్ట్రంలో పంపిణీ చేస్తున్న డబ్బు, మద్యం ముఖ్యంగా కొందరు అభ్యర్థులు పెడుతున్న వ్యయం ప్రజాస్వామ్యవాదులకే విస్మయం కలిగిస్తున్నది. దాదాపు ప్రతి నియోజకవర్గంలోనూ కనిష్టంగా పదికోట్ల వరకు ఖర్చు అవుతుందని అంచనా వేస్తున్నారు. కొన్ని నియోజకవర్గాల్లో వందకోట్లకు చేరుకోవచ్చని కూడా చెబుతున్నారు. ఇక రోడ్‌షోలకు, బహిరంగ సభలకు పెడుతున్న వ్యయం అంచనాలకే అందడం లేదు. ఆరంభంలో రోజూ ఒక వ్యక్తికి భోజనంతోపాటు రూ.500 ఇచ్చినా ప్రస్తుతం వెయ్యి రూపాయలకుపైగా పెరిగిపోయింది. గ్రామాల్లో అధికశాతం కూలీలు తమ పనులకు స్వస్తిచెప్పి ప్రచారంలో పాల్గొంటున్నారు. జరుగుతున్న తంతు చూస్తే అసలు ఇది ప్రజాస్వామ్యమా? పైసల స్వామ్యమా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకపక్క కోట్లాది రూపాయలు పట్టుబడుతున్నది. పంపిణీ చేస్తున్న దాంట్లో పట్టుబడుతున్నది అత్యంత స్వల్పం అనేది అందరికి తెలిసిందే. ఇంకొకపక్క జంకు, బొంకు లేకుండా నిరాటంకంగా పంపిణీ కార్యక్రమాలు జరిగిపోతున్నాయి. ఉపసంహారణల నాడు కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు ప్రచారం ఉంది. బుజ్జగింపుల్లోనూ పది, పదిహేను కోట్ల రూపాయలు ఖర్చు పెట్టిన అభ్యర్థులు ఉన్నారని వార్తలు వెలువడుతున్నాయి. ఎన్నికల సంఘం ఎన్నిహెచ్చరికలు చేసినా, మరెన్ని ఆకస్మిక దాడులు నిర్వహించి పెద్దఎత్తున డబ్బు, మద్యం స్వాధీనం చేసుకొని కేసులు పెట్టి వాహనాలతోసహా వ్యక్తులను అరెస్టు చేస్తున్నా ఇవేమీ ఆగడం లేదు. ఇందుకు ఎన్నో కారణాలున్నా అందుకు చట్టాల్లోని లొసుగులు కొందరి అవినీతి అధికారుల చేతివాటం కూడా కారణంగా చెప్పొచ్చు. ఇప్పుడే కాదు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కోట్లాది రూపాయల నగదు పట్టుబడుతూనే ఉన్నది. కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. కానీ ఆ కేసులను పకడ్బందీగా తిరుగులేని సాక్ష్యాలతో, రుజువులతో న్యాయస్థానాల ముందు పెట్టి శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు ఘోరంగా విఫలమవుతున్నారు. 2014 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా తెలంగాణలో మొత్తం 1649 కేసులు నమోదు కాగా అందులో శిక్షపడినవి ఐదు వందలలోపే. వీటిలో కూడా కొన్ని హైకోర్టులకు, ఆపై కోర్టులకు అప్పీలు చేయడంతో పెండింగ్‌లో పడిపోతున్నది. 2019లో నమోదైన కేసుల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఆశ్చర్యకరంగా ఇంకా కొన్ని దర్యాప్తు, విచారణ దశలోనే ఉన్నాయి. ఓటర్లను ప్రలోభపెట్టడానికి డబ్బు ఇవ్వడం, ఆశ చూపడం, భారతీయ శిక్షాస్మృతి (ఐపిసి)సెక్షన్171/బి, 171/ఇ ప్రకారం ఒక సంవత్సరం జైలుశిక్ష వేయాలి. వివిధ మతాలు, ప్రాంతాలు కులాలు, జాతుల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టేలా ప్రచారం చేసినా కరపత్రాలు పంపిణీ చేసినా, ఐసిపి సెక్షన్ 505 ప్రకారం ఐదేళ్లు జైలుశిక్ష. ఇక ఎన్నికల్లో ఓటర్లను తరలించేందుకు ఉచిత వాహనాలు సమకూరిస్తే సెక్షన్ 127 ప్రకారం ఆరునెలల జైలుశిక్ష ఇలా చట్టంలో ఎన్నో నిబంధనలున్నాయి. అయినా వాటిని ఏమాత్రం పాటిస్తున్నారో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే ఎవరికైనాఅర్థమవుతుంది. సభలు, సమావేశాలు పెట్టాలంటే కోట్లల్లో ఖర్చుపెట్టాల్సిందే. రోజువారీ కూలీ చెల్లించి బీరు, బిర్యాని ఇస్తే తప్ప కదలిరావడం లేదు. అందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. ఇలా నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారిపై ఏమేరకు చర్యలు తీసుకున్నారో ఎందరికి చట్ట ప్రకారం శిక్షలు వేయిస్తున్నారో పరిశీలిస్తే అధికారుల సామర్థ్యం చెప్పకనే చెబుతుంది. అందుకే మద్యం, డబ్బు పంపిణీ యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. ఒక్క తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా ఎన్నికల్లో ఇదే పరిస్థితి. ఫలితంగా ఎన్నికల ప్రక్రియే ఒక మిథ్యగా మారిపోతున్నదని ప్రజాస్వామ్యవాదుల ఆందోళన. రానురాను ఖరీదైన వ్యాపారంగా రూపాంతరం చెందింది. అడ్డదారులే రాజమార్గాలయ్యాయి. ఈ ఆరాటంలో చేయకూడని, చేయరాని పనులకు తెగబడుతున్నారు. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజాస్వామ్యానికే ప్రమాదం వాటిల్లుతుంది.

అసహ్యకర విషయాలను అద్భుతరీతిలో వివరించగలగడమే రాజనీతిశాస్త్రం.



ఐజక్ గోల్డ్‌బర్గ్

రాజనీతిజ్ఞుడు తాను ప్రభుత్వానికి చెందిన వాడనని అనుకుంటే రాజకీయవేత్త ప్రభుత్వమే తనది అని అనుకుంటాడు.



డబ్ల్యు.ఆర్.ఆల్జర్

## ప్రజావాక్కు

### పెరుగుతున్న మోసగాళ్లు

**ప్రపంచంలో**ఎక్కడి నుండైనా బిలియన్లకొద్దీ ప్రజలను చేరుకోవడానికి సోషల్ మీడియా తక్కువ ఖర్చుతో కూడిన మార్గం. నకిలీ వ్యక్తిత్వాన్ని తయారుచేయడం సులభం లేదా, స్నేహితులనుపొందడానికి స్కామర్‌లు ఇప్పటికే ఉన్న ప్రొఫైల్‌ను హ్యాక్ చేయవచ్చు. సోషల్ మీడియాలో వ్యక్తులు పంచుకునే వ్యక్తిగత వివరాలను అధ్యయనం చేయడం ద్వారా వారి విధానాన్ని చక్కగా తీర్చిదిద్దే సామర్థ్యంఉంది. వాస్తవానికి స్కామర్‌లు వారి వయస్సు, ఆసక్తులు లేదా గత కొనుగోళ్లు వంటి వ్యక్తిగత వివరాల ఆధారంగా బూటకపు ప్రకటనలతో వ్యక్తులను క్రమపద్ధతిలో లక్ష్యంగా చేసుకోవడానికి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ప్రకటనకర్తలకు అందుబాటులో ఉన్న సాధనాలను సులభంగా ఉపయోగించవచ్చు. ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌లలో స్కామర్లకు, ప్రత్యేకించి బోగస్ క్రిప్టోకరెన్సీ పెట్టుబడులతో కూడిన స్కామర్‌లకు సోషల్ మీడియా ఒక సాధనం అని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌లవల్ల నష్టాలను నివేదించిన వారిలో సగం మందికిపైగా స్కామ్ సోషల్ మీడియాలో ప్రారంభమైందని చెప్పారు. ఇన్వెస్ట్‌మెంట్ స్కామ్‌ల వల్ల నష్టాలను నివేదించిన వారిలో సగం మందికిపైగా స్కామ్ సోషల్‌మీడియాలో ప్రారంభమైందని చెప్పారు.

-సువర్ణం మహేష్, సదుం

### శబ్దకాలుష్యం

**తెలంగాణ** రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వాహనాల మైకులు, డిజే శబ్దాలు ఉదయం నుండి సాయంత్రం వరకు పల్లెనుండి పట్నంవరకు ప్రచారహోరులో భాగంగా అధిక శబ్దాలతో చెవిలోని కర్ణభేరి కూడా ఈ శబ్దాలను వినలేకపోతున్నాయి. నాయకులపర్యటనలతో అభిమానం చాటుకోవడానికి టపాకాయలు కూడా అధిక శబ్దం చేయడం వలన పసిపిల్లల నుండి పండు ముదుసలి వరకు శబ్ధకాలుష్యం వినలేకపోతున్నారు.

-ఈదునూరి మహేష్, వరంగల్‌జిల్లా

### జాగ్రత్తలు తీసుకోవాలి

**బ్లూమ్‌బర్గ్** సంస్థ ప్రతి నాలుగు వయోజనుల్లో ఒకరు అధిక బరువు లేదా స్థూలకాయంతో బాధపడుతున్నారని వెల్లడించడం చాలా ఆందోళన కలిగించే విషయం. ఇకనైనా అందరూ భుజించడంమాని, పీచు, మాంసకృతులతో సవమైన ఆహారం తీసుకుంటూ, శారీరక శ్రమకి ప్రాధాన్యం ఇస్తూ, మధుమేహం, గుండె, రక్తనాళ వ్యాధులతోపాటు పలు రుగ్మతలకు దారితీసే స్థూలకాయం నుంచి బయటపడేందుకుజాగ్రత్తలు తీసుకోవాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### బందోబస్తు ఏర్పాటు చేయాలి

**ఈనెల** 30వ తారీఖున తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలపై పూర్తి స్థాయిలో దృష్టిని కేంద్రీకరించాలి. ఈ సమస్యాత్మాక గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేయాలి. ప్రతిఒక్కరు స్వేచ్ఛాయుత వతావరణంలో ఓటుహక్కును వినియోగించుకోవడానికి పటిష్ట చర్యలు తీసుకోవాలి. ఏ ఒక్క ఓటర్ కూడా ఎలాంటి భయభ్రంతులకు గురికాకుండా చూడవలసిన అవసరం ప్రభుత్వ యంత్రాంగంపై ఉంది. ఈ గ్రామాలను గుర్తించి, అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుత వాతావరణంలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి.

-అరుణసాగర్, జోగులాంబ గద్వాల్

### సిబ్బందికి అవగాహన కల్పించాలి

**ఇటీవల** కాలంలో రెవెన్యూశాఖలో ఉన్న విఆర్‌ఓలను, గ్రామ సహాయకులను ఇతర శాఖలలో వారి విద్యార్హతలను బట్టి విలీనం చేశారు. ఇతర శాఖలలో వారిని సర్దుబాటు చేసినప్పటికీ, విలీనమైనటువంటి శాఖకు సంబంధించిన విషయాలపై వారికి అవగాహన పూర్తిస్థాయిలో రావడం లేదు. కాబట్టి ఇలాసర్దుబాటు అయినటువంటి వారిని, ఆ శాఖ విషయాలు అర్థం కావడానికి శిక్షణ ఇప్పించాలి. ప్రతిఒక్కరికి అంటే విలీనమైన వారందరికి కొన్ని రోజులు శిక్షణ ఇప్పిస్తే వారికి శాఖ కార్యకలాపాలు, ఇతర రికార్డుల నిర్వహణ, సర్వీస్‌కు సంబంధించిన విషయాలు అర్థం చేసుకొని తడబడకుండా తమ ఉద్యోగ నిర్వహణ చేసుకోగలుగుతారు.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### వారి పేర్లు పెట్టడమేంటి?

**రిటైర్డ్** అయిన క్రీడాకారులెందరో ఉన్నా వారికి ఏ పదవులు ఇవ్వరు. వారివసలు పట్టించుకోరు. రాజకీయ నాయకులకి కేంద్ర మంత్రుల కొడుకులకి క్రీడలకు సంబంధించిన పదవులు ఇస్తారు. క్రీడల్లో వారు చెప్పినట్లు అందరు నడుచుకోవాలి. వారు సిఫార్సు చేసినవారికి అవకాశాలు, అలానే దివంగతులైన క్రీడాకారుల పేరు మీద క్రీడా మైదానాలు ఉండవు. రాజీవ్ గాంధీ నరేంద్రమోడీ, అరుణ్‌జైట్లీ, వాజ్‌పేయి వంటి రాజకీయ నాయకుల పేర్ల మీద క్రీడామైదానాలున్నాయి. గతంలో కన్నా ఇప్పుడు క్రీడల్లో రాజకీయ నాయకుల జోక్యం ఎక్కువగా ఉంటోంది. క్రీడల్లో రాజకీయ జోక్యం లేకుండా చూడాలి. క్రీడాకారులకు అందాల్సిన పదవులను వారికే కట్టబెట్టాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రపంచ ఆహార సూచిలో మనమెక్కడ?

భారతదేశం నిజమైన స్థితిని ప్రతిబింబించదని మహిళాశిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇండెక్స్‌ను లెక్కించే నాలుగు సూచికలలో మూడు పిల్లల ఆరోగ్యానికి సంబంధించినవి కాబట్టి, ఇది మొత్తం జనాభాకు ప్రతి నిధిగా ఉండదని కేంద్ర మంత్రిత్వశాఖ తెలిపింది. ఏదిఏమైనా సూచిలో వెనుకబడ్డామా? ముందుకు పోయామా? అనేది ముఖ్యం కాదు. పెద్దలలో పిల్లల్లో పోషకాహార స్థాయిని పెంచడానికి, చైల్డ్ స్టంటింగ్, చైల్డ్ వేస్టింగ్ స్థాయిలు మెరుగుపరచడానికి, శిశు మరణాలు తగ్గేవిధంగా తగిన ప్రణాళికలు రూపొందించుకొని వీటికి సంబంధించిన పథకాలన్నీ వేర్వేరుగా కాకుండా ఒకే గొడుకుకిందకు తెచ్చిదేశాన్ని మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి ప్రభుత్వాలు కృషిచేయాలి. ప్రజలు కూడా ఈ కార్యక్రమాల్లో సామాజిక బాధ్యతతో ప్రభుత్వానికి సహకరించాలి.

డి.జె. మోహన్‌రావు

ఆకలి అనేది సాధారణ, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి రోజువారీ కేలరీలు తగినంతగా తీసుకోకపోవడం వల్ల కలిగే ఓ అవాంఛనీయ అనుభూతి. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ - జి.హెచ్.ఐ (ప్రపంచ ఆకలి సూచి) 2023 నివేదిక ఈ మధ్యనే విడుదలయింది. ఇది కన్సర్న్ వరల్డ్‌వైడ్, వెల్తుంగర్ హిల్ఫ్ అనే ప్రభుత్వేతర సంస్థల ద్వారా అంతర్జాతీయ, జాతీయ, ప్రాంతీయ ఆకలిని సమగ్రంగా కొలిచి, ట్రాక్ చేసే లక్ష్యంతో వార్షిక ప్రాతిపదికన ప్రచురించబడే ఒక నివేదిక. ఈ నివేదికలో వివిధ దేశాల ప్రజల ఆకలి స్థాయిని స్కోర్ రూపంలో తెలియచేస్తారు. ఈ స్కోర్ నాలుగు సూచికలపై ఆధారపడి లెక్కిస్తారు. అవి ఒకటి పోషకాహారలోపం, రెండు చైల్డ్ స్టంటింగ్ (ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల్లో వయస్సుకు తగ్గఎత్తు లేకపోవడం) పిల్లల వృధా (వేస్టింగ్ -ఐదుసంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నపిల్లలలో ఎత్తుకు తగ్గబరువు లేకపోవడం), పిల్లల మరణాలు (ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల మరణం). ఈ స్కోర్ 100 పాయింట్ల స్కేలుని కలిగి ఉంటుంది. ఈ స్కోర్ 9.9 కంటే తక్కువ ఉంటే తక్కువస్థాయి అని, 10 నుండి 19.9 మధ్యన ఉంటే మధ్యస్థం అని, 20 నుండి 34.9 మధ్యన ఉంటే తీవ్రమైన స్థితి అని, 35నుండి 49.9 మధ్యన ఉంటే ఆందోళనకరమైన స్థితి అని, 50 కంటే ఎక్కువ ఉంటే అక్కడ ప్రజలు భయంకరమైన స్థితిలో ఆకలి స్థాయిలను కలిగి ఉన్నారని అర్థం. సహారా దక్షిణాసియా, ఆఫ్రికా దక్షిణ ప్రాంతాలు 27.0 జి.హెచ్.ఐ స్కోర్‌తో అత్యధిక ఆకలి స్థాయిలను కలిగి ఉన్న ప్రపంచ ప్రాంతాలుగా, పశ్చిమాసియా, ఉత్తర ఆఫ్రికా జి.హెచ్.ఐ 11.9 స్కోర్‌తో సాధారణమైన ఆకలిస్థాయిని సూచిస్తూ మూడవ అత్యధిక ఆకలిస్థాయిని కలిగి ఉన్న ప్రాంతంగా నిలిచాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ స్కోర్ 2015 సంవత్సరంలో 19.1 ఉండగా 2023 సంవత్సరంలో ఒక పాయింట్ తగ్గి 18.3గా ఉంది. 2000 సంవత్సరంలో ఏడు దేశాలు భయంకరమైన ఆకలి స్థాయిలో ఉండేవి. ఇదే సంవత్సరంలోనే 31 దేశాలు ఆందోళనకరమైన, 29 దేశాలు తీవ్రమైన, 36 దేశాలు మధ్యస్థ, 19 దేశాలు తక్కువ ఆకలి స్థితిలో ఉండగా 2023 సంవత్సరం వచ్చేసరికి ఈ ఆకలిస్థాయిలు వరుసగా 9దేశాలు, 34 శాతం, 37 దేశాలు, 50 దేశాలుగా ఉన్నాయి. పోషకాహార లోపం ప్రాబల్యం 2017 నుండి 57.2 కోట్ల నుండి సుమారు 73.5 కోట్లకు పెరిగింది. మనదేశంలో గ్లోబల్ హంగర్ ఇండెక్స్ స్కోర్ 2000లో 38.4 నుండి 2008లో 35.5, 2015లో 29.2కి మెరుగుపడింది. గత ఎనిమిదేళ్లలో, దేశంలో కేవలం జిహెచ్ఐ 0.5 పాయింట్లు మాత్రమే పెరిగింది.



గ్లోబల్ హంగర్ ఇండెక్స్ 2023లో మొత్తం 125 దేశాలలో భారతదేశం 111వ స్థానంలో ఉంది. తైమూర్ -లెస్ట్, మొజాంబిక్, అఫ్ఘానిస్థాన్, హైతీ, గినియా-బిస్సావు, లైబీరియా, సియోర్రా లియోన్, చాడ్, నైజర్, లెసోతో డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, యెమెన్, మడగాస్కర్, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, దక్షిణ సూడాన్, బురుండి, సోమాలియా దేశాలు మనకంటే అధ్వాన్నంగా ఉన్నాయి. కాగా పొరుగు దేశాలైన పాకిస్థాన్ (102), బంగ్లాదేశ్ (81), నేపాల్ (69), శ్రీలంక (60) తర్వాత మనదేశం ఉండటం గమనార్హం. 2022లో మనదేశం 107వ స్థానంలో ఉండేది. 2023 సంవత్సరంలో మనదేశం ప్రపంచంలోనే అత్యధికంగా 18.7 శాతం పిల్లల వృధా రేటు కలిగిఉంది. పోషకాహార లోపం రేటు 16.6 శాతం, ఐదేళ్లలోపు పిల్లల మరణాల రేటు 3.1 శాతం, స్టంటింగ్‌రేటు 35.5 శాతం, 15,24 సంవత్సరాల మధ్య వయస్సుగల స్త్రీలలో రక్తహీనత ప్రాబల్యం 58.1 శాతాలుగా ఉన్నది. కుంగిపోవడం, పోషకాహార లోపం, రక్తహీనత తగ్గించడం లక్ష్యంతో మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ 2018లో పోషన్ అభియాన్ ప్రారంభించింది. మహిళా, శిశుఅభివృద్ధి మంత్రిత్వశాఖ ద్వారా అమలు చేయబడిన కేంద్ర ప్రాయోజిత పథకం, ప్రసూతి ప్రయోజన కార్యక్రమైన ప్రధాన మంత్రి మాతృవందన యోజన పతకం, కీలకమైన విటమిన్లు, ఐరన్, అయోడిన్, జింక్ వంటి ఖనిజాలు, ఎ, డి విటమిన్లతో మెరుగుపరిచిన ఫుడ్ పోర్టిఫికేషన్ లేదా ఫుడ్ ఎన్‌రిచ్‌మెంట్ పథకం, 75 శాతం గ్రామీణ జనాభాకు 50శాతం పట్టణ జనాభాకు టార్గెటెడ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ కింద సబ్సిడీ ఆహార ధాన్యాలను పొందేందుకు చట్టబద్ధంగా జాతీయ ఆహార భద్రతా చట్టం 2013, 12వ్యాధులు నివారించే టీకా మిషన్ ఇంద్రధనుష్ పథకాలను మన దేశం అమలుపరుస్తోంది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్2023లో 18.7శాతంతో పోలిస్తే, పోషన్ ట్రాకర్ ద్వారా నిర్ణయించబడిన పిల్లల వృధా నిష్పత్తి స్థిరంగా నెలవారీగా 7.2 శాతంకంటే తక్కువగా ఉందని ప్రభుత్వం తెలిపింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ ఆకలి, లోపభూయిష్ట కొలతగా కొనసాగుతోంది. ఇది భారతదేశం నిజమైన స్థితిని ప్రతిబింబించదని మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఇండెక్స్‌ను లెక్కించే నాలుగు సూచికలలో మూడు పిల్లల ఆరోగ్యానికి సంబంధించినవి కాబట్టి, ఇది మొత్తం జనాభాకు ప్రతి నిధిగా ఉండదని కేంద్ర మంత్రిత్వశాఖ తెలిపింది. ఏదిఏమైనా సూచిలో వెనుకబడ్డామా? ముందుకు పోయామా? అనేది ముఖ్యం కాదు. పెద్దలలో పిల్లల్లో పోషకాహార స్థాయిని పెంచడానికి, చైల్డ్ స్టంటింగ్, చైల్డ్ వేస్టింగ్ స్థాయిలు మెరుగుపరచడానికి, శిశు మరణాలు తగ్గే విధంగా తగిన ప్రణాళికలు రూపొందించుకొని వీటికి సంబంధించిన పథకాలన్నీ వేర్వేరుగా కాకుండా ఒకే గొడుకుకిందకు తెచ్చి దేశాన్ని మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి ప్రభుత్వాలు కృషి చేయాలి. ప్రజలు కూడా ఈ కార్యక్రమాల్లో సామాజిక బాధ్యతతో ప్రభుత్వానికి సహకరించాలి. ●

# ఎన్నికల నిర్వహణలో మార్పురావాలి!

పులిరాజు

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగంలో ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు నిర్వహించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని రాశారు. ఎన్నికల నిర్వహణ ఖర్చు ఆ ప్రాంతం మీద ఆ నాయకులకు పట్టు దొరకడం కోసం కావచ్చు. ఐదుసంవత్సరాలు ప్రభుత్వం ఉండాలని రాజ్యాంగంలో పేర్కొన్నారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులను చూస్తే అంబేద్కర్ గారు రాజ్యాంగం రాస్తే మూడు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు ఉండాలని రాసేవారేమో! భారతదేశ రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం. భారతదేశంలో ఎన్నికల నిర్వహణ అత్యంత ఖర్చుతో కూడుకొన్నది. అదేవిధంగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చులు ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం కాకుండా ఒక శాసనసభ అభ్యర్థికి సుమారు వందల కోట్లలో ఖర్చు అవుతుంది. గతంలో ఎన్నికల ఖర్చు వేలలో, లక్షలలో ఉండేది. ఇప్పుడు కోట్ల రూపాయల్లో ఖర్చవుతున్నాయి. కోట్ల రూపాయల ఖర్చు అనేది ప్రజాస్వామ్యానికి ఒక గొడ్డలిపెట్టు. నిజానికి స్వాతంత్ర్యం వచ్చిన కొన్ని సంవత్సరాల వరకు ప్రజాసేవ కోసం ఎన్నికల్లో నిలబడి గెలిచేవారు. కానీ ఇప్పుడు ప్రజాసేవ పేరుతో వాళ్ల ఆస్తులను పెంచుకోవడానికి, పంచుకోవడానికి, కాపాడుకోవడానికి రాజకీయాల్లోకి వస్తున్నారు. ఎన్నికల బరిలో నిలుచున్న అభ్యర్థుల ఆస్తుల వివరాలు కోట్ల రూపాయలలో ఉన్నాయి. ఓటర్ల దగ్గరికి ఓట్ల కోసం వచ్చే నాయకులు తమ బతుకులు బాగు చేస్తారని ప్రజలు నమ్మడం మానేసి చాలాకాలం అయింది. అందుకే ఎన్నికలు వచ్చిన ప్రతిసారి దూమ్‌దామ్ చేసే ఒక జాతరల, బీరు, బిర్యాని, నోట్లను పంచే ఒకపండుగలాగా మారిపోయాయి. కొన్ని రాజకీయ పార్టీలు ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరచాలనే ఉద్దేశంతో ప్రభుత్వంలోనికి రావాలని కోరుకోవడం లేదు. కేవలం అధికారంలోకి వచ్చి ఆస్తులను కాపాడుకొని కొన్ని ఆస్తులను సంపాదించుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఏర్పాటుకు కోరుకుంటున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల తీరు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో కూడా ఈ విధంగానే ఉంటుంది. ప్రస్తుతం ఆయా రాజకీయ పార్టీలు తెలంగాణలో అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో వారివారి మేనిఫెస్టోల్లో ప్రజలకు కొత్తకొత్త హామీలను ఇచ్చి ఓటర్ దేవుళ్లను ప్రసన్నం చేసుకుంటూ గత రెండు నెలలుగా ఆయా గ్రామాలలో తిరుగుతున్నారు.



ఎన్నికలలో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో ప్రజలకు కొంత మేరకు ప్రయోజనం చేకూరే హామీలను ఈ విధంగానైనా ఇస్తున్నారు. అన్ని ప్రధాన పార్టీలు గతంలో ఉన్న పథకాలను కొనసాగిస్తూ కొత్తగా గ్యాస్ సిలిండర్ 500/400, వరికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్, స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం రైతుబంధు ఎకరాకు 15/16 వేల రూపాయలు, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12వేలు, మహిళలకు నెలకి 2500పెన్షన్, నెలకు 200 యూనిట్ల వరకు కరెంటు ఫ్రీ, విద్యార్థులకు ఐదు లక్షల రూపాయలు, వృద్ధులకు నెలకు 4000/5000 రూపాయలు పెన్షన్ రైతులకు, రైతు కూలీలకు ఉచిత బీమాసౌకర్యం, తెలంగాణ అమరవీరులకు నెలకు 25వేల రూపాయల గౌరవ వేతనంతోపాటు 250గజాల ప్లాటు ప్రభుత్వ ఉద్యోగం, రెండు లక్షల రూపాయల పంట రుణాల మాఫీ, ఇంటింటికి సన్నబియ్యం, 15లక్షల వరకు ఆరోగ్యబీమా, పెట్రోల్ డీజిల్‌పైన ధర తగ్గింపు, ఉద్యోగస్తులకు పెన్షనర్లకు ఒకటో తారీఖున జీతాలు లాంటి పథకాలను అమలు చేస్తామని హామీలు ఇచ్చిన వివిధ పార్టీలు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఉద్దేశ్యంతోనే కానీ ప్రజల స్థితిగతులు మెరుగుపడాలనే ఉద్దేశంతో మాత్రం కాదు. ప్రతి మూడుసంవత్సరాలకు ఒకసారి సాధారణ ఎన్నికలు వస్తే ప్రజలకు ఉపయోగపడే హామీలు ఇస్తూ వాటిని అమలుచేస్తూ రాజకీయ నాయకులు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉంటారు. ఎన్నికలు సమీపించే ఆరు నెలల ముందు నుండే ఆయా రాజకీయ పార్టీల అభ్యర్థులు వారివారి నియోజకవర్గాల్లో ప్రజలు చీదరించుకున్న, మాట్లాడకున్న వారితో నవ్వుతూ మాట్లాడుతూ ప్రజలు చెప్పిన ప్రతి మాటను కోపానికి రాకుండా సావధానంగా వినడంచూస్తున్నాం. ఆయా రాజకీయ పార్టీలు అభ్యర్థులను ప్రకటించిన తర్వాత అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి బట్టలు ఇస్త్రి చేయడం, చాయ్ పోయడం, పంటపొలాలకు పోవడం, కడుపులో తలపెట్టడం, అందరితో కలిసి భోజనం చేయడం ఇలా వివిధ రకాలుగా ప్రయత్నాలు చేస్తూ ఓటర్లను ఓట్లు వేయమని అడుక్కుంటారు. గెలిచిన తర్వాత వారి వారి నియోజకవర్గాల్లో ఐదు సంవత్సరాలలో ఒక్కసారి కూడా ఆ గ్రామాలకు వెళ్లని ఎమ్మెల్యేలే ఎక్కువ. కొంత మంది ఎమ్మెల్యేలు వారి నియోజకవర్గాల్లో చిన్నచిన్నగ్రామాలను కూడా మరిచిపోయిన వారుకూడా ఉన్నారంటే అతిశయోక్తికాదు. ప్రతి నాయకుడు ఈ నెలరోజులు ప్రజలతో ఉన్న సంబంధాలను ఐదుసంవత్సరాలలో కనీసం పదిశాతంమేరకు ఉంటే కూడా ప్రజలు తప్పకుండా వారిని ఎప్పుడైనా పార్టీలకతీతంగా గెలిపించుకుంటారు. అందుకే మూడుసంవత్సరాలకు ఒక్కసారి ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఎన్నికలువస్తే ప్రజలకుఎన్నో రకాల సంక్షేమపథకాలు ఇచ్చి అమలు చేస్తారు. ఓడిపోతామేమో అనే భయంతో నాయకులుప్రజలకు అందుబాటులో ఉంటారు. ●

# పనిగంటలు తగ్గితేనే జీవన ప్రమాణాలు మెరుగు!

బి. లలితానంద ప్రసాద్

ఇటీవల ఇన్ఫోసిస్ నారాయణమూర్తి గారు వారానికి 70 గంటల పని ప్రస్తావన పెద్ద దుమారమే లేపింది. వారికి అనుకూలంగా ప్రతికూలంగా కూడా. వారి గురించి ప్రారంభం, ఎదుగుదల, ప్రస్తుతస్థాయితెలిసిన వారు ఎవరూ వారి నిజాయితీని శంకింపలేరు. ఇప్పటికీ వారి నిరంతర కృషితో జిజ్ఞాసతో సంపాదించిన అపార జ్ఞానాన్ని తన అతిథి ప్రసంగాల ద్వారా వివిధ దేశాల్లో వ్యాప్తిచేస్తూనే ఉంటారు. వారికిసానుకూలంగా స్పందించిన వారిలో అనేకులు కార్పొరేట్ రంగానికి చెందినవారు ఉండటం విశేషం. అది అత్యంత సహజమే. పెట్టుబడి, లాభం, అవిభాజ్యం, పరస్పరం పర్యాయపదాలు అయినందున ప్రతికూల స్పందనలో కొన్ని వాస్తవాలు ఉన్నప్పటికీ విస్మరించిన, లేకుంటే అంధుల దృష్టిలో ఏనుగు' సామెత అవుతుంది. వీటిలో దేశానికి, అంతర్జాతీయానికి సంబంధించినవి అనేకం ఉన్నాయి. దేశీయంగా ఇప్పటికే విస్తారంగా ప్రస్తావించిన అధిక జనాభా, నిరుద్యోగం లాంటివితోపాటు ఇంకా అనేకం ఉన్నాయి. ఇలాంటి సందర్భాల్లోనే భావోద్వేగాల కన్నా వివేకం, విజ్ఞత, విచక్షణలకు ప్రాధాన్యత ఇవ్వగల పరిణితి ఎక్కువగా అవసరం. ఉత్పాదన గరిష్టస్థాయిలో పొందుటకు కేవలం శ్రమశక్తి ఒకటే ఏ విధంగానూ సరిపోదు. ఆఖరికి 24 గంటలు చేసినా సరే. ఈ ప్రక్రియలో మిగతా భాగాలైన భూ వనరులతోపాటు పెట్టుబడి, నిర్వహణ తగు రీతిలో తగినంతగా అవసరం. ఏది లోపించినా శ్రమశక్తి శ్రమంతా బూడిదలో పోసినపన్నీరు కాగలదు. శ్రమశక్తి ఎంతగా కష్టించినా నిర్వహణ సామర్థ్యం వైఫల్యంలో వేలాది సంస్థలు నిరంతరం మూతపడుతూనే ఉన్నాయి. లక్షలాది కోట్ల బ్యాంకుల రుణాల రూపంలో ప్రజల సొమ్మును నిర్వాహకుల పేరుతో కైంకర్యం చేస్తూనే ఉన్నారు. మనదేశంలో మూడింట రెండు వంతుల శ్రమశక్తి వ్యవసాయంపై ఆధారపడి ఉంది. వారికి అందుబాటులో ఉంది అత్యంత చిన్నచిన్న కమతాలు. వారికి అందే సమయానుకూల పెట్టుబడి అంతంత మాత్రం. వారి బతుకంతా ప్రకృతితో జూదమే. గిట్టుబాటు ధరల గోడు అరణ్యరోదనమే. వారి కడగండ్ల పునాదలపైనే అందరి సౌధాలు. వారి శ్రమకు పగలు, రాత్రి, ఎండ, వాన ఉండవు. ఇంత చేసి ఆ శ్రమశక్తి అంతా ఏమి బాపుకుంటుంది? వీరిలో ఎవరైనా, ఏనాడైనా వాటిని చూశారా? వారి అగచాట్లు అంతానికి ఎన్నడైనా అంగిట్లో నుంచి అక్షరాలు వచ్చాయా? అసలు గ్రామీణ భారతం ఎంతగా కునారిల్లుతుందో కనీసం ఏనాడైనా ఊహించగలిగారా! మరి వారి జీవితమంతా చాకిరీకి అంకితమైనా వారి బతుకులలో వెతలు తప్ప ఏమి మిగులుతున్నాయి? మనదేశంలో పెట్టుబడులన్నీ అతి తక్కువ శ్రామికులు అవసరం ఉన్న చోటే కేంద్రీకృతం అవుతుంటాయి. అందులో అత్యంత నైపుణ్యాల విస్తరణతో, మన శ్రామిక శక్తిలో కార్పొరేట్ ఇండియాలో 7/8 శాతం మాత్రమే ఉంది. మిగతా అంతా అత్యంత దయనీయ పెట్టుబడితోనే సర్దుకుపోవాల్సి వస్తుంది. అత్యధిక పెట్టుబడి అత్యంత తక్కువ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తూ ఉంటే ఇది ఎవరికి కళ్లకే కనిపంచదు. ఎవరూ ఏమాత్రం పట్టించుకోరు. ఆర్థిక సంస్కరణలు మొదలై మూడు దశాబ్దాలు అయినా తలసరి సగటు ఉత్పాదక శక్తిలో మన దేశం దిగువస్థాయిలో ఉంది. దీనికి కారణాల్లో కార్పొరేట్ రంగం



తమ పెట్టుబడిని అధిక ఉపాధి కల్పించే రంగాలకు తరలించడమే. నేటి భారతంలో ఇప్పుడు ఉన్నంత నిరుద్యోగం గతంలో ఎన్నడూ లేదని గణాంక వివరాలు తెలుపుతున్నాయి. ప్రస్తుత ప్రభుత్వ ఆర్థిక విధానాల పుణ్యమా అని గత తొమ్మిదిన్నర సంవత్సరాలలో దాదాపు 14 కోట్ల మంది ఉపాధి అవకాశాలు కోల్పోయినట్లు వివిధ సర్వేలో వెల్లడయింది. దీని ఫలితాలు 2023లో ప్రపంచ ఆకలి సూచికలో మనదేశం స్థానం దిగజారడంద్వారా బహిర్గతం అయ్యాయి. ప్రపంచంలో ఆయా దేశాలు పనిగంటలను పరిశీలిస్తే అధిక ఉత్పాదనకు అధిక పని గంటలకు సంబంధం లేదని రుజువు అవుతుంది. ప్రపంచవ్యాప్తంగా పనిగంటలు వారానికి 40 నుంచి 48 గంటల మధ్య మాత్రమే ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాలలో ఐదు రోజులలో వారం, నాలుగు రోజుల వారం పద్ధతి అమలు చేస్తున్నారు. ఫ్రాన్స్ 35 గంటల పనివారం అమలు చేస్తున్నది. అమెరికాలో గతంలో 60 గంటల పని వారం ఉంటే దాన్ని ఇప్పుడు 33 గంటలకు తగ్గించారు. నెదర్లాండ్‌లో 27 గంటల పనివారం అమల్లో ఉంది. జర్మనీ 25.6 గంటల సగటు పని వారం అమలు చేస్తున్నది. ఇటలీలో సంవత్సరం మొత్తం 1692 గంటల పనిరోజులు అమలవుతున్నాయి. అలాగే జపాన్‌లో 1607 గంటలు, రష్యాలో 1874 గంటలు, ఇంగ్లాండ్ 1531 పనిరోజులు అమలు చేస్తున్నాయి. మనదేశంలో రోజుకి ఎనిమిది గంటలు వారానికి 48 గంటల పనిరోజులు అమల్లో ఉన్నాయి. ఐరోపాలో వివిధ ప్రాంతాల భౌగోళిక శీతోష్ణ పరిస్థితులను బట్టి పని గంటలు ఉన్నాయి. పనిగంటలు తగ్గితేనే జీవన ప్రమాణాలు పెరుగుతాయి. ఆరోగ్య, రక్షణ, పనిసామర్థ్యంపెంపు, ఉత్పాదకత అవసరం. నిరుద్యోగం, శ్రామికశక్తి లభ్యం వంటిఅంశాలు పనిగంటలను ప్రభావితంచేస్తాయి. ఈ దష్ట్యానే ప్రపంచ ఆరోగ్యసంస్థ, ప్రపంచ కార్మిక సంస్థ ఎక్కువ పనిగంటలు నిర్ణయిస్తే వ్యాధుల బారినపడతారని, సుదీర్ఘ పనిగంటలు వద్దని చెప్పాయి. అభివృద్ధి చెందిన దేశాల్లో గత 150 సంవత్సరాల నుండి పనిగంటలు తగ్గడం గమనార్హం. జర్మనీలో ఇవి 59శాతం, 1870లో వారానికి 68 గంటల నుండి 2017లో 28 గంటలలోపునకు వచ్చాయి. జపాన్‌లో 1961లో 44 గంటలు. ఇది 1950తర్వాత అత్యంత ఎక్కువ. అది క్రమంగా 2017లో 35 గంటలకు తగ్గింది. అక్కడ ఆదాయం పెరిగే కొలదీ పనిగంటలు తగ్గడంతోపాటు విశ్రాంతి పెరిగింది. నిజానికి అధిక ఉత్పాదక స్తోమత ఆర్థిక వ్యవస్థలలో కార్మికుల తక్కువగా శ్రమిస్తారు. అందుకు భిన్నంగా ఉత్పాదకశక్తి తక్కువగల వారు అత్యధికంగా శ్రమిస్తారు. వీటన్నింటిని పరిగణించే ప్రపంచకార్మిక సంస్థ పనికాలాన్ని, శ్రమ జీవితాల్ని సమతుల్యానికి తగిన ప్రమాణాలు ఏర్పరిచింది. పరిమితులు విధించింది. అవి శ్రామికులపై చూపే శారీరక, మానసిక ప్రభావం అపరిమితం. వీరి ప్రకారం పనికాలం వారానికి 70 గంటలు అయితే వారి జీవితాల్లో వెలుగు రేఖలు ఏమైనా మిగిలిఉంటే అవన్నీ అర్థాంతరంగా హరించుకుపోతాయి. ఆ ప్రమాదం ముంచుకు రాకుండా చూడాలి. ఇప్పటికే ఐటి ఉద్యోగులపై ప్రపంచవ్యాప్తంగా పలు విధాల అపసవ్య వ్యాఖ్యలు ప్రచారంలో ఉన్నాయి. వాటిలో వాస్తవాలు ఆ రంగంలో వారికి బాగా తెలిసిఉండాలి. తీవ్ర ఒత్తిడితో ఎవరైనా ఎంతకాలం సమర్థవంతంగా పనిచేయగలరు? ఇంత చెప్పే వీరంతా(ప్రభుత్వంతో కలిపి) పరిశోధనలపై పెట్టిన పెట్టుబడి 2021 నీతి ఆయోగ్, ఇండియా ఇన్నోవేషన్ ఇండెక్స్ ప్రకారం2018లో ఇండియా స్థూల వ్యయం పరిశోధన అభివృద్ధిపై ప్రపంచం మొత్తంలో అట్టడుగున జిడిపిలో 0.65శాతంగా ఉంది. మనం ప్రపంచ మార్కెట్లో ఎందుకు పోటీపడలేకపోతున్నాం అనేది మూర్తిగారు, వారి మద్దతుదారులు వీటిపై దృష్టిపెడితే, వీటి పెంపునకు అన్నివిధాల దోహదపడగలిగితే దేశానికి అందునా ప్రజలకు శ్రేయస్కరం కాగలదు. ●

# చైనాలో తలెత్తిన మరో మహమ్మారి



## మళ్లీ కరోనా తరహా విలయం?

**బీజింగ్, నవంబరు 23:** చైనా పుట్టిన మరో వ్యాధి ప్రపంచాన్ని భయాందోళనలకు గురి చేస్తోంది. ఇప్పుఇడిప్పుడే చైనాలో పుట్టిన కరోనా మిగిల్చిన విషాదం నుంచి ప్రపంచ దేశాలు కోలుకుంటున్నాయి. ఇంతలోనే అక్కడి నుంచి మరో వ్యాధి పుట్టుకురావడం ప్రపంచాన్ని కలవరానికి గురి చేస్తోంది. చైనాలోనిపాఠశాల్లో అంతుచిక్కని న్యుమోనియా వ్యాధి విజృంభిస్తోంది. ఈ ప్రధానంగా చిన్నారులపై ప్రభావం చూపిస్తుండడం కలవరపరుస్తోంది. దీని కారణంగా పిల్లల్లో శ్వాసకోశ సంబంధిత సమస్యలు, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్, జ్వరం వంటివి వ్యాపిస్తున్నాయి. దీంతో బీజింగ్, లియోనింగ్ నగరాల్లోని ఆస్పత్రులు బాధిత చిన్నారులతో కిక్కిరిసిపోతున్నాయి. దీంతో ఈ అంటు వ్యాది ప్రజలకుండా చైనాలోని స్కూళ్లకు తాత్కాలిక సెలవులు ప్రకటించారు. టీచర్లలో కూడా ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తుండడం మరింత ఆందోళనకు గురిచేస్తోంది. చైనాలో కనోనా నియంత్రణ కోసం విధించిన ఆంక్షలు ఎత్తివేయడంతో ఇన్‌ఫ్లూయెంజా, మైకో ప్లాస్మా, న్యూమోనియా, శ్వాసకోశ సిన్సిటియల్ వైరస్ వంటి అంటువ్యాధులు ప్రబలుతున్నాయని, ఈ వ్యాధికారక వ్యాప్తికి చైనా అధికారుల నిర్లక్ష్యమే కారణమని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది.

ఈ క్రమంలో దేశంలోని ఉత్తరాన వ్యాపిస్తున్న శ్వాసకోశ అనారోగ్యాలకు సంబంధించిన మరింత సమాచారం ఇవ్వాలని చైనాను ప్రపంచ ఆరోగ్య సంస్థ కోరింది. సంక్రమణ ప్రమాదాన్ని తగ్గించడానికి చైనీయులు చర్యలు తీసుకోవాలని సూచించింది.. డబ్ల్యుహెచ్ఒ ప్రకారం గత మూడేళ్లలో ఇదే కాలంలో ఉత్తర చైనాలో ఇన్‌ఫ్లుయెంజా అనారోగ్యం పెరుగుతోంది. 'పిల్లలలో శ్వాసకోశ వ్యాధుల పెరుగుదల, న్యుమోనియా సమూహాలను నివేదించడంపై వివరణాత్మక సమాచారం ఇవ్వాలని డబ్ల్యుహెచ్ఒ చైనాకు అధికారిక అభ్యర్థన చేసింది.' అని ఐక్యరాజ్యసమితి ఆరోగ్య సంస్థ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఇన్‌ఫ్లుయెంజా, సార్స్ కోవ్-2 (కోవిడ్-19కు దారితీసే వైరస్), శిశువులను ప్రభావితం చేసే ఆర్ఎస్‌వి, మైకోప్లాస్మా న్యుమోనియాతో సహా తెలిసిన వ్యాధికారక వ్యాప్తిలో ఇటీవలి పోకడలపై కూడా డబ్ల్యుహెచ్ఒ అదనపు సమాచారాన్ని కోరింది. ఈలోగా టీకాలు వేసుకోవడం, అనారోగ్య వ్యక్తుల నుంచి దూరంగా ఉండడం, మాస్కులు ధరించడం వంటి నివారణ చర్యలు తీసుకోవాలని ప్రజలను కోరింది.

చైనాలో వ్యాపిస్తున్న ఈ న్యూమోనియా వ్యాధి గురించి ప్రోమెడ్ బయటపెట్టింది. ప్రోమెడ్ అనేది ప్రపంచ దేశాల్లో మనుషులు, జంతువుల్లో వ్యాపించే వ్యాధుల గురించి ట్రాక్ చేసే సర్వైవలెన్స్ ప్లాట్‌ఫాం. ఈ ప్రోమెడే చైనాలోని న్యుమోనియా వ్యాప్తి గురించి బయటి ప్రపంచానికి చెప్పింది. 2019లో చైనాలో పుట్టిన కరోనా గురించి ఈ ప్రోమెడ్ సంస్థనే మొదట బయటపెట్టింది. అయితే చైనాలో ప్రస్తుత న్యుమోనియా వ్యాధి ఎప్పుడు మొదలైందనే విషయం స్పష్టంగా తెలియదని ప్రోమెడ్ తెలిపింది.

అయితే ఈ న్యూమోనియా కూడా మరో కరోనా మహమ్మారి మాదిరిగా మారు తుందా? లేదా అనేది కూడా ఇప్పుడే చెప్పలేమని వివరించింది. అయితే దీని కారణంగా మరోసారి కరోనా తరహా విలయం తప్పదేమోననే భయం కూడా పలువురిలో ఉంది.





## మహువా వివాదంలో
# మౌనం వీడిన మమతా బెనర్జీ!

**కోల్‌కతా, నవంబరు 23:** సొమ్ములు తీసుకుని లోక్‌సభలో ప్రశ్నలు లేవనెత్తారంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న తృణమూల్ కాంగ్రెస్‌ఎంపి మహువా మొయిత్రా వివాదంపై పార్టీ అధినేత్రి, బెంగాల్ సిఎం మమతా బెనర్జీ ఎట్టకేలకు మౌనం వీడారు. లోక్‌సభ నుంచి మహువాను బహిష్కరించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కానీ, లోక్‌సభ ఎన్నికల ముందు ఇవి ఆమెకు సహాయపడతాయన్నారు. కోల్‌కతాలోని నేతాజీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న దీదీ మహువా వ్యవహారంపై తొలిసారి స్పందించారు. విపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుంటున్న కేంద్ర సంస్థలు 2024 ఎన్నికల తర్వాత బిజెపితోనే వెళతాయి. కేంద్రంలో ప్రస్తుత ప్రభుత్వం ఉండేది మరో మూడు నెలలే. వివిధ కేసుల్లో మా పార్టీ నేతలను అరెస్టు చేస్తున్నారు. ఎంపి మహువా మొయిత్రాను బహిష్కరించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ, లోక్‌సభ ఎన్నికలకు ముందు ఇదే ఆమెకు సాయం చేస్తుంది అని మమతా బెనర్జీ పేర్కొన్నారు. వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ కోల్‌కతా లేదా ముంబయిలో జరిగితే భారత్ విజయం సాధించి ఉండేదని మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. భారత ఆటగాళ్లను చూసి గర్వపడుతున్నామని అన్నారు. దేశం మొత్తాన్ని కాషాయీకరణ చేయాలని బిజెపి ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. ఆటగాళ్ల జెర్సీలు మొదలు, కొన్ని రైళ్లను ఆ రంగులోనే రూపొందిస్తున్నారని విమర్శించారు. ఇదిలా ఉంటే డబ్బులు తీసుకుని లోక్‌సభలో ప్రశ్నలు అడిగారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపి మహువా మొయిత్రాను లోక్‌సభ నుంచి బహిష్కరించాలని లోక్‌సభ నైతిక విలువల కమిటీ సిఫార్సు చేసినట్లు వార్తలువచ్చాయి. ఈ వ్యవహారంపై తొలినుంచి మౌనంగా ఉంటోన్న తృణమూల్ కాంగ్రెస్ కొన్ని రోజుల నుంచి ఆమెకు మద్దతుగా మాట్లాడటం మొదలుపెట్టింది. ఇటీవలే మహువాకు పార్టీలో కొత్త బాధ్యతలు అప్పగించిన టిఎంసి ఓ జిల్లాకు పార్టీ అధ్యక్షురాలిగా నియమించింది.



## హమాస్-ఇజ్రాయెల్ యుద్ధం
# ప్రాంతీయ సంక్షోభంగా మార్చొద్దు
### జి-20 దేశాలకు ప్రధాని మోడీ పిలుపు

**న్యూఢిల్లీ, నవంబరు 23:** ఇజ్రాయెల్-హమాస్ పోరు ప్రాంతీయ సంక్షోభంగా రూపుదాల్చకుండా అడ్డుకోవాలని ప్రధాని మోడీ జి-20 దేశాలకు పిలుపునిచ్చారు. బుధవారం జి-20 శిఖరాగ్ర సదస్సు వర్చువల్ భేటీ సందర్భంగా జి-20 దేశాధినేతలను ఉద్దేశిస్తూ ప్రధాని నరేంద్రమోడీ ప్రసంగించారు. 'ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించేది లేదు. ఉగ్రవాదం కారణంగా ప్రపంచంలో ఎక్కడ పౌరులు మరణించినా తీవ్రంగా ఖండించాల్సిందే. బందీలను వదిలేస్తామంటూ హమాస్ ఉగ్రవాదులు ప్రకటించడం నిజంగా స్వాగతించాల్సిన విషయం. గాజాలో నిరంతర మానవతా సాయం అందించడం తప్పనిసరి. ఇజ్రాయెల్-హమాస్‌యుద్ధం ప్రాంతీయ సంక్షోభంగా పరిణామం చెందకుండా చూడాల్సిన బాధ్యత మనందరిది. పశ్చిమాసియాలో శాంతి, సుస్థితర నెలకొనాలి' అని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. 'ఇటీవలి కాలంలో కృత్రిమ మేధ (ఎఐ) దుర్వినియోగం ఆందోళనకరం. ఈ విషయంలో భారత వైఖరి సుస్పష్టం. ఎఐ రంగం అంతర్జాతీయ క్రమబద్ధీకరణకు ప్రపంచ దేశాలతో కలిసి పని చేసేందుకు భారత్ సిద్ధంగా ఉంది' అని మోడీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ యుద్ధంలో మాదిరిగా గాజాస్ట్రిప్‌లో అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోవడం తనను షాక్‌కు గురిచేసిందని భేటీ సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వ్యాఖ్యానించారు.

# ప్రపంచ వ్యాప్తంగా హమాస్ వేట
## రంగంలోకి మొస్సాద్: నెతన్యాహు

**జెరూసలెం,నవంబరు 23 :** హమాస్ మూలాలను లక్ష్యంగా చేసుకొని గాజాపై విరుచుకు పడుతున్న ఇజ్రాయెల్ తన వేట విస్తరించినుంది. విదేశాల్లో ఉంటున్న హమాస్ అగ్రనేతలను గుర్తించి వారిపై చర్యలు తీసుకునే బాధ్యతను ఇజ్రాయెల్ నిఘా సంస్థ మొస్సాద్‌కు అప్పగించినట్లు ప్రధాని నేతన్యాహు ప్రకటించారు. హమాస్ దళాల ఏరివేత లక్ష్యంగా పెట్టుకున్న ఇజ్రాయెల్ ప్రభుత్వం తన ఆపరేషన్‌ను విస్తరిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న హమాస్ అగ్రనేతలను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని ఇజ్రాయెల్ నిర్ణయించింది. ఇందు కోసం నిఘా సంస్థ 'మొస్సాద్'ను రంగంలోకి దించింది. ఓ మీడియా సమావేశంలో పాల్గొన్న ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నేతన్యాహు స్పష్టం చేశారు. ప్రధానంగా గల్ఫ్ దేశాలైన ఖతార్, లెబనాన్‌లోని హమాస్ ఉగ్రనేతలు ఉంటున్నారని కథనాలు పేర్కొన్నాయి. ఇదిలా ఉండగా.. బందీల విడుదలపై ఇజ్రాయెల్-హమాస్ మధ్య ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం .. 50 మంది బందీలను హమాస్ విడుదల చేయాల్సి ఉంది. దీనికి ప్రతిగా ఇజ్రాయెల్ జైళ్లలో ఉన్న పాలస్తీనాకు చెందిన 150 మంది ఖైదీలను విడిచిపెట్టడంతోపాటు గాజాకు మానవతా సాయం చేసేందుకు అంగీకరించింది. అయితే, ఈ ఒప్పందం అమలు కాస్త అలస్యం కానుంది. శుక్రవారం వరకు కాల్పులు జరుపుతామని ఇజ్రాయెల్ ప్రభుత్వం తెలిపింది. కాగా.. ఒప్పందం కుదుర్చుకున్న అనంతరం.. హమాస్ ఆగ్రనేతలపై చర్యలకు 'మొస్సాద్‌'కు ఆదేశించినట్లు ప్రధాని తెలిపారు.

**అల్‌షిఫా ఆసుపత్రి కింద టన్నెల్**

ఇజ్రాయెల్, హమాస్ భీకర పోరులో గాజాలోని అతి పెద్ద ఆసుపత్రి అల్‌షిఫా కీలక కేంద్రంగా ఉంది. ఆ ఆసుపత్రిపై పట్టు సాధించిన ఇజ్రాయెల్ దళాలు దానికింద ఉన్న టన్నెల్ దృశ్యాలను వెలుగులోకి తీసుకువచ్చాయి. దీనిని హమాస్ మిలిటెంట్లు మిలిటరీ కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నారని వెల్లడించింది. ఈ మేరకు గురువారం ఇజ్రాయెల్ సైన్యం ట్విటర్‌లో టన్నెల్ దృశ్యాలను షేర్ చేసింది. పైభాగంలో అల్‌షిఫా ఆసుపత్రి కింద హమాస్ కాంప్లెక్స్ హమాస్ మిలిటెంట్లు ఆసుపత్రుల కింద నక్కుతున్నారు. ఈ వాదనకు తిరుగులేని సాక్ష్యాలు ఈ దృశ్యాలు. హమాస్ ఆసుపత్రుల నుంచి యుద్ధం చేస్తోంది. ఈ గ్రూప్ చర్యలను ప్రపంచం ఖండిస్తుందా? అని సైన్యం ప్రశ్నించింది. సైన్యం ఈ టన్నెల్ వద్దకు కొందరు పాత్రికేయుల్ని కూడా తీసుకెళ్లింది. ఇది నగరం నుంచి ఆసుపత్రి వరకు ఉన్న అతి పొడవైన టన్నెల్ ఆసుపత్రిని మానవ కవచంగా వాడుకుని మిలిటెంట్లు అక్కడ సుదీర్ఘకాలం ఉండగలరు అని తెలిపింది. టన్నెల్‌లో వాష్‌రూం, కిచెన్, ఎసి మీటింగ్ రూం కూడా



ఉన్నట్లు ఆ దృశ్యాలను బట్టి తెలుస్తోంది. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేసిన విషయం తెలిసిందే. వందలమంది ప్రాణాలు బలితీసుకొని 240 మందిని అపహరించి గాజాలో బందీలుగా చేసుకుంది. అనంతరం ఇజ్రాయెల్, హమాస్ మధ్య జరుగుతోన్న పోరులో ఇప్పటివరకు 13వేల మందికిపైగా స్థానిక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు.

ఈ క్రమంలోనే నాలుగు రోజులపాటు యుద్ధానికి విరామమిచ్చేలా ఇజ్రాయెల్ ప్రభుత్వానికి, హమాస్‌కు మధ్య ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం బందీలుగా ఉన్న 50 మందిని హమాస్ విడుదల చేస్తుండగా బదులుగా ఇజ్రాయెల్ తమ దేశంలోని జైళ్లలో ఉన్న పాలస్తీనాకు చెందిన 150 మంది ఖైదీలను విడిచిపెట్టడంతో పాటు గాజాకు మానవతా సాయం చేసేందుకు ముందుకొచ్చింది.

# ఉక్రెయిన్‌తో చర్చలకు సిద్ధమే



## జీ 20 భేటీలో పుతిన్ వ్యాఖ్యలు

**మాస్కో,నవంబరు 23 :** ఉక్రెయిన్‌లో సైనిక చర్యను ముగించేందుకు శాంతి చర్చలకు తాము సిద్ధమేనని రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటించారు. ఉక్రెయిన్‌లోని పరిస్థితులు విషాదకరమేనన్నారు. యుద్ధ పరిష్కారం కోసం చర్యలను తామెప్పుడూ వ్యతిరేకించలేదని తెలిపారు. భారత్ అధ్యక్షతన జరిగిన జీ20(జి20) దేశాధినేతల పర్చువల్ సదస్సులో పుతిన్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'అవును సైనిక చర్య ఎప్పటికీ విషాదరకరమే. దీన్ని ఎలా ఆపాలన్న దానిపై మనం ఖచ్చితంగా ఆలోచనలు చేయాలి. ఉక్రెయిన్‌తో శాంతి చర్యలను రష్యా ఎప్పుడూ తిరస్కరించలేద్దు అని ప్రపంచ నేతలతో పుతిన్ అన్నారు. ఈ భేటీలో పుతిన్ దాదాపు 17 నిమిషాలు ప్రసంగించారు. భారత ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన బుధ వారం సాయంత్రం ఈ సదస్సు జరిగింది.

దీనిలో పలువురు జీ20 దేశాధినేతలు పాల్గొనగా.. చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ మాత్రం ఈభేటీకి దూరం గానే ఉన్నారు. ఆయన స్థానంలో చైనా ప్రధాని లి కియాంగ్ హాజరయ్యారు. ఉగ్రవాదంతోపాటు ఇజ్రాయెల్- హమాస్ పోరుతో పశ్చిమాసియాలోనెలకొన్న పరిస్థి తులపై దేశాధినేతలు చర్చించారు. సైనిక చర్య పేరుతో 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై విరుచుకుపడిన రష్యా.. ఏడాదిన్నరకు పైగా యుద్ధం కొనసాగిస్తూనే ఉంది.అయితే ప్రస్తుతం అక్కడ మళ్లీ శీతాకాలం వచ్చేసింది. దీంతో రష్యా దాడులను ఎదుర్కోవడం కాస్త కష్టంగా ఉందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఇటీవల అన్నారు.

# దేశంలో కరోనా తాజా కేసులు 23

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 23 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,01,629కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,68,136మంది కోలుకోగా 198 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 5,33,295కుచేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,71,926కి చేరగా,80,23,350మంది వరకు కోలుకున్నారు.1,48,563 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 69,07,598కి చేరింది. అందులో 68,35,468 మంది కోలుకున్నారు.72,043మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,88,910కి చేరింది.అందులో 40,48,551మంది కోలుకున్నారు.40,359మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితులసంఖ్య 36,10,745కి చేరింది.అందులో 35,72,650 మంది కోలుకున్నారు. 38,081మంది మరణించారు. ఉత్తరప్రదేశ్‌లో 21,45,501మందికి కరోనా సోకింది.21,21,729మంది కోలుకున్నారు. 23,713మంది మరణించారు. పశ్చిమబెంగాల్‌లో కేసుల సంఖ్య 21,26,540కి చేరింది.అందులో 21,04,984మంది కోలుకున్నారు. 21,555మంది మరణించారు.

# డీప్‌ఫేక్‌లు సృష్టించేవారికి పెనాల్టీ



## కేంద్రం కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ,నవంబర్ 23 :** డీప్‌ఫేక్ వీడియోల వ్యాప్తి కట్టడి కోసం త్వరలోనే కొత్త నిబంధనలు తీసుకురానున్నట్లు కేంద్రమంత్రి అశ్విన్ వైష్ణవ్ వెల్లడించారు. దేశంలో అలజడి సృష్టిస్తున్న డీప్‌ఫేక్ వీడియో వ్యాప్తి కట్టడికి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. త్వరలో అమల్లోకి రానుంది. ఈ వీడియోలను సృష్టించే వారికి, ఆ వీడియోల వ్యాప్తికి కారణమయ్యే సామజిక మాధ్య మాలకు భారీ జరిమానా విధించే యోచనలో ఉన్నట్లు తెలిపారు. డీప్‌ఫేక్ వీడియోల కట్టడిపై చర్చించేందుకు కేంద్రం గురువారం కీలక సమావేశం నిర్ణయించింది. సామాజిక మాధ్యమ సంస్థలు, నాస్కామ్, కృత్రిమ మేధపై పనిచేసే నిపుణులతో చర్చించింది. ఈ సమవేశం అనంతరం కేంద్ర ఐటీ మంత్రి అశ్విన్ వైష్ణవ్ మీడియాతో మాట్లాడారు. మన ప్రజాస్వామ్యానికి డీప్‌ఫేక్ సరికొత్త ముప్పుగా పరిణమించిందని ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని కట్టడి చేసేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సామాజిక మాధ్యమ సంస్థలతో జరిగిన సమావేశంలో నాలుగు అంశాలపై కీలకంగా చర్చించాం. డీప్‌ఫేక్‌లను గుర్తించడం, వాటి వ్యాప్తిని అరికట్టడం, వాటిని నివేదించడం, అవగాహన కల్పించడం వంటి అంశాలపై చర్చలు జరిపాం. రాబోయే కొన్ని వారాల్లో దీనికి సంబంధించిన కొత్త నిబంధనలను సవరించడమో లేకపోతే కొత్త చట్టం తీసుకురావడమో చేస్తాం అని కేంద్ర మంత్రి వెల్లడించారు.

డిసెంబరు తొలివారంలో దీనిపై మరోసారి చర్చిస్తామన్నారు. ఇటీవల సినీ తారలు, రష్మిక, కాజోల్, కత్రినాకైఫ్,సచిన్ కుమార్తె సారా సహా పలువురు సెలబ్రిటీల డీప్‌ఫేక్ వీడియోలు వైరల్ అయిన విషయం తెలిసిందే. టెక్నాలజీ దుర్వినియోగంపై పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ప్రధాని మోడీ తీవ్రంగా స్పందించి, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని మీడియాను కోరారు. ఈ నేపథ్యంలోనే ఈ చర్యలకు సిద్ధమైంది.

## కాన్పూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం
### నలుగురు దుర్మరణం

**లక్నో, నవంబరు 23:** ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వేగంగా దూసుకెళ్లిన కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఈ ఘటనలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. కాన్పూర్ దేహత్ జిల్లా ఎసిపి మూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. అతి వేగంగా దూసుకొచ్చిన కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ఘటనలో నలుగురు ప్రాణాలు కోల్పోగా.. డ్రైవర్, నలుగురు చిన్నారులు తీవ్రగాయాలపాలయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలించారు.

## భూ ప్రకంపనలతో మరోసారి
# వణికిన నేపాల్

**కఠ్మాండు, నవంబరు 23:** హిమాలయ దేశం నేపాల్‌లో మరోసారి భూకంపం వచ్చింది. గురువారం తెల్లవారురుఝామున మక్వాన్‌పూర్ జిల్లాలో భూమి కంపంచింది. దీని తీవ్రత 4.5గా నమో దయిందని నేపాల్ సిస్మోలాజికల్ సెంటర్ తెలిపింది. భూకంప కేంద్రం చిట్లాంగ్‌లో ఉన్నదని వెల్లడించింది. అర్ధరాత్రి వేళ భూమి కంపించడంతో ప్రజలు వణికిపోయారు. ఇళ్ల నుండి రోడ్లపైకి పరుగులు తీశారు. భూకంపం వల్ల జరిగిన నష్టానికి సంబం ధించిన వివరాలు ఇంకా తెలియరాలేదని అధికారులు వెల్లడించారు. కాగా, ఈ నెల 3న నేపాల్‌లో 6.4 తీవ్రతతో భారీ భూకంపం వచ్చిన విషయం తెలిసిందే. భూకంపం ధాటికి పెద్ద సంఖ్యలో ఇళ్లు నేలమట్టమయ్యాయి. దీంతో 157 మంది మరణించారు. దీని ప్రభావంతో ఉత్తర భారతదేశంలో భూమి కంపించింది. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు చోటు చేసుకున్నాయి.

# 'సుప్రీం'తొలి మహిళా న్యాయమూర్తి కన్నుమూత

**తిరువనంతపురం,నవంబర్ 23 :** సుప్రీం కోర్టు తొలి మహిళా న్యాయమూర్తి జస్టిస్ ఫాతిమా బీవీ గురువారం కేరళలో కన్నుమూశారు. గతంలో తమిళనాడు గవర్నర్‌గా కూడా పని చేశారు. సుప్రీం కోర్టు తొలి మహిళా న్యాయమూర్తి జస్టిస్ ఫాతిమా బీవి (96) కన్నుమూశారు. కేరళలోని కొల్లాం లో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఆమె తుదిశ్వాస విడిచారు. ఆమె మృతి పట్ల ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ సంతాపం తెలియజేశారు. తొలి మహిళా సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ ఫాతిమా బీవి చరిత్ర సృష్టించారని మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. జస్టిస్ ఫాతిమా బీవి. 1927,ఏప్రిల్ 30న కేరళలోని పతనం తిట్టలో జన్మించారు. తండ్రి ప్రోత్సా హంతో ఆమె న్యాయవాద విద్య అభ్యసించారు. 1950లో కేరళ బార్ కౌన్సిల్‌లో పరీక్షలో గోల్డ్ మెడల్ సాధించిఇన తొలిమ హిళగా రికార్డు నెలకొల్పారు. అనంతరం 1974లో జిల్లాలో సెషన్స్ కోర్టు న్యాయమూర్తిగా



బాధ్యతలు చేపట్టారు.1980లో ఇన్‌కమ్‌ట్యాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌లో జ్యుడిషియల్ సభ్యురాలిగా నియమితులయ్యారు. 1983 నుంచి 1989వరకు హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు.అనతంరం 1989 అక్టోబర్ 6నుంచి 1992 ఏప్రిల్ 29 వరకు సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా పనిచేశారు. 1997లో అప్పటి రాష్ట్రపతి శంకర్ దయాల్ శర్మ ఆమెను తమిళనాడు గవర్నర్‌గా నియమించారు.

## కర్ణాటక పేదల ఖాతాలకు
# 68వేల కోట్లు
### - సిద్దరామయ్య

**బెంగళూరు,నవంబరు 23, ప్రభాతవార్త ప్రతినిధి:** కర్ణాటకలో పేదల సంక్షేమం కోసం అమలుచేస్తున్న 5 గ్యారంటీ పథకాలకు ఇప్పటివరకు 38వేల కోట్లు రూపాయలను వారి ఖాతాల్లో వేశామని ఇది వచ్చే ఏడాది 68వేలకోట్లు పెరగనుందని సిఎం చెప్పారు. ఆయన గురువారం బాగలకోట జిల్లా హునగుందలో జరిగిన కెఎస్ ఫౌండేషన్ ఉచిత కెఎఎస్ ట్రైనింగ్ అకాడమీ ప్రారంభం సభలో మాట్లాడారు. పేద మహిళల సాధికారత కోసం అమలవుతున్న శక్తి,గృహజ్యోతి,గృహలక్ష్మి,అన్నభాగ్య గ్యారంటీ పథకాలకు 38వేల కోట్ల రూపాయలు లబ్ధి పొందారని తెలిపారు.

ఇది వచ్చే ఏడాది 68వేల కోట్లు వెచ్చిస్తామని అన్నారు.పేదలబాగు కోసం గ్యారంటీ పథకాలను తాను ప్రకటించి అమలుచేస్తే రాష్ట్ర ఖజానా దివాలా తీస్తుందని విపక్షాలు చేసిన ఆరో పణలకు బదులిస్తూ ఎక్కడ ప్రభుత్వం దివాలా తీసిందని ప్రశ్నించారు. పేదల బాగు కోసం సర్కారు సొమ్మును బ్యాంకు ఖాతాలకు వేస్తే దివాలా తీసినట్లా అని నిలదీశారు.కాంగ్రెస్ నాయకురాలు వీణా కాశప్పనవరు బాగలకోట జిల్లాలో పేద విద్యార్థులను కర్ణాటక అడ్మినిస్ట్రేషన్ సర్వీసులకు ఉచితంగా ట్రైనింగ్ ఇవ్వటం సంతోషంగా చెప్పారు. ఈసారి 200మందికి ట్రైనింగ్ ఇస్తారు.వచ్చే జనవరి నుంచి 1500మంది పేద విద్యార్థులకు కెఎస్ మరియు సబ్ ఇన్‌స్పక్టర్ ట్రైనింగ్ ఇస్తారు.బీహార్‌లో నితీషకుమార్ పేదల కోసం కులగణన జరిపి నివేదిక ప్రకటిస్తే అక్కడి సర్కారు పడిపోయిందా అని ప్రశ్నించారు.

## ఆహారం కోసం స్థానికుడిని కొట్టిన ఉగ్రవాదులు
# ఎన్‌కౌంటర్ చేసిన సైన్యం

**జమ్మూకశ్మీర్,నవంబర్ 23 :** తమ అవసరాలు తీర్చలేని స్థానికులను హింసించిన ఉగ్రవాదులను సైన్యం మట్టుబెట్టింది. ప్రస్తుతం కాల్‌కోట్‌లో జరుగుతున్న ఎన్‌కౌంటర్‌లో లష్కరే కీలక కమాండర్‌ను మన దళాలు హమర్చాయి. కశ్మీర్‌లోని ఓ గ్రామంలో ఆహారం కోసం కొందరు ఉగ్రవాదులు స్థానికులను దారుణంగా కొట్టారు. ఈ విషయం తెలిసిన సైనికులు భారీ ఆపరేషన్ చేపట్టంది. ఈ క్రమంలో ఐదుగురు సైనిక సిబ్బంది మృతి చెందారు. అయిన లెక్కచేయకుండా ఆపరేషన్ కొనసాగించి ఉగ్ర సంస్థ టాప్ కమాండర్‌ను మన దళాలు మట్టుబెట్టాయి.జమ్మూకశ్మీర్‌లోని రాజౌరీ జిల్లా కాల్‌కోట్ అడవుల్లో దాదాపు 24 గంటల నుంచి జరుగుతున్న భీకర ఎన్‌కౌంటర్‌లో పురోగతి కనిపించింది. నేడు భద్రతా దలాలు లష్కరే తోయిబా సంస్థకు చెందిన ఒక టాప్ కమాండర్‌ను, ఒక స్నిపర్‌ను హతమార్చాయి. మృతులను పాక్ జాతీయులుగా గుర్తించాయి. కశ్మీర్ ఉగ్రవాదాన్ని మళ్లీ ఎగదోయడమే లక్ష్యంగా అతడు పాక్ నుంచి వచ్చాడు. ఐఈడీలను పేల్చడం, గుహల్లో దాక్కొని ఉగ్రకార్యకలాలపాలు జరపడంలో నిపుణుడిగా అతడి సైన్యం గుర్తించింది. ఈ ఎన్‌కౌంటర్‌పై సైన్యం పీఆర్‌వో మాట్లాడుతూఖారీ అనే ఉగ్రవాది అఫ్గానిస్థాన్, పాకిస్థాన్‌లలో శిక్షణపొందాడని పేర్కొన్నారు. అతడు లష్కరే ఉన్నత స్థాయి హోదాలో పనిచేస్తున్నాడని వెల్లడించారు. ఇక మరణించిన రెండో ఉగ్రవాది అత్యున్నత స్థాయి శిక్షణ పొందిన స్నిపర్‌గా పేర్కొన్నారు.ఇటీవల బిజిమఃర్ గ్రామంవద్ద ఆహారం ఇవ్వలేదని స్థానిక గుజ్జర్‌ను కొందరు ఉగ్రవాదుల దారుణంగా కొట్టారు. దీంతో ఆగ్రహించిన గ్రామస్థులు భద్రతా దళాలకు సమాచారం అందించారు. వెంటనే సైన్యం ఇతర దళాలను సమన్వయం చేసుకొంటూ యాంటీ టెర్రర్ ఆపరేషన్ చేపట్టింది.

కాకపోతే పర్వతాల్లో నక్కిన ఉగ్రవాదులకు అక్కడి పరిజ్ఞానం ఉండడంతో మన దళాలపై కాల్పుల జరిపారు. ఈ కాల్పుల్లో ఇద్దరు కెప్టెన్లతోపాటు మరో ఇద్దరు సైనికులు ప్రాణాలు కొల్పొయారు. ఈ ఘటనలో గాయపడిన మరో సైనికుడు నేడు మరణించాడు. నిన్న రాత్రే అదనపు బలగాలను ఈ ప్రాంతానికి రప్పించి .. ఉగ్రవాదులు నక్కిన ప్రదేశాన్నిపూర్తిగా భద్రతా దళలు చుట్టుముట్టాయి. తొలుత ఇద్దరు ఉగ్రవాదులే ఉన్నట్లే భావించారు. కానీ కాల్పులు జరిగిన తీరును అంచనా వేసిన తర్వాత వారి సంఖ్య ఇంకా ఎక్కువ ఉండొచ్చని అనుమానిస్తున్నారు. ఈ ఉగ్రవాదులు దాదాపు ఏడాది నుంచి రాజౌరో -పూంచ్ ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు సైన్యం అంచనా కొచ్చింది. నవంబర్19 వతేదీన ఇక్కడ ఉగ్రకదలికలపై సమచరం అందడంతో సైన్యం కూబింగ్ చేపట్టింది. బుధవారం ఎన్‌కౌంటర్ మొదలైంది. దీనిలో9 పారా ఎస్ఎఫ్‌కు చెందిన కెప్టెన్‌శుభం గుప్తా63, రాష్ట్రీయ రైఫిల్స్‌కు చెందిన కెప్టెన్ ఎంవీ. ప్రంజల్,హవాల్దార్ అబ్దుల్ మాజిద్, మరో ఇద్దరు సైనికులు మరణించారు. మరో మేజర్ ఈ ఎన్‌కౌంటర్‌లో గాయపడ్డారు. గతరెండేళ్లలో రాజౌరీ -పూంచ్ ప్రాంతంలోజరిగిన ఉగ్రదాడుల్లో జరిగిన కనీసం 30మంది సైనిక సిబ్బంది మరణించారు.



# నవ దంపతులు ఆత్మహత్య

## - గంగినేపల్లిలో విషాదం

**అనంతపురం, నవంబర్ 23 ప్రభాతవార్త బ్యూరో** శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం గంగినేపల్లిలో గురువారం విషాధం చోటు చేసుకుంది. యువ దంపతులు ఆత్మహత్య చేసుకోవడంతో ఆ గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. ఇరు కుటుంబాల పెద్దలు ఒప్పుకోకపోవడమే కారణమా..? ఇతర కారణాలు వల్లనా అన్నది అంతు పట్టడం లేదు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. రామగిరి మండలం గంగంపల్లిలో ప్రేమించి పెళ్లి చేసుకున్న రెండు నెలల్లోనే తోటలో నవ దంపతులు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. గంగవంపల్లి గ్రామానికి చెందిన దాదాపు (30) అనే యువకుడు జోత్స్న (26) అనే యువతి గత కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. పెద్దలు ఒప్పుకోక పోవడంతో రెండు నెలల క్రితం ఇంట్లో నుంచి పారిపోయి ప్రేమ వివాహం చేసుకున్నారు. గ్రామ పెద్దల సమక్షంలో ఇరువురి కుటుంబ సభ్యులు ఒప్పించి దాదా ఇంట్లోనే కాపురం ఉంటున్నారు. ఇంతలోనే ఏం జరిగిందో తెలియదు ఇద్దరూ కలిసి తోటకు వెళ్లొస్తామని అక్కడికి వెళ్లి ఒక చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.

# అభివృద్ధి పనులకు, రాజకీయాలకు ముడి పెట్టవద్దు

## ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

### - శానిటేషన్‌పై ఆగ్రహం వ్యక్తంచేసిన చైర్మన్ రాఘవేంద్ర -ఇరువురు శానిటరీ కార్యదర్శులపై సస్పెన్షన్ వేటు

**జగ్గయ్యపేట, నవంబర్ 23, ప్రభాతవార్త :** పురపాలక సంఘం పరిధిలో విశేషంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ప్రజల అవసరాలకు సంబంధించిన పనులు జరిగేప్పుడు రాజకీయాలకు అతీతంగా సహకరించాలేగాని పనులు



ఆపివేయించేందుకు రాజకీయం చేయటం పద్ధతి కాదని ప్రభుత్వవిప్, టిటిడి డైరెక్టర్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం వాడి, వేడిగా జరిగింది. అతిధిగా విచ్చేసిన ఎక్స్-అఫీషియో సభ్యులు ఉదయభాను మాట్లాడుతూ సమిష్టిగా పనిచేసినప్పుడే అభివృద్ధి వేగవంతం అవుతుందని అన్నారు. ఎవరు అడ్డు పడినా అభివృద్ధి పనులు మాత్రం ఆగవన్నారు. పట్టణ ఊరచెర్వును ఆధునీకరిస్తూ సుందర నందన వనంలా తీర్చిదిద్దుతున్నామని, ఇది సహించలేక కోర్టుకు వెళ్ళి పనులు ఆపుచేయటం అనేది సమంజసం కాదన్నారు. ఊరచెర్వులో నీటినిల్వ వెయ్యి ఎకరాలకు సరిపడా ఉన్నదని, ఆయకట్టులో సాగులోవున్నది కేవలం 300ల ఎకరాలు మాత్రమేనని, సాగునీటికి ఇబ్బందులు వస్తాయనే ప్రచారంలో నిజంలేదన్నారు. కమ్యూనిటీ డెవలప్ ఫండ్ ద్వారా చెరువు అభివృద్ధితోపాటు కొహెన్స్ ఫ్యాక్టరీ ద్వారా ప్రభుత్వవైద్యశాలలోని డయాలసిస్ కేంద్రాన్ని అప్‌గ్రేడ్ చేయించేందుకు అదనపు నిధులను కోరామన్నారు. అభివృద్ధికి ప్రతిపక్షాలు సహ కరించాల్సిన అవసరం ఉందన్నారు. కాగా మున్సిపల్ కౌన్సిల్ ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తొలుత ఉదయభాను, చైర్మన్ రాఘవేంద్ర కేక్‌కట్‌చేసి సభ్యులకు పంచిపెట్టారు. అధికారంలోవున్నప్పటికీ వార్డులో సమస్యలను సిబ్బంది చేత పరిష్కరించుకోవటంలో విఫలం అవుతున్నామని, అధికారులు, సిబ్బంది కూడా కౌన్సిలర్లను ఖాతరు చేయటంలేదని, సమస్యలు పరిష్కారం కావటంలేదని వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్ పందుల రోశయ్య విచారం వ్యక్తంచేశారు. కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవస్థలోని లోపాలను సవరించుకోకుంటే అధికారంలో వున్నా ఏకున్నా ఒక్కటేనన్నారు. మంచినీరు, దోమల నివారణ, పారిశుద్ధ్యం, వీధిలైట్లు, యడ్రకాల్వ ప్రక్షాళన పనులపై నిర్లక్ష్యం జరుగుతోందని ఆవేదన చెందారు. దీంతో చైర్మన్ రాఘవేంద్ర స్పందిస్తూ పట్టణంలోని ఏ వార్డులో శానిటేషన్ బాగుందో ఒక్కటి చెప్పగలరా అని ప్రశ్నించారు. ఎవరూ స్పందించకపోవటంతో కమిషనర్ మల్లేశ్వరరావును ఉద్దేశించి ఇది పరిస్థితి అని పెదవి విరిచారు. వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్ మాట్లాడుతూ మూడు ట్రాక్టర్లు ప్లాట్‌ఫామ్స్ చిల్లులు పడి దారిపొడవునా చెత్త పారవేస్తున్నాయని, వాటిని ఎందుకు మరమ్మతు చేయటంలేదని ప్రశ్నించారు. అలాగే సచివాలయాల్లో 15 మంది శానిటేషన్ సిబ్బంది ఉన్నారు, వారు ఏవిధంగా విధులు నిర్వర్తిస్తున్నారని నిగ్గదీశారు. మరో వైస్‌చైర్మన్ హాఫీజున్నీసా ఫిరోజ్ మాట్లాడుతూ ఊరకుక్కలను పడుగున్నారా లేదా, కుక్కల సమస్యతో తీవ్రంగా ఉందన్నారు.



# రాష్ట్రం బాగుండాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి

## టిడిపి కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, నవంబర్ 23, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌కు పూర్వవైభవం రావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, ఇప్పటికే కుప్పకూలిన వ్యవస్థలు మరింతగా ధ్వంసం కాకుండా కాపాడుకోడాన్కి చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపే పట్టణంలోని 18వ వార్డు మార్కండేశ్వరస్వామి దేవాలయ వీధిలో గురువారం జరిగిన భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొన్న రాజగోపాల్ ఇంటింటికి తిరిగి జగన్మోహనరెడ్డి ప్రజావ్యతిరేక విధానాల గురించి, చంద్రబాబు పరిపాలనాదక్షత గురించి అవగాహన కలిగిస్తూ ముందుకు సాగిపోయారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ అసమర్ధత కారణంగా ఐటి కంపెనీలు అన్నీ వెళ్ళిపోయాయని, ఆంధ్రా ప్రాంత ఐటి నిపుణులు అందరూ హైదరాబాద్, బెంగ్లూర్ వంటి నగరాలకు వెళ్ళి ఉద్యోగాలుచేసే పరిస్థితి వచ్చిందన్నారు. 2024లో తిరిగి టిడిపి అధికారంలోకి తీసుకురావటం ద్వారా మాత్రమే చంద్రబాబు మన రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకురాగలరన్నారు. నారా లోకేష్ ఈరాష్ట్ర యువతకు ఉజ్వల భవిష్యత్‌ను కల్పించగలరని ధీమా వ్యక్తంచేశారు. కాగా కార్యక్రమంలో టిడిపి నాయకులు మేకా వెంకటేశ్వర్లు, మైనేని రాధాకృష్ణ, సంగెపు బుజ్జిబాబు, ఇర్రి నరసింహారావు, గొట్టే నాగరాజు, గోంగూర నాగేశ్వరరావు, మారేపల్లి శౌరి, పున్నా ఉపేంద్ర, రచ్చ శ్రీనివాసరావు, పంతంగి రవి, పొట్టాబత్తిన గురునాథం, షేక్ షరీఫ్, చిలకా యలమందయ్య, షేక్ ఖాసిం, మొగిలి శ్రీనివాసరావు, ఎల్లోజి, సర్వేపల్లి శ్రీను, చెరుపల్లి నాగరాజు, ఓర్సు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# విశాఖ నుంచి వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 23 ప్రభాతవార్త** రైల్వే మంత్రిత్వ శాఖ ప్రఖ్యాత వాణిజ్య, వ్యాపార, పర్యాటక పట్టణాలైన విశాఖపట్నం, సికింద్రాబాద్, తిరుపతి, బెంగుళూరులకు ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 08579 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 06 నుంచి జనవరి 31వరకు ప్రతి బుధవారం సాయంత్రం 7:00 గంటలకు బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9:05 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08580 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్07 నుంచి ఫిబ్రవరి 01 వరకు ప్రతి గురువారం సాయంత్రం 7:40 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, మరుసటి రోజు ఉదయం 9:15 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్లకోట రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, మిర్యాలగూడ, నల్గొండ రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. విశాఖపట్నం నుంచి తిరుపతి వేళ్లే నెంబర్ 08583 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ డిసెంబర్ 04 నుంచి జనవరి 09 వరకు ప్రతి సోమవారం సాయంత్రం 07:00 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9:15 గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి విశాఖపట్నం వె ళ్లే నెంబర్ 08584 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ డిసెంబర్ 05 నుంచి జనవరి 30 వరకు ప్రతి మంగళవారం రాత్రి 9:55 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 10:15 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. ఈ రైలు మార్గంలో దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, తాడేపల్లి గూడెం, ఏలూరు, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు నెల్లూరు, గూడూరు, శ్రీకాళహస్తి, రేణిగుంట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి. విశాఖపట్నం నుంచి బెంగుళూరు వెళ్లే నెంబర్ 08543 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు డిసెంబర్ 03 నుంచి జనవరి 28 వరకు ప్రతి ఆదివారం మధ్యాహ్నం 3:55 గంటలకు విశాఖపట్నం నుంచి బయల్దేరి మరుసటి రోజు మధ్యాహ్నం 12:30 వరకు బెంగుళూరు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో బెంగుళూరు నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08544 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ డిసెంబర్ 04 ను ంచి జనవరి 29 వరకు బెంగుళూరు నుంచి ప్రతి సోమవారం మధ్యాహ్నం 3:50 గంటలకు బెంగుళూరు నుంచి బయల్దేరి మ రుసటి రోజు మధ్యాహ్నం 1:30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గ మధ్యంలో ఈ రైళ్లు దువ్వాడ, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయ వాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట్, కుప్పం, బంగారు పేట, క్రిష్ణరాజపురం రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# ఇంద్రకీలాద్రిలో భవానీ భక్తుల సందడి

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 23, ప్రభాతువార్త' :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన అమ్మలగన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ భవానీ మండల దీక్షలు గురువారం నుండి ప్రారంభమయ్యాయి. ఇంద్రకీలాద్రి కుంకుమద్దినట్లుగా ఎర్రని వస్త్రధారణ భవానీ భక్తులతో నిండిపోయింది. ఉదయం ఆలయ స్థానాచార్యులు విష్ణుభట్ల శివప్రసాద శర్మ, ప్రధానార్చకులు మరియు వైదిక కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ ఈవో కెఎస్ రామారావుచే ఆలయంలో అమ్మవారికి పూజలు నిర్వహించి, అమ్మవారి ఉత్సవ మూర్తిని పల్లకిలో 6వ అంతస్థులోని భవానీ దీక్షా మండపములో కొలువు దీర్చి, గణపతి పూజ, పుణ్యాహవాచనము, మండపారాధన, కలశస్థాపన చేసి అమ్మవారిని ఆవాహన చేయడం జరిగింది. అనంతరం దీక్షా పీఠంలో ఆలయ ఉప ప్రధానార్చకులు వై.నాగరాజు శాస్త్రి గురు భవానీ దీక్ష చేపట్టి భవానీదారులకు మాలధారణ చేసి మండల దీక్షాకార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ ధారణ కార్తీక శుద్ధ పౌర్ణమి 27వరకు కొనసాగనుంది.

అదే విధంగా అర్ధమండల దీక్షలు మార్గశిర శుద్ధ విదియ డిసెంబర్ 13 నుండి ప్రారంభమై 2024 జనవరి 3 నుండి మార్గశిర శుద్ధ షష్టి, 7వరకు శత చండీయాగం, గిరి ప్రదక్షిణలు దీక్షావిరమణలు కొనసాగుతాయి. డిసెంబర్ 26న మార్గశిర పూర్ణిమలో కలశ జ్యోతి ఉత్సవం సాయంత్రం 6.30గంటలకు శ్రీ శృంగేరి శారదా పీఠం పరిపాలిత శ్రీ శివరామకృష్ణ క్షేత్రం (రామకోటి) నుండి ప్రారంభమై కలశ జ్యోతులు దుర్గమ్మవారిని చేరుకుంటాయని, 2024 జనవరి 7న ఉదయం 10 గంటలకు భవానీ దీక్షలు పూర్ణాహుతితో సమాప్తమవుతాయని జనవరి 3 నుండి 7 వరకు ఆలయంలో ప్రత్యక్ష మరియు పరోక్ష ఆర్జిత సేవలు నిలుపుదల చేయబడతాయని ఆలయ ఈవో కెఎస్ రామారావు తెలిపారు.



**- మృత్తికా సహస్ర లింగార్చన :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల సన్నిధిలో ఇంద్రకీలాద్రిపై అర్చకస్వాములు లోకసంక్షేమార్థం సహస్ర లింగార్చన నిర్వహించారు. నమక చమకం, రుద్రం, అంగన్యాస కరన్యాసములతో ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116లు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవలో దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు.

**- ఆలయంలో ప్రముఖులు :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనార్థమై రాష్ట్ర కార్మిక మరియు ఉపాధి శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం, ఎండోమెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ కరికాల్ వలవెన్, ఎండోమెంట్ కమీషనర్ ఎస్ సత్యనారాయణ'లు రాగా వారిని ఆలయ ఈవో ఆలయ మర్యాదలతో స్వాగతించి, దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనం చేయగా, ప్రసాదము, అమ్మవారి చిత్రపటము అందచేశారు. అలాగే ఆలయంలో నిత్యము నిర్వహించే అన్నదాన పథకమునకు రూ.1లక్ష విరాళమును అందచేసిన హైదరాబాద్, దిల్‌షుక్‌నగర్, శ్రీకృష్ణనగర్‌కు చెందిన ఎండి కుమారి బంధువుల ద్వారా అందచేశారు. వారిని కూడా శ్రీ స్వామిఅమ్మవార్ల దర్శనానంతరం, వేదపండితులు ఆశీర్వచనం చేయగా ప్రసాదము, అమ్మవారి చిత్రపటము అందచేశారు.

# హుజూర్‌నగర్ గడ్డపై గులాబీ జెండా ఎగరాలి

**హుజూర్‌నగర్(గరిడేపల్లి) నవంబరు 23, ప్రభాతవార్త:** హుజూర్‌నగర్ గడ్డపై గులాబి జెండాను ఎగురవేయాలని శానంపూడి సైదిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటి శాఖా మాత్యులు కల్వకుంట్ల తారక రామారావు పిలుపునిచ్చారు. హుజూర్‌నగర్ లో గురువారం నిర్వహించిన రోడ్‌షోలు ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఆడ కెసిఆర్ ముఖ్యమంత్రి కావటం తథ్యం ఈడ ఎస్ఎస్ఆర్(శానంపూడిసైదిరెడ్డి) ఎమ్మెల్యే కావటం తథ్యం అని ఆయన పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాల కాలం పనిచేసిన ఎమ్మెల్యే శానంపూడి రెండు సంవత్సరాలు కరోనా సమయాన్ని కాటేసిందని, కేవలం రెండు సంవత్సరాల కాలంలో 4వేల కోట్ల అభివృద్ధి పనులు చేశారని వాటిలో కొన్ని పూర్తికాగా మరికొన్ని నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. రెండు సంవత్సరాల కాలంలోనే ఇంత అభివృద్ధి చేసిన శానంపూడి సైదిరెడ్డిని పూర్తిస్థాయి కాలంలో ఎమ్మెల్యే గా గెలిపిస్తే ఎంత అభివృద్ధి జరుగుతుందో ప్రజలు ఆలోచించాలని కోరారు. రెండు సార్లు ఎమ్మెల్యే గెలిచి ఒకసారి మంత్రిగా పనిచేసిన ఉత్తమ్ పది సంవత్సరాలలో చేయలేని అభివృద్ధిని కేవలం రెండు సంవత్సరాలలో చేశారని తెలిపారు. ఉత్తమ్ గతమని... భవిష్యత్ కావాలంటే సైదిరెడ్డిని గెలిపించాలని కోరారు. గడ్డం పెంచినంత మాత్రాన గబ్బర్‌సింగ్‌లు అవుతారా అని ఆయన ఎద్దేవా చేశారు. సైదిరెడ్డి యువకుడని ప్రతి విషయంలో దూసుకెళ్తున్న వ్యక్తి అని అలాంటి వ్యక్తి సైదిరెడ్డికావాలా....అవుట్‌డేటేడ్ వ్యక్తి అయిన ఉత్తమ్ కావాలో ఆలోచించాలని కోరారు. రాజస్థాన్ రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో ఒక కుటంబానికి ఒకే టికెట్ అని తీర్మానించిన కాంగ్రెస్ పార్టీ ఇక్కడ మాత్రం కుటుంబానికి రెండు మూడు టికెట్లు ఇచ్చి వారు పెట్టుకున్న నిబంధనలనే కాలరాసిన ఘనత కాంగ్రెస్‌పార్టీకే చెందుతుందన్నారు. పట్టణాలను మున్సిపాలిటీలుగా, తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. కరెంటు కావాలో కాంగ్రెస్ కావాలో ప్రజలు తేల్చుకోవాలన్నారు. ఆరు గ్యారెంటలని కాంగ్రెస్‌పార్టీ బిల్డప్ ఇస్తుందని, సొంతపార్టీ ఇచ్చిన డిక్లరేషన్‌ను తుంగలోతొక్కిన కాంగ్రెస్‌పార్టీ మాటలు నమ్మవద్దన్నారు. అభివృద్ధి సైదిరెడ్డి రూపంలో మీముందున్నాడని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కెసిఆర్ ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి అనే రెండు కళ్లలాగా పాలన అందించిందన్నారు. వర్షం వచ్చినా......కెటిఆర్ హుజూర్‌నగర్ చేరే సమయానికి వర్షం వచ్చింది. అయినా పెద్ద ఎత్తున వచ్చిన జనం వర్షంలోనే కెటిఆర్ రాక కోసం ఎదురు చూశారు. కెటిఆర్ కూడా వర్షంలోనే తన ప్రసంగాన్ని కొనసాగించారు. వచ్చిన జనాన్ని చూస్తే ఇది ఎన్నికల ర్యాలీ కాదని, విజయోత్సవ ర్యాలిగా ఉందన్నారు. 24 గంటలు కరెంటు, రైతుబంధు ఇచ్చిన కెసిఆర్ ఈసారి గెలిపిస్తే తెల్ల రేషన్ కార్డు ఉన్న మహిళలందరికి నెలకు 3వేల రూపాయలు అందించటం జరుగుతుందని, వృద్ధులకు పింఛను 5వేలకు పెంచుతునా న్నమని, గ్యాస్ సిలిండర్‌ను 4వందలకే ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపి బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, కాసోజు శంకరమ్మ, గట్టు శ్రీకాంత్‌రెడ్డి, జిన్నారెడ్డి శ్రీనివాసరెడ్డితో పాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 2022-23లో బిఆర్ఎస్‌కు రూ.683 కోట్ల విరాళాలు

## కేంద్ర ఎన్నికల సంఘానికి వివరాల అందజేత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 23:** బిఆర్ఎస్‌కు అందిన విరాళాల వివరాలను ఆ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించింది. 2022-23 ఏడాదిలో బిఆర్ఎస్‌కు మొత్తం 683 కోట్ల విరాళాలు అందాయి. ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా రూ. 529 కోట్లు,ఎలక్టోరల్ ట్రస్ట్ ఫండ్ ద్వారా రూ.90 కోట్ల విరాళాలు అందాయని పేర్కొన్నారు. మంత్రి గంగుల కమలాకర్ రూ.10కోట్లు, మంత్రి మల్లారెడ్డి రూ.4కోట్లు, గాయత్రీ గ్రానైట్స్ రూ.10కోట్లు, హన్స్ పవర్ కంపెనీ రూ.10 కోట్లు, రాజపుష్ప ప్రాపర్టీస్ రూ.10 కోట్లు అందించినట్లు బిఆర్ఎస్ వివరాలు తెలిపింది.

# టి 20 తొలి మ్యాచ్‌లో భారత్ ఘన విజయం

## 2 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియాను చిత్తు చేసిన సూర్య సేన

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త** 208 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్‌కు ఆటగాళ్లు ఒకింత తడబడినా, తదుపరి తేరుకుని ఆసిస్ తమ ముందుంచిన భారీ లక్ష్యాన్ని అవలీలగా ఛేదించింది. 2 వికెట్లు తేడాతో 20 ఓవర్లు, 214 పరుగులు చేసిన సూర్యకుమార్ సేన ఆస్ట్రేలియాపై ఘన విజయం సాధించారు. దీంతో ఐదు టీ 20 సిరీస్‌లో 1-0తో భారత్ ఆధిక్యంలో నిలిచింది. కొండంత లక్ష్య ఛేదనలో భారత్ బౌలర్లు ఆస్ట్రేలియా ఆటగాళ్లను ఉతికి ఆరేశారు. ?షాన్ కిషన్ 58 పరుగులతో హాఫ్ సెంచరీతో ఆసిస్ బౌలర్లపై విరుచుకు పడ్డాడు. ఆ వెంటనే ఆగా సంఘా ఓవర్లో ఔట్ అయ్యాడు. మరో ఎండ్‌లో సూర్యకుమార్ యాదవ్ చెలరేగడంతో 55 పరుగులతో హాఫ్ సెంచరీని చేసి, తదుపరి దాన్ని కూడా దాటాడు. సియాన్ అబాట్ ఓవర్లో భారీ సిక్సర్‌తో సూర్య ఫిఫ్టీ సాధించాడు. 25 పరుగులకే 2 వికెట్లు పడిన సమయంలో ఇషాన్‌తో సూర్య మోడో వికెట్‌కు 133 పరుగులు జోడించాడు.?షాన్ వెనుదిరగడంతో తిలక్ వర్మ 3 పరుగులతో క్రీజులోకి వచ్చాడు. 14 ఓబర్లకు 3 వికెట్ల నష్టంతో 133 పరుగులకు చేశారు. తొలుత కేవలం 3 ఓవర్లలోనే భారత్ ఓపెనర్లు ఇద్దరూ పెవిలియన్ చేరారు. భారీ షాట్లతో కనిపించిన యశస్వీ జైస్వాల్ 21 పరుగులతో స్మిత్‌కు సులువుగా క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అంతకు ముందు రుతురాజ్ గైక్వాడ్ ఒక్క పరుగు కూడా చేయకుండానే రనౌట్ అయ్యాడు. విశాఖపట్నంలో జరుగుతున్న తొలి టీ 20 టోర్నీలో మొదట బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 208 పరుగులు చేసింది. జోష్ ఇంగ్లీస్ 50 బంతుల్లో 110 పరుగులు, 11 ఫోర్లు, 8 సిక్సర్లుతో భారత్ యువ బౌలర్లపై విరుచుకుడ్డాడు. స్టివ్ స్మిత్ 52 పరుగులు చేసి హాఫ్ సెంచరీతో చెలరేగడంతో ఆసిస్ 20 ఓవర్లలో 3 వికెట్లు నష్టానికి 208 పరుగులు చేసింది. విశాఖపట్నం వైఎస్సార్ స్టేడియంలో గురువారం టీ20 సిరీస్ టోర్నమెంట్‌లో తొలి మ్యాచ్ భారత్, ఆస్ట్రేలియా మధ్య ప్రారంభమైంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాకు మాథ్యూ షార్ట్ 13 పరుగులుతో పాటు, స్మిత్ శుభారంభం ఇచ్చారు. కానీ యువ స్పిన్నర్ రవి బిష్ణోయ్ తన తొలి ఓవర్లలోనే షార్ట్‌ను బౌల్డ్ చేశాడు. దాంతో మొదటి వికెట్‌కు 31 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కానీ ఆ తర్వాత బిష్ణోయ్‌ను లక్ష్యంగా చేసి ఇంగ్లీస్ అతడు వేసిన 12వ ఓవర్లో సిక్సర్‌తో హాఫ్ సెంచరీ సాధించాడు. తొలి ఓవర్ నుండి దంచుడే పనిగా పెట్టుకున్న కంగారూ ఆటగాళ్లు 19వ ఓవర్ దాకా అదే జోరు కొనసాగించారు. చివర్లో టిమ్ డేవిడ్ 19 పరుగులు చేసి నాటౌట్‌తో ధనాధన్‌గా ఆడి జట్టు స్కోర్‌ను 200 పరుగులు దాటించాడు.

అలాగే ప్రసిధ్, అక్షర్ పటేల్ బౌలింగ్‌ను నియంత్రిస్తూ సెంచరీ చేశాడు. టీ20లో అతడికి ఇదే మొదటి సెంచరీ కావడం విశేషం. చివరకు ప్రసిధ్ ఓవర్లో ఇంగ్లీష్ భారీ షాట్ ఆడోబోయి యశస్వీ చేతికి చిక్కాడు. అక్కడితే స్కోర్ కాసింత నెమ్మదించింది. భారత్ బౌలర్లలో ముఖేష్ కుమార్ వికెట్ తీయకున్నా తక్కువ పరుగులు ఇచ్చారు. ?ఇలా భారత్ ఫీల్డర్ల వైఫల్యం కూడా ఆసిస్ పరుగుల ప్రవాహానికి తోడైంది.

# జహీరాబాద్‌కు'సంగమేశ్వర' నీరు

**జహీరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మళ్లీ పటేల్, పట్వారి వ్యవస్థ వస్తుందని, ధరణిని తీసేస్తే రైతు బంధు బంద్ అవుతదని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా నియోజకవర్గ కేంద్రమైన జహీరాబాద్‌లో గురువారం ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కేసిఆర్ మాట్లాడుతూ 50 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పర్చడంలో పూర్తిగా విఫలం అయిందన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాకే దశాబ్ద కాలంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు జరిగినట్లు గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు కొరకు 15 సంవత్సరాల పాటు పోరాటం చేశామని, పోరాట ఫలితంగానే కాంగ్రెస్ నాయకత్వం దిగివచ్చి తెలంగాణ 2004లో ఏర్పాటుకు హామి చేసిందని, తాను అమరదీక్షకు దిగడంతో 2009లో తెలంగాణ ఏర్పాటుకు ప్రకటన చేసిందన్నారు. 2009లో తెలంగాణ ఏర్పాటు కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంటే తమను మోసం చేసిందని విచారం వ్యక్తం చేశారు.

# షాద్‌నగర్‌లో ఘనంగా సిఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం

## ● హాజరైన సినీనటి అనసూయ భరద్వాజ్, పట్టణ ప్రముఖులు

**షాద్‌నగర్, నవంబరు 23, ప్రభాతవార్త :** వస్త్ర రంగంలో రాణిస్తు అన్ని రకాల కస్టమర్లకు అందుబాటులో ఉండేవిధంగా షాద్‌నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సీఎంఆర్ షాపింగ్‌మాల్‌ను గురువారం అంగరంగ వైభవంగా ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సినీనటి అనసూయ భరద్వాజ్, టీడీపీ తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, మాజీఎమ్మెల్యే బక్కని నర్సింహులు, పట్టణ పురప్రముఖులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు రిబ్బెన్ కట్ చేసి లాంఛనంగా షాపింగ్ మాల్‌ను ప్రారంభించారు.

అనంతరం సినీనటి, యాంకర్ అనసూయ జ్యోతిప్రజ్వళన చేశారు. అనంతరం షాప్‌లో ఉన్న పట్టుచీరలను, విభిన్న రకాల దుస్తులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... సీఎంఆర్ షాపింగ్ మాల్ ఎంతో నాణ్యతతో కూడిన దుస్తులను అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దారని, షాద్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఈ నూతన బ్రాంచ్‌ను ప్రారంభించడానికి ఇక్కడి రావడం చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు.

మొతంగా 27 బ్రాంచీలను దిగ్విజయంగా నడుపుతున్న నేడు షాద్‌నగర్ ప్రాంత ప్రజలకు సహితం తమ సేవలు అందించ దానికి నూతన బ్రాంచీనీ ప్రారంభించడం చాలా అభినందనీయమని అన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు మాట్లాడుతూ... పట్టణంలో సీఎంఆర్ షాపింగ్ మాల్‌ను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఎంతో అనుకూలంగా ఉంటుందని అన్నారు. ఇకపై హైదరాబాద్ వంటి మహానగరాలకు ఇక్కడి ప్రజలు వెళ్లకుండా ఇక్కడే అన్ని రకాల దుస్తులు లభించేలా ఏర్పాటు చేశారని నిర్వాహకులను ఆయన అభినందించారు.



అనంతరం సినీనటి అనసూయకు మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు తిరుపతి దేవస్థానం లడ్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పుర ప్రముఖులు, ప్రముఖ వ్యాపరవేత్త పాతూరి వెంకట్‌రావు, టీడీపీ సీనియర్ నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, అన్మారి వెంకటయ్య, సురేందర్‌రెడ్డి, బ ?వన యాజమని పలబట్ల బాల్‌రాజ్, కౌన్సిలర్ వెంకట్‌రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకకు పట్టం కట్టండి

## బిఆర్ఎస్ పాలనను పాతరేద్దాం
## నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్



బిజెపి రోడ్‌షోలో మాట్లాడుతున్న ధర్మపురి అరవింద్

**దుబ్బాక, నవంబరు 22, ప్రభాతవార్త:** ప్రశ్నించే గొంతుకకు ప్రజలు పట్టం కట్టాలని, దోరల పాలనలను పారదోలాలని నిజామబాద్ ఎంపి దర్మపురి అరవింద్ అన్నారు. గురువారం దుబ్బాక నియోజకవర్గంలో దౌల్తాబాద్ మండల కేంద్రంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి రఘునంధన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షోలో నిజామబాద్ ఎంపి దర్మపురి అరవింద్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో సిఎం కేసిఆర్ పాలన కుటుంబ పాలన అయ్యిందే తప్ప ఏ మంత్రికి, ఎమ్మెల్యేకు కూడా ప్రధాన్యత లేదన్నారు. తెలంగాణలో దోరల పాలన అంతమొందించి బిజెపి పార్టీకి పట్టం కట్టాలన్నారు. ప్రశ్నించే గొంతుక రఘునంధన్‌రావు అని దుబ్బాక గడ్డపై మరో సారి ప్రశ్నించే గొంతుకకు పట్టం గట్టాలన్నారు. అభివృద్ది అంటే కేసిఆర్ కుటంబం మాత్రమే అభివృద్ది చెందిందని తెలంగాణ ప్రాంతం, ప్రజలు ఏ మాత్రం అభివృద్ది చెందలేదన్నారు. కేంద్రం నిధులతోనే రాష్ట్రంలో డంఫ్ షెడ్‌లు, సిసి రోడ్లు, వీధిదీపాలు ఇలా అనేక అభివృద్ధి పనుల్లో కేంద్రం వాట ఉందన్నారు. లక్షల కోట్ల పేదల పైసలు ప్రాజేక్ట్‌ల పేరుతో దోచుకున్నారన్నారు. తెలంగాణలో కల్వకుంట కుటంబం దొచుకుంది అంత కక్కిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపిని గెలిపించి మోడీ ప్రభుత్వాని బలపర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలు నమ్మితే మోసపోతారు

## ● హిమాచల్‌ప్రదేశ్ మాజీ సిఎం జైరాంఠాకూర్

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** కాంగ్రెస్ హామీలను నమ్మితే మోసంపోతారని హిమాచల్ ప్రదేశ్ మాజీ సిఎం జైరాం ఠాకూర్ అన్నారు. గురువారం సోమాజిగూడ మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ నేతలు ఇచ్చిన అమలుకు నోచుకోని హామీల వీడియోలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్‌పార్టీ 10 గ్యారంటీలను ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ అబద్ధపు గ్యారెంటీలను మీ ముందు ఉంచేందుకు వచ్చానని వెల్లడించారు. అధికారంలోకి వచ్చి యేడాది అయిన ఇప్పటి వరకు ఒక్క గ్యారెంటీ కూడా అమలు చేయలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ నేతలు, హిమాచల్‌ప్రదేశ్‌లో ఇచ్చిన మామీలు అమలు చేశామని, అసత్యప్రచారాలు చేస్తున్నారన్నారు. 18 సంవత్సరాలు దాటిని మహిళలకు ప్రతినెల రూ.1500 ఇస్తామని చెప్పారని, కానీ ఇప్పటి వరకు ఒక్క మహిళలకు ఇవ్వలేదన్నారు ఉచిత కరెంటు ఇస్తామని చెప్పి విద్యుత్ చార్జీలు పెంచిందన్నారు. హిమాచల్ ప్రదేశ్‌లో ఆవుపేడ కిలో రెండు రూపాయలకు కొంటామని హామి ఇచ్చిందన్నారు. ఉద్యోగులకు ఓపిఎస్‌పై మొదటి కేబినెట్‌లోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పిందన్నారు. కానీ ఇప్పటి వరకు అమలు చేయలేదన్నారు. కాంగ్రెస్ హామిలు నమ్మితే మోసపోతారన్నారు. తెలంగాణలో కుటుంబ పాలన నడుస్తోందని, అంతటా అవినీతే కనిపిస్తోందన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం పోవాలని, అవినీతి నేతలకు శిక్ష పడాలన్నారు.

# నీట్ యుజి పరీక్షల్లో అర్హత ప్రమాణాల సవరణ

## ఎన్ఎంసి స్పష్టీకరణ

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ మెడికల్ కోర్సుల్లో చేరడం కోసం జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ ఎంట్రన్స్ టెస్ట్(నీట్) పరీక్ష అర్హత ప్రమాణాల్లో నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎంసీ) మార్పులు చేసింది. గుర్తింపు పొందిన బోర్డుల నుంచి ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ లేదా బయో టెక్నాలజీతోపాటు అదనపు సబ్జెక్టుగా ఇంగ్లీష్‌తో 12వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు నీట్-యుజి పరీక్షకు అర్హులవుతారని ఎన్ఎంసి జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. గతలో దరఖా స్తులు తిరస్కరణకు గురైన విద్యార్థులకు సైతం ఈ నిర్ణయం వర్తిస్తుందని స్పష్టం చేసింది. అభ్యర్థులు 11, 12 తరగతుల్లో రెండేళ్ల కచ్చితంగా ఇంగ్లీష్‌తోపాటు పైసబ్జెక్టులను క్రమం తప్పకుండా అధ్యయనం చేసి ఉం డాలని ఎన్ఎంసికి చెందిన అండర్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ బోర్డు నోటీసులో పేర్కొంది.

**నీట్‌లో సిలబస్ తగ్గింపు**

నీట్-యుజిలో పాఠ్యాంశాలను తగ్గిస్తున్నట్టు జాతీయ పరీక్ష మండలి (ఎన్‌టిఎ) వెల్లడించింది. సిబిఎస్ఇ పాఠ్యాంశాల్లో జరిగిన మార్పులకు అనుగుణంగా నీట్-యుజిలోనూ సిలబస్‌ను హేతుబద్ధీకరించినట్టు తెలిసింది. వచ్చే యేడాది మే 5న నిర్వహించే పరీక్షలోనూ ఈ విధానాన్ని అమలుచేస్తున్నట్టు ప్రకటించింది. నవీకరించిన పాఠ్యాంశాల కోసం నీట్ వెబ్ సైట్‌ను చూడాలని విద్యార్థులు, విద్యా సంస్థలను ఎన్‌టిఎ కోరింది.

# కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర టూవీలర్ మెకానిక్స్ మద్దతు

## అధికారంలోకి రాగానే సమస్యలు పరిష్కరిస్తాం: మాణిక్‌రావుఠాక్రే

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అధికారంలోకి రాగానే టూవీలర్ మెకానిక్‌ల సమస్యలు పరిష్కరిస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే అన్నారు. గురువారం ఇందిరాభవన్‌లో ఎఐసిసి ఇన్‌చార్జి మాణిక్ రావ్‌ఠాక్రే, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్, ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర టూవీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ సమా వేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్య క్షుడు తోడేటి బాబు మాట్లాడుతూ కాం గ్రెస్‌కు మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మెకానిక్‌లకు సొంత ఇంటి కోసం భూమిని మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు స్వామి మాట్లాడుతూ మెకానిక్‌లకు పదివేల పింఛన్ నెలకు ఇవ్వాలని కోరారు. 85వేల మంది గ్యారేంజి ఓనర్లు, రెండున్నరలక్షల మంది మెకానిక్‌లు మొత్తంగా మూడున్నర లక్షల మంది వున్నామని తెలిపారు.

# కొండపాకలో అష్టాదశ శక్తిపీఠ ఆలయం

## ● రేపటి నుంచి మూడురోజుల యంత్ర ప్రతిష్ఠ: డా. కెవి రమణాచారి

**హైదరాబాద్ (నాంపల్లి), నవంబరు 23, ప్రభాతవార్త :** భారతదేశంలోనే తొలి గొప్ప మహిమాన్విత శక్తిపీఠ క్షేత్రం త్రయాహ్నిక దీక్షతో తెలంగాణ రాష్ట్రం సిద్ధిపేట జిల్లా కొండపాక గ్రామం వందెకరాల ఆనంద నిలయం ప్రాంగణంలోని 5 ఎకరాల స్థలంలో అష్టాదశ శక్తిపీఠసహిత రామ లింగేశ్వరస్వామి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 5.50కోట్లతో నూతనంగా నిర్మించిన అష్టాదశ శక్తిపీఠ సహిత ఉమా రామలింగేశ్వరస్వామి శివాలయంలో ఈ నెల 25, 26వ తేదీల్లో వివిధ శాస్త్రోక్త పూజలు, హోమాల నిర్వహణాంతరం 27 కార్తీకమాస పౌర్ణమి సోమవారం ఉదయం 5.11గంటలకు శ్రీపుష్పగిరి పీఠాధీశులు జగద్గురువులు అభినవోద్దండ విద్యాశంకరభారతీస్వామి, గురుమదనానంద సరస్వతి పీఠాధీశ్వరులు మాధవానంద సరస్వతీస్వామివార్ల కరకమలాల మీదుగా స్వామివార్ల, అమ్మవార్ల యంత్ర, విగ్రహ, ప్రాణ, శిఖర ప్రతిష్ఠలు, కళాన్యాసములు, షోడశతత్వ న్యాసములు, పూర్ణాహుతి, కుంభాభిషేకములు, స్వామివార్ల అనుగ్రహ ఆశీర్వచనములు, మహదాశీర్వచనములు తదితర కార్యక్రమాలు నిర్వహించబడతాయని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి మీడియా తెలిపారు.

ఈ ఆలయంలో అష్టాదశ శక్తిపీఠాలు శాంకరీదేవి, కామాక్షీదేవి, శృంఖలాదేవి, చా ముండేశ్వరిదేవి, జోగులాంబాదేవి, భ్రమరాంబి కాదేవి, మహాలక్ష్మిదేవి, ఏకవీరాదేవి, మహాకాళీ దేవి, పురుహూతికాదేవి, గిరిజాదేవి, మాణి క్యాంబా దేవి, కామరూపీదేవి, మాధవేశ్వరీదేవి, వైష్ణవీదేవి, మంగళగౌరీదేవి, విశాలాక్షీదేవి, సరస్వతీదేవి, ఉమా రామలింగేశ్వరస్వామి, పార్వతీదేవి, సుబ్రహ్మణ్యస్వామి, గణపతి స్వామివార్ల మొత్తం 22 విగ్రహాలను ప్రతిష్ఠించడం జరుగుతుందని, దీనివల్ల ఒకేచోట శక్తి కేంద్రీకృతమవుతుందని, భక్తులంతా ఈ క్షేత్రాలన్నింటినీ ఒకేచోట దర్శించుకొనే అవకాశం కలుగుతుందని రమణాచారి వివరించారు. గట్టు రాంరాజేశం గుప్త సత్సంకల్పం, కోటిన్నర ప్రథమ విరాళంతోపాటు 23మంది ఫౌండర్ ట్రస్టీలు ఒక్కొక్కరు 9లక్షలు, 25మంది ట్రస్టీ సభ్యులు ఒక్కొక్కరు 3లక్షల చొప్పున విరాళాలు, వివిధ ప్రాంతాలకు చెందిన మరికొంతమంది దాతల విరాళాలతో 5.50కోట్లను సమకూర్చుకోవడం జరిగిందని పేర్కొన్నారు. వందెకరాల ఆనందనిలయం ప్రాంగణంలో ఒక వృద్ధాశ్రమం, బాలసదనం, కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, నారాయణవనం, గోశాల, సత్యసాయి ట్రస్ట్ బాలికల జూనియర్ కాలేజీ, చిన్నారుల హృద్రోగ సత్యసాయి వైద్యాలయం నడుపబడుతున్నాయని వివరిస్తూ ఉమారామలింగేశ్వరస్వామి క్షేత్ర ప్రారంభోత్సవ పవిత్ర పుణ్యకార్యక్రమంలో అధికసంఖ్యలో భక్తులెల్లరూ ఉచితంగా పాల్గొని స్వామివార్ల, అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని ఆలయ ట్రస్టీలు, డా. కె.వి.రమణాచారి కోరారు.



అష్టాదశ శక్తిపీఠ సహిత ఉమారామలింగేశ్వరస్వామి దేవాలయం

# ఎన్నికల ప్రచారంలో అపశ్రుతి

## గుండెపోటుతో కార్యకర్త మృతి

**అశ్వారావుపేట రూరల్/ప్రభాతవార్త:** అశ్వారావుపేట బిఆర్ఎస్ అభ్యర్థి, ఎంఎల్ఎ మెచ్చా నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారంలో బుధవారం రాత్రి పెనువిషాదం చోటు చేసుకుంది. రాత్రి 10 గంటల సమయంలో అశ్వారావుపేట మండలం లోనిమల్లాయ గూ డెంలో ప్రచారం ఉధృతంగా ఉండగా, ఇందులో ప్రచారరథం మీద ఉత్సాహంగా పాల్గొన్న స్థానిక నాయకుడు గన్నె రమేష్(47) గుండెపోటు కారణంగా అక్కడికక్కడే కుప్పకూలి మరణించడంతో పార్టీ శ్రేణుల్లో ఆందోళన నెల కొన్నది. ఈయన మల్లాయగూడెం గ్రామశాఖ బిఆర్ఎస్ అధ్యక్షుడు. రమేష్ మరణానికి మెచ్చా నాగేశ్వరరావు దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి, బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పారు.



రమేష్ (ఫైల్)



గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి పుష్పలీల

# పాతబస్తీ అభివృద్ధి చేయని బిఆర్ఎస్

## మాజీ మంత్రి పుష్పలీల

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త :** హైదారాబాద్ పూర్తిగా వెనుకబడటానికి బిఆర్ఎస్ ఎంఐఎం కారణమని మాజీ మంత్రి పుష్పలీల ఆరోపించారు.

గాంధీభవన్‌లో మీడియాతో గురువారం మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను కెసిఆర్ తాగుబోతులుగా తయారు చేస్తున్నారని విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వం పేదల వ్యతిరేక ప్రభుత్వం 18లక్షల రేషన్‌కార్డులను రద్దుచేసింది.

ఒక్క రేషన్ కార్డు కొత్తది ఇవ్వలేదు. 14లక్షల మందికి కరోనా సోకితే రాష్ట్రప్రభుత్వ ఆదుకోలేదు. ప్రభుత్వ పాఠశాలలు మూసివేసి ప్రైవేటు పాఠశాలలు మూసివేసి ప్రైవేటు పాఠశాలలను మూసి వేశారు. ఆరోగ్యశ్రీ అమలు చేయక పేదలకు తీవ్ర అన్యాయం చేశారు.

# సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తున్నారా?

## విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలపై నివేదిక సమర్పించండి
## ప్రభుత్వాన్ని ఆదేశించిన హైకోర్టు, విచారణ 4 వారాలు వాయిదా

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త :** విద్యా సంస్థల్లో సుప్రీంకోర్టు ఉత్తర్వులు, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డిఎంఎ) భద్రతా మార్గదర్శకాలను ఎంత వరకు పాటిస్తున్నారో సమగ్ర నివేదిక సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను 4 వారాలు వాయిదా వేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ జూకంటి తో కూడిన ధర్మాసనం గురువారం ఉత్తర్వులు జారి చేసింది. రాష్ట్రంలో ఉన్న 3700 పాఠశాలలు , కళాశాలల్లో సుప్రీంకోర్టు, ఎన్‌డిఎంఎ సిఫార్సులను అమలు చేయటం లేదని, అరకొర, సౌకర్యాలతో విద్యాసంస్థలు నడుపుతున్నారని, నిబంధనల మేరకు నడిపించే విధంగా ప్రభుత్వాన్ని ఆదేశించాలని అభ్యర్థిస్తూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్)ను ధర్మాసనం విచారించింది. పిటిషనర్ల తరపున న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. విద్యా సంస్థల్లో 33 లక్షలకు పైగా విద్యార్థులు చదువుకుంటున్నారని, వారికి మౌళిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని ధర్మాసనానికి నివేదించారు. విపత్తు నిర్వహణ సంస్థ మార్గదర్శకాలు, 2009, 2017లో సర్వోన్నత న్యాయస్థానం జారీ చేసిన ఉత్పర్వు లను ప్రభుత్వం పాటించడం లేదని విన్నవిం చారు. వాదనలు విన్న ధర్మాసనం సమగ్ర నివేదిక కోరుతూ ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.

# పేద విద్యార్థులకు ఎస్‌బిఐ స్కాలర్‌షిప్‌లు

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త :** ప్రతిభావంతులైన పేదవిద్యార్థులను ప్రోత్స హిచే నిమిత్తం స్కాలర్‌షిప్‌లు ఇచ్చేందుకు ప్రభు త్వ రంగంలోని అతి పెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ముందుకొచ్చింది. ఎస్‌బిఐఎఫ్ ఆశా స్కాలర్‌షిప్ పేరుతో తన ఫౌండేషన్ ద్వారా ఏడాదికి రూ. 10 వేలను అందించాలని నిర్ణయించింది. ప్రధానంగా 6వ తరతి నుండి 12వ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్‌లను మంజూరు చేయనుంది. దేశ వ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు దీన్ని అమలు చేయనుంది. ఇందుకు ఈ నెల 30 లోపుగా ఎస్‌బిఐ ఫౌండేషన్ వెబ్‌సెట్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపింది. ఇందుకు గత విద్యా సంవత్సరంలో కనీసం 75 శాతం మార్కులు సాధించాల్సి ఉంటుంది. అలాగే సంబంధిత విద్యార్థి కుటుంబ ఆదాయం ఏడాదికి రూ. 3 లక్షలు మించకూడదని ఎస్‌బిఐ స్పష్టం చేసింది.

# నేటి నుంచి ఎంఇడి, ఎంపిఇడి కౌన్సెలింగ్‌కు వెబ్‌ఆప్షన్లు

## 26న సీట్ల కేటాయింపు, కాలేజీల్లో చేరడానికి 28 వరకు అవకాశం

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ యూనివర్సిటీల్లోని పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ పీజీఎంట్రన్స్ టెస్ట్(సీపీజీఈటీ)-2023కు సంబంధించి ఎంఈడీ, ఎంపీఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం కౌన్సెలింగ్‌కు దరఖాస్తుల ప్రక్రియ ముగిసింది. దరఖాస్తు ప్రక్రియ ముగిసిన నేపథ్యంలో నేటి(శుక్రవారం), శనివారం రెండు రోజుల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. ఈ నెల 25న వెబ్ ఆప్షన్లకు ఎడిట్ సౌకర్యం కల్పించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి ఈ నెల 26న సీట్ల కేటాయింపు చేపడతారు. సీటు పొందిన వారు ఈ నెల 28 వరకు కాలేజీల్లో చేరడానికి అవకాశం కల్పించారు.

# ముగిసిన లాసెట్ కౌన్సెలింగ్ దరఖాస్తు ప్రక్రియ

## నేడు అర్హత కలిగిన వారి లిస్టు ప్రకటన
## 25 నుంచి 27 వరకు వెబ్‌ఆప్షన్లు,
## 30న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని లా కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన లాసెట్-2023, పీజీ లాసెట్-2023కి సంబంధించిన కౌన్సెలింగ్ దరఖాస్తుల ప్రక్రియ ముగిసింది. ఈ నెల 11న నోటిఫికేషన్ జారీ చేయగా.. ముందుగా 21 వరకు దరఖాస్తులు అప్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించగా.. అదికాస్త 23 వరకు పొడిగించారు. ఆ గడువు కూడా గురువారంతో ముగిసింది. దరఖాస్తు గడువు ముగియడంతో నేడు(శుక్రవారం) అర్హత కలిగిన వారి లిస్టును ప్రకటించనున్నారు. అర్హత కలిగిన వారికి ఈ నెల 25 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. 27న వెబ్ ఆప్షన్ల ఎడిట్ సౌకర్యం కల్పించారు. 30న సీట్ల కేటాయింపు చేస్తారు. సీటు పొందిన వారు డిసెంబర్ 1 నుంచి నుంచి 6 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. డిసెంబర్ 4 నుంచి క్లాసులు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో మూడు సంవత్సరాల లా కోర్సులో 22 కాలేజీల్లో 4790 సీట్లు.. 5 సంవత్సరాల కోర్సులో 19 కాలేజీల్లో 2280 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక పీజీ లాసెట్‌లో రాష్ట్రంలో 17 కాలేజీల్లో 930 సీట్లు అందబాటులో ఉన్నాయి. 3 సంవత్సరాల లా కోర్సుతోపాటు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సులో చేరడం కోసం లాసెట్-2023ని.. పీజీ లా కోర్సుల్లో చేరడానికి పీజీ లాసెట్-2023 పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే.



సాల్మన్‌రాజ్‌ను సత్కరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే

# రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

## పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే

**హైదరాబాద్ (చిక్కడపల్లి), నవంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రే ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ క్రిస్టియన్ కమ్యూనిటీ డిక్లరేషన్ ఫర్ పొలిటికల్ పార్టీస్ సంయుక్త ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోనె సాల్మన్‌రాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించారు. ఆరునూరైనా నూరు ఆరైనా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, దీనికి తెలంగాణ ప్రజలే సాక్షమని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసి యేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్షుడు బిషప్ కె.తిమోతి, పి.మెన్నో జోయెల్, కోశాధికారి ఎం.పురుషోత్తమ్, జయ కుమార్ జాచియోస్, సహాయ కార్యదర్శి బెన్నినాయ్ రిచర్డ్, కార్యవర్గసభ్యులు ప్రమోద్ విల్సన్, ఆర్.కిషోర్, డి.జయపాల్, సి.హేమ లత, ఎం.షాలిని, రేఖల భద్రాద్రి, జి.సుకుమార్ ఆరూన్, విశాల్ తదితరులు పాల్గొన్నారు. గతంలో జరిగిన శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 28 నియోజకవర్గాల్లో చాలా స్వల్ప తేడాతో ఓడిపోవడం జరిగిందని, ఈ దఫా అటువంటి పరిస్థితులు లేకుండా నూటికి నూరు శాతం కాంగ్రెస్ పార్టీకే అసోసియేషన్ మద్దతు ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ తమకు అనుకూలంగా ఉంటే, మేమంతా మీవెంటే అని అన్నారు.

# అన్నివర్గాల అభివృద్ధే సిఎం కెసిఆర్ ధ్యేయం




ముస్లిం ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న హోంమంత్రి మహమూద్‌అలీ

## హుస్నాబాద్‌లో రెండు కోట్లతో ముస్లిం షాదీఖానా
## హోంమంత్రి మహమూద్ అలీ

**హుస్నాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి కెసిఆర్ ధ్యేయం అని హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. గురువారం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముస్లిం ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజల అభివృద్ధి కోసం కృషి చేయడంతోపాటు ముస్లిం, మైనార్టీలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో మైనార్టీలకు ప్రత్యేక బడ్జెట్, మైనారిటీ గురుకులాలు, మైనారిటీ విద్యార్థుల కొరకు ఓవర్‌సిస్ పథకం, పేదింటి ఆడబిడ్డల వివాహాలకు షాదీముఖారక్ వంటి పథకాలు ప్రవేశపెట్టిన విషయాలను గుర్తుచేశారు. కెసిఆర్ పథకాల వల్ల అన్నివర్గాల ప్రజలు ఆనందంలో ఉన్నారన్నారు. సతీష్‌కుమార్‌ను మరోసారి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. ఇక ఈ హుస్నాబాద్ ప్రాంతంలో ఎమ్మెల్యే సతీష్‌కుమార్ మైనార్టీలకు షాదీఖానా నిర్మాణం కొరకు రూ 2కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇక ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో ఎమ్మెల్యే తండ్రి కెప్టెన్ లక్ష్మికాంతరావుతోపాటు సతీష్‌కుమార్ ఉద్యమానికి ప్రాణం పోసారన్నారు. సమ్మేళనంలో ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్‌తో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న, వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎండి అయూబ్,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు వాహబ్ అన్వర్, ఇంతియాజ్‌తోపాటు ముస్లిం మైనారిటీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మెగా 156 రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్

మెగాస్టార్ చిరంజీవి మెగా ఫాంటసీ అడ్వెంచర్ మెగా 156 ..ధసరాకు గ్రాండ్‌గా లాంచ్ అవ్వటంతోపాటు రికార్డింగ్ సెషన్స్ కూడా ప్రారంభమయ్యాయి... బింబిసారా ఫేం వశిష్ట దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ రూపొందిస్తోంది.. రెగ్యులర్ షూటింగ్



గురవారం ప్రారంభమైంది... క్లాప్‌బోర్డును దర్శకుడు మారుతి డిజైన్ చేశారు.. ఇది సీన్ నెంబర్ 9ని టీం చిత్రీకరిస్తుందని సూచిస్తోంది.. బ్యాగ్రౌండ్‌లో దట్టమైన అడవిని గమనించవచ్చు... మొదటి షెడ్యూల్‌లో మెగాస్టార్ చిరంజీవి కూడ టీంతో జాయిన్ అవుతారు..విక్రమ్, వంశీ, ప్రమోద్ అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు... సాయిమాధవ్ బుర్రా డైలాగులు అందించారు.

**ఫుల్ మాస్ మీడియా ప్రొడక్షన్స్ పతాకంపై ప్రొడక్షన్ నెం1గా రూపొందిన చిత్రం సౌండ్ పార్టీ. వీజే సన్నీ, హ్రితిక శ్రీనివాస్ జంటగా నటించారు.. జయశంకర్ సమర్పణలో సంజయ్ శేరి దర్శకత్వం వహించారు.. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్, సాంగ్స్ అంచనాలను పెంచేశాయి. ఈచిత్రం ఈనెల 24న విడుదల అవుతోంది. ఈనేపథ్యంలో దర్శకుడు సంజయ్ శేరి మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే..**

## 2గంటల పాటు నాన్‌స్టాప్ కామెడీ

మాది కామారెడ్డి, చిన్నప్పటి నుంచిసినిమాలు చూస్తూ పెరిగాను. రైటింగ్‌పై ఇంట్రెస్ట్ పెరిగింది. పూరి జగన్నాద్ గారిని ఇన్‌స్పైర్‌గా తీసుకుని, డైరెక్టర్ అవ్వాలనుకున్నా.. మారుతి, సంపత్ నంది గార్ల వద్ద డిపార్ట్‌మెంట్‌లో పనిచేశా.. కామెడీ ఎంటర్‌టైనర్లు అంటే నాకు ఇష్టం.. అలాగే మా నిర్మాతలకు కూడా కామెడీ ఎంటర్‌టైనర్‌లు చేయటమే ఇష్టం. ఇంతకుమందు చాలా కథలు విన్నా.. ఈ కథను బాగా ఎంజాయ్ చేశారు.. జయశంకర్‌గారి ద్వారా నేను వారికి ఈ కథ విన్పించా.. అలా ఈ ప్రాజెక్టు స్టార్ట్ అయ్యింది.. ఇన్నోసెంట్‌గా ఉండే ఫాదర్ అండ్ సన్ రిలేషన్స్‌పై జరిగే కథ ఇది... ఈ పాత్రలకి సన్నీ,



శివన్నారాయణ కరెక్ట్‌గా సూట య్యారు. నా రియల్ లైఫ్ ఇన్సిడెంట్స్ నుంచే ఈ కథను రాశాను.. దర్శకుడిగా నాకు ఇది తొలి సినిమా అయినా.. సీనియర్ నటీనటులు ఉండటంతో వారంతా నాకు చాలా బాగా కోఆపరేట్ చేశారు.. హ్రితిక శ్రీనివాస్‌ను సెలక్ట్ చేసిన తర్వాతమే ఆమె సీనియర్ నటి ఆమని గారి మేనకోడలు అని తెలిసింది.. ప్రేక్షకులు రెండు గంటలపాటు క్లీన్ కామెడీని ఎంజాయ్ చేస్తారు. జయశంకర్‌గారు నేను ఇద్దరం ఒకేసారి ఇండస్ట్రీకి వచ్చాం... నన్ను దర్శకుడిగా చేయటానికి ఆయన చేసిన సపోర్ట్ మరువలేనిది.. నిర్మాత లు రవిగారు మహేంద్రగారు ఈప్రాజెక్టు విషయంలో నాకు ఫ్రీహ్యాండ్ ఇచ్చి చాలా సపోర్ట్‌గా నిలిచారు. హీరో శివకార్తికేయన్‌గారితో సినిమా చేయాలనేది నా కోరిక. ఆయనకు నేను అభిమానిని.




లేటెస్ట్ ఫొటో షూట్ హెబ్బాపటేల్

## 'డంకీ డ్రాప్ 2' లుట్ పుట్ గయా. 'డంకీ' నుంచి సాంగ్

షారూక్‌ఖాన్, రాజ్‌కుమార్ హిరాణి కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం డంకీ.. డంకీ డ్రాప్2 లుక్‌పుట్ గయా అంటూ తొలి పాటగా హృదయానికి హత్తుకునే రొమాంటిక్ సాంగ్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. ఈ ప్రపంచం ఏమనుకున్నా పర్లేదని, హర్డికి అండగా మను నిలబడుతుంది.. ఆ సమయంలో హర్డీ, మనుల ప్రేమ ప్రయాణాన్ని ఈ పాట తెలియజేసేలా



ఉంది. మన పట్ల తన మనసులోని భావనను హర్డీ పాట రూపంలో తెలియజేస్తున్నాడు.. ఈ మెలోడీ పాటకు ప్రీతమ్ అద్భుతమైన సంగీతం అందించారు. దర్శకుడు ఈచిత్రాన్ని మరో మాస్టర్ పీస్‌తో మన ముందుకు రాబోతున్నారు. చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే ఎమోషన్స్‌తో ఈసినిమా నిండి ఉంటుంది.. ఇది నలుగురు స్నేహితులకు సంబంధించిన కథ.. ఈ నలుగురూ వారి కలలను నిజం చేసుకోవటానికి విదేశాలకు వెళ్లాలని అనుకుంటారు..వారెలాంటి ఆటుపోట్లను ఎదుర్కొన్నారనేదే కథాంశం. స్నేహం, ప్రేమ వంటి అంశాలతో నిజ ఘటనలను ఆధారంగా చేసుకుని ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు..

# భారీసెట్‌లో సాంగ్ చిత్రీకరణ

నితిన్, శ్రీలీల హీరోహీరోయిన్లుగా రూపొందుతున్న చిత్రం 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్'.. రైటర్, దర్శకుడు వక్కంతం వంశీ ఈసినిమాను తెరకెక్కిస్తున్నారు. ప్రస్తుతం శంషాబాద్‌లో వేసిన భారీసెట్‌లో 300కిపైగా ఫారిన్ డాన్సర్లతో జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో పక్కామాస్ సాంగ్‌ను హీరో, హీరోయిన్‌పైచిత్రీకరించారు.. మరోవైపు పోస్ట్‌ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి.. డిసెంబర్ 8న ప్రపంచ వ్యాప్తంగా ఈచిత్రాన్ని విడుదల చేయనున్నారు. రీసెంట్‌గా విడుదలైన



టీజర్‌కు మంచి స్పందన వచ్చింది.. మూవీలో యూనిక్‌గా ఉన్న నితిన్ క్యారెక్టరైజేషన్, మూవీ కాన్సెప్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది.. నితిన్ ఈచిత్రంలో జూనియర్ ఆర్టిస్టు క్యారెక్టర్‌లో కన్పించి తన దైన కామెడీ టైమింగ్‌తో ఎంటర్‌టైన్ చేయించనున్నారు.. హేరిస్ జయరాజ్ సంగీతం అందిస్తున్నారు. శ్రేష్ఠ్ మూవీస్, ఆదిత్య మూవీస్ ఎంటర్‌టైన్‌మెంట్స్, రుచిర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఎన్,సుధాకర్‌రెడ్డి, నికితారెడ్డి నిర్మిస్తున్నారు.

## కామెడీ, యాక్షన్, ఎమోషన్‌తో కమర్షియల్ చిత్రం 'ఆదికేశవ': యూనిట్

అన్నివర్గాల ప్రేక్షకులు థియేటర్లలో చూసి ఆనందించదగ్గ పక్కా కమర్షియల్ సినిమా వచ్చి చాలా కాలమైంది.. ఆ లోటును భర్తీచేయటానికి వచ్చేసింది 'ఆదికేశవ'.. మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, శ్రీలీల జంటగా నటించారు.. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందింది.. శ్రీకాంత్ ఎన్‌రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు శ్రీకర స్టూడియోస్ సమర్పణలోసితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ , సాయిసౌజన్య ఈ చిత్రాన్ని నిర్మించారు.. జోజు జార్జ్, అపర్ణా దాస్ ముఖ్య పాత్రలు పోషించారు. ఈచిత్రం ఈనెల 24న విడు దల కానుంది.. ఈనేపథ్యంగా తాజాగా యూనిట్ మీడియాతో మాట్లాడింది.. హీరో పంజా వైష్ణవ్‌తేజ్ మాట్లాడుతూ, ఇది పూర్తిస్థాయి మాస్ సినిమా



అయినప్పటికీ కథలో కొత్తదనం ఉంటుందన్నారు.. కథ విన్నపుడే ఇలాంటి పాయింట్ ఎవరూ టచ్ చేయలేదని అన్పించిందన్నారు. ఇందులో కామెడీ, సాంగ్స్, విజువల్స్, ఫైట్స్ బాగుంటా యన్నారు.. ప్రేక్షకులు ఓ మంచి సినిమా చూశామనే ఆనందంతో థియేటర్ల నుంచి బయటకు వస్తారన్నారు.. పతాక సన్నివేశాలు బాగుంటాయని తెలిపారు. నిర్మాత సూర్యదేవర నాగవంశీ మాట్లాడుతూ, ఈసినిమా విజయం పట్ల పూర్తినమ్మకంగా ఉన్నామన్నారు.. విడుదలకు ఒక రోజు ముందు సాయంత్రం తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియర్ షోలు, వేయాలని నిర్ణయించుకున్నట్టు తెలిపారు.. కార్యక్రమంలో దర్శకుడు శ్రీకాంత్ ఎన్ రెడ్డి. మాట్లాడుతూ, కథ విని సినిమా చేయటానికి అంగీకరించిన వైష్ణవ్‌గారికి, నాగవంశీగారికి, చినబాబు, త్రివిక్రమ్ గార్లకు ధన్యవాదాలు అని తెలిపారు. కొత్త దర్శకుడిని నమ్మి అవకాశం ఇచ్చినందుకు వారికి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. జయప్రకాష్, సుదర్శన్, రచ్చ రవి, రామజోగయ్యశాస్త్రి, కాసర్ల శ్యామ్ మాట్లాడారు.

# తండ్రి కొడుకుల కామెడీ..

వీజే సన్నీ,. హ్రితిక శ్రీనివాస్ జంటగా తాజా చిత్రం సౌండ్ పార్టీ.. ఈచిత్రం ఈనెల 24న గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ఈనేపతనయంలోసన్నీ మీడియాతో మాట్లాడారు. బిగ్‌బాస్ తర్వా నేను చేసిన ప్రాజెక్టులో బెస్ట్‌ప్రాజెక్టు సౌండ్ పార్టీ.. ఈసినిమా కోసం 100శాతం ఎఫర్టు పెట్టాను. తండ్రీ కొడుకుల మధ్య ఉండే ఫ్రెండ్‌షిప్ బాండింగ్‌ను ఫన్నీవేలో చూపించాం.. డబ్బులు కోసం ఫాదర్ అండ్ సన్ ఏంచేశారనేది ఏం చేయకూడదనేది ఇందు లో చూపించాం.. కంప్లీట్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ ఇది.. ఇందులో బిట్ కాయిన్‌కు కూడా కీలకపాత్ర ఉంటుంది. ఈమూవీకి దర్శకుడు సంజయ్ నన్ను రిఫర్ చేశారు.. నిర్మాతలు కొత్త వారైనా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఈచిత్రాన్ని నిర్మించారు..సినిమాలో పెద్ద సర్‌ప్రైజ్ కూడా ఉంటుంది. చాలా బాగా ఎంజాయ్ చేశాం..



## 'పారిజాత పర్వం' సక్సెస్ అందుకుంటుంది: తరుణ్‌భాస్కర్

చైతన్యరావు, సునీల్, శ్రద్ధాదాస్ , మాళవిక సతీశన్ ప్రధాన పాత్రల్లో వనమాలి క్రియేషన్స్ బ్యానర్‌పై సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో మహీధర్‌రెడ్డి, దేవెన్ నిర్మిస్తున్న చిత్రం పారిజాత పర్వం.. ఇప్పటికే విడుదలైన ఈ చిత్రం టైటిల్ ఫస్ట్‌లుక్‌కు స్పందన వచ్చింది. తాజాగా క్రియేటివ్ డైరెక్టర్ తరుణ్‌భాస్కర్ పారిజాత పర్వం కాన్సెప్ట్ టీజర్‌ను లాంచ్ చేసింది.. చైతన్యరావు తన కిడ్నాప్ ప్లాన్‌ను చెప్పటంతో టీజర్ ఆసక్తికరంగా ప్రారంభమవుతుంది. తరుణ్‌భాస్కర్ మాట్లాడుతూ నాకు



క్రైమ్‌లోకామెడీ కన్పిస్తుంటుందన్నారు.. ఇలాంటి సినిమాలు థియేటర్‌లో చూస్తున్నపుడు సరదాగా ఉంటుందన్నారు.. పారిజాత పర్వం టీజర్ చాలా ఆసక్తికరంగా అన్పించిందన్నారు.. ఈసినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని తెలిపారు. చైతన్య, హర్ష అంటే నాకు చాలా గౌరవం అన్నారు. చిత్ర నిర్మాతలకు, టీంకు ఆల్‌దిబెస్ట్ అని తెలిపారు. చైతన్యరావు మాట్లాడుతూ, ఇంత మంచి టీం ఇచ్చిన నిర్మాతలకు థాంక్స్ అన్నారు. చాలా మంచి సినిమా తీశామన్నారు. కచ్చితంగా సూపర్‌హిట్ అయ్యే సినిమా అన్నారు. ప్రేక్షకులు మెచ్చే అని ఎలిమెంట్స్ ఉంటాయన్నారు.




# ఎమోషనల్‌గా కూడ అందరికీ కనెక్ట్ అవుతుంది..

మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, యువ సంచలనం శ్రీలీల జంటగా నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ ఆదికేశవ.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ , సాయిసౌజన్య ఈచిత్రాన్ని నిర్మించారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈసినిమాతో శ్రీకాంత్ ఎన్ రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఈనెకల 24న ఈచిత్రం విడుదల కానుంది. ఈ నేప థ్యంలో దర్శకుడు శ్రీకాంత్ ఎన్.రెడ్డి మీడియాతో మాట్లాడారు..



**ఆదికేశవ ప్రయాణం ఎలా మొదలైంది?**

సన్నిహితులంతా మంచి కమర్షియల్ సినిమా చేయమని సూచించారు. అపుడు ప్రేక్షకులకు ఎక్కడా బోర్‌కొట్టకుండా ఉండేలా మంచి కమర్షియల్ కథను సిద్ధం చేశాను. అదే ఆదికేశవ..

**ఈ కథ సితార దగ్గరకు ఎలా వెళ్లింది?**

బీమ్లానాయక్ సెట్స్‌కి వెళ్లి వంశీగారికి కథ చెప్పగా, ఆయనకు నచ్చింది.. ఆ తర్వాత చినబాబుగారికి, వైష్ణవ్‌తేజ్ గారికి కథ చెప్పాను.. అందరికీ నచ్చింది. అలా సితార సంస్థతో దర్శకునిగా నా ప్రయాణం మొదలైంది.

**అనకున్న బడ్జెట్‌లో పూర్తయిందా? నిర్మాతల సహకారం ఎలా ఉంది?**

ఏ రోజూ కూడ వంశీగారు ఇంత బడ్జెట్‌లోతీయమని నాకు చెప్పలేదు. కొత్తదర్శకుడివి నువ్వు.. నీకు డబ్బులు గురించి ఆలోచన వద్దని చెప్పారు. సినిమా కోసం నేను అడిగినవన్నీ సమకూర్చి పెట్టారు.. మంచి మంచి నటీనటులను ఇచ్చారు.. బడ్జెట్, పారితోషికం, ఇలాంటివి పట్టించుకోకుండా నా దృష్టి అంతా సినిమా చిత్రీకరణ మీద ఉండేలా చూశారు.

**కథ ఎలా ఉంటుంది?**

హైదరాబాద్‌లో ఉండే ఒక సాధారణ కుర్రాడు.. ఎక్కడో అనంతపురం దగ్గరున్న కళ్యాణదుర్గంలోని బ్రహ్మసముద్రం అనే గ్రామంలో జరుగుతున్న దారుణాలను ఎలా అడ్డుకున్నాడు అనేది ఈసినిమాలో చూస్తారు.

# 'ఇండియా హర్ సాన్స్ మే కబడ్డీ'

నందమూరి బాలకృష్ణ,కిచ్చా సుదీప్ , టైగర్ ష్రాఫ్ అభిమానులకు, మైలురాయి సీజన్‌ను అందించటానికి బ్యాటిల్ ఆఫ్ బ్రేత్ ద్వారా కలిసి మీ ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. దేశంలో అత్యంత పేరొందిన లీగ్, ప్రో కబడ్డీ లీగ్ 'పికెఎల్'కు కౌంట్ డౌన్ ఆరంభమైంది.. లీగ్ యొక్క అధికారిక ప్రసార సంస్థ స్టార్‌స్పోర్ట్స్ నెట్‌వర్క్, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తునన ల్యాండ్ మార్క్ సీజన్ 10 రాకను తెలియజేసేందుకు రివేటింగ్ ప్రచారాన్ని ప్రారంభించింది. ఇది కబడ్డీ అభిరుచి సాధారణ బ్యానర్ కింద దేశవ్యాప్తంగా ఉన్న అభిమానులను ఏకం చేస్తుంది. వీక్షకులు, అభిమానులు డిసెంబర్ 2నుంచి ప్రారంభమయ్యే భావోద్వేగంతో కూడిన ప్రదర్శనను ఆశించవచని తెలిపారు.





# గ్రామీణ కళాకారులకు అండగా ..

అమెరికాలో పుట్టి, పెరిగినా భారతీయ కళలపై ప్రేమను పెంచుకుంది. ఈ కళల్ని ప్రపంచమంతా పరిచయం చేయాలని వైతాళిక ఫౌండేషన్ స్థాపించింది. మరోవైపు గ్రామీణ కళాకారులకు అండగా ఉండేందుకు వి-హబ్‌తో కలిసి పనిచేస్తోంది ప్రీతికా పావిరాల. తన లక్ష్యాలను మనతో పంచుకుందిలా...



నేను పుట్టి పెరిగింది అమెరికాలో. అమ్మానాన్నలది భీమవరం. అమ్మ దీపిక, నాన్న అచ్చుత్‌ప్రసాద్ ఐటి ఉద్యోగి. ఆయన వృత్తి రీత్యా అమెరికాలో స్థిరపడ్డాం. మా అమ్మమ్మ విమల బాగా పాటలు పాడేవారు. ఎవరు అడిగినా కాదనకుండా సాయం చేసేవారు. ఆమె ప్రభావం నాపై ఉంది. అందుకే అమెరికాలో ఉన్నా కూచిపూడి, సంగీతం నేర్చుకున్నా. వీలుదొరికినప్పుడల్లా సేవా కార్యక్రమాలు నిర్వహించేదాన్ని. నాయనమ్మ కోసమని ఐదేళ్ల కిందట మనదేశానికి తిరిగొచ్చి, హైదరాబాద్‌లో స్థిరపడ్డాం. స్కూల్ టూర్‌లో భాగంగా శిల్పారామం వెళ్లినప్పుడు ఎన్నో హస్తకళలని చూశా. వాటిపై అవగాహన లేక, సరైన మార్కెటింగ్ లేక చాలా కళలు ప్రాచుర్యానికి నోచుకోవడం లేదని తెలిసింది. మన కళలని ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేయాలనే లక్ష్యంతో వైతాళిక ఫౌండేషన్ ప్రారంభించా. మా సంస్థకి ప్రపంచ వ్యాప్తంగా 120 మంది వాలంటీర్లున్నారు. వీరంతా భారతీయ కళల పరిరక్షణ కోసమే పనిచేస్తున్నారు.

**అలా మొదలైంది.....** ఓసారి మా ఇంటికి దగ్గర్లోని చీర్స్ ఫౌండేషన్‌కి వెళ్లాను. మాటల మధ్యలో కొంతమంది అనాథ పిల్లలు మాకు నాట్యం నేర్చుకోవాలని ఉన్నా, నేర్పేవాళ్లు లేదని అన్నారు. సరే అని టీచర్ కోసం నా వంతు ప్రయత్నం మొదలుపెట్టా. నలభై యాభైమంది టీచర్లతో మాట్లాడితే అతికష్టం మీద కొంతమంది ఒప్పుకొన్నారు. అక్కడుండే పిల్లలకు మా ఫౌండేషన్ తరపున ఉచితంగా నాట్యం, సంగీతం నేర్పిస్తున్న ఆ తర్వాత సికేత తపోవన్‌తోపాటు మరికొన్ని అనాథాశ్రమాలు, ప్రభుత్వ బడులకు వెళ్లి అక్కడ నాట్యం, సంగీతానికి సంబంధించిన సెషన్స్ నిర్వహించాం. వాళ్లలో ఆసక్తి ఉన్న వాళ్లకి క్లాసులు చెప్పడం మొదలుపెట్టాం. నలభై, యాభైమంది టీచర్లతో మాట్లాడితే అతికష్టం మీద కొంతమంది ఒప్పుకొన్నారు. అక్కడుండే పిల్లలకు మా ఫౌండేషన్ తరపున ఉచితంగా నాట్యం, సంగీతం నేర్పిస్తున్నా. ఆ తర్వాత నచికేత తపోవన్‌తోపాటు మరికొన్ని అనాథాశ్రాలు, ప్రభుత్వ బడులకు వెళ్లి అక్కడ నాట్యం, సంగీతానికి సంబంధించిన సెషన్స్ నిర్వహించాం. వాళ్లలో ఆసక్తి ఉన్న వాళ్లకి క్లాసులు చెప్పడం మొదలు పెట్టాం. ఇంతవరకూ 15 అనాథాశ్రమాల్లో.. 110 సెషన్స్ నిర్వహించాం. 400 మంది విద్యార్థులకు చేరువయ్యాం. వీరంతా ఉచితంగా నాట్యం, సంగీతం నేర్చుకుంటున్నారు. ఇందుకోసం అమెరికా, డల్లాస్ అట్లంటాలో మా వాలంటీర్ల సాయంతో నిధులు సేకరిస్తున్నాం.

**చేర్యాల కళకోసం...** గ్రామీణ ప్రాంతాల్లో తిరుగుతున్నపుడు చేర్యాల మాస్క్‌లు, చిత్రలేఖనం గురించి తెలిసింది. అక్కడ కొంతమంది మహిళలు ఈ కళలో శిక్షణ పొందారు. ఆనీ దానిపై వచ్చే రాబడి వాళ్లకు సరిపోవడంలేదు. మరేదయినా ఆదాయ మార్గాలని చూపించమని కోరారు. దాంతో వాళ్లకు కావాల్సిన వస్త్రాలు, జిగురు, రంగులతోపాటు ల్యాప్‌టాప్ వంటి వనరులు సమకూర్చాం. ఆధునిక అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులు తీర్చిదిద్దేలా 250 మందికి శిక్షణ ఇస్తున్నాం. కళాఖండాల ప్రచారం. మార్కెటింగ్, రవాణా ఖర్చులు భరించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ కళకు ప్రపంచవ్యాప్తంగా ప్రచారం కల్పించేందుకు వి-హబ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాం. ఒక వెబ్‌సైట్‌ని తీర్చిదిద్దాం. ఒక్క చేర ఆయలతో ఆగిపోఉండా వి-హబ్‌తో కలిసి తెలుగు రాష్ట్రాల్లో హస్తకళలు తయారుచేసే 25 గ్రామాలకూ వెళ్లి జియో ట్యాగింగ్ చేయడానికి కావాల్సిన ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ ఉత్పత్తులని విదేశాల్లోనూ అమ్మాలన్నదే మా లక్ష్యం. ఫేస్‌బుక్, ఇన్‌స్టా వంటి సామాజిక మాధ్యమాల ద్వారా వీటిని మార్కెటింగ్ చేస్తున్నాం. ప్రస్తుతం నేను 12 క్లాస్ చదువుతూనే ఇస్కారా స్కిన్‌కేర్ అనే స్టార్టప్ కంపెనీని ప్రారంభించా. చందనం, భృంగరాజ్ వంటివాటితో నాయనమ్మ చెప్పిన చర్మ, కేశ సంరక్షణ రహస్యాలతో మనలో ఒత్తిడిని తగ్గించేలా సౌందర్య ఉత్పత్తులని రూపొందిస్తున్నా. మా హెయిర్ ఆయిల్, చర్మ ఉత్పత్తుల తయారీ బాధ్యత కూడా గ్రామీణ మహిళలకే అప్పగించా. భవిష్యత్తులో వీటి అమ్మకాలతో వచ్చిన లాభాన్ని కూడా ఇవ్వాలనుకుంటున్నా. భారతీయ కళలని ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేయాలన్నదే నా కల. ❑



# ఇది ఆరోగ్యం గని..



◆ సీతా ఫలంలో ప్రొటీన్లు, ఖనిజాలు, విటమిన్లు, పీచు, పిండిపదార్థాలు, పొటాషియం, సోడియం, ఐరన్‌లు ఉన్నందున మంచి పోషకాహారం.
◆ ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది.
◆ ఇందులో దండిగా ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని సూక్ష్మక్రిములతో పోరాడతాయి. రిబోఫ్లేవిన్ నోటిపూత రానీయదు.
◆ గుండెజబ్బులను నివారిస్తుంది. కంటిచూపును మెరుగుపరుస్తుంది. అధిక రక్తపోటును అదుపులో ఉంచుతుంది. వాపును తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.
◆ ఇందులోని యాంటీ క్యాన్సర్ గుణాలు క్యాన్సర్‌లను, ట్యూమర్లను నిరోధిస్తే, మెగ్నీషియం శరీరంలో నీటిని సమంగా ఉంచుతుంది. దానివల్ల కీళ్ల వద్ద ఆమ్లాల ఉత్పత్తిని నిరోధింస్తూవుటుతుంది.
◆ ఈ పండ్లలోని బి-కాంప్లెక్స్ మెదడును ఆరోగ్యంగా ఉంచుతుంది. విసుగు, యాంగ్జయిటీ, ఒత్తిడి, టెన్షన్, డిప్రెషన్‌ల బారి నుంచి కాపాడుతూ ఉత్సాహంగా ఉంచుతుంది.
◆ సీతా ఫలం తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. చర్మం ముడతలు పడదు, మృధుత్వం, నునుపుదనం వస్తాయి. యాంటీ ఏజెనింగ్ క్రీమ్‌లా పని చేస్తుందంటే అతిశయోక్తి కాదు. కురులు దృఢంగా, పట్టుకుచ్చులా ఉంటాయి.
◆ రక్తంలో హిమోగ్లోబిన్ తగ్గకుండా చేస్తుంది. మధుమేహం ఉన్నవారు కూడా తగిన మోతారులో ఈ పండు తినొచ్చు. జలుబు, దగ్గు ఉంటే మాత్రం దీనికి దూరంగా ఉండటం మంచిది. ❑

# రాగులతో చుండ్రుకు చెక్ !

**రాగులు తింటే రాయిలా ఉంటారని సామెత. పేదవాడి పాలు అని కూడా అంటారు. ఇంత ఆరోగ్యకరమైన రాగులు. అందానికీ మేలు చేస్తాయి. అందమైన చర్మం, ఆరోగ్యవంతమైన జుట్టుకోసం రాగులు ఎంతగానో సహకరిస్తాయి. వృద్ధాప్య లక్షణాలని అడ్డుకుంటాయి.**

▸ రాగులు చర్మాన్ని బిగుతూ చేయడంతోపాటు ఎండ వల్ల కలిగే హానినీ అడ్డుకుంటాయి. చెంచాడు రాగిపిండికి, కొన్ని పచ్చిపాలు, తేనె కలిపి మెత్తని పేస్టులా చేసి ముఖానికి పట్టించాలి. ఆరాక చల్లటి నీటితో కడిగితే సరి. ఇది చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. ఎండ కారణంగా వచ్చే డార్క్‌స్పాట్స్, మొటిమలను తగ్గించడంలో సాయపడుతుంది. చుండ్రుతో బాధపడేవారికి రాగులతో వేసిన హెర్బల్ హెయిర్‌ప్యాక్ భలేగా ఉపయోగపడుతుంది. నాలుగు చెంచాల రాగిపిండిలో సరిపడా పెరుగు కలిపి కుదుళ్ల నుంచి చివర్ల వరకు పట్టించి అరగంటాగి గాఢత తక్కువ ఉండే షాంపూతో తలస్నానం చేయాలి. జుట్టు బలంగా అవ్వడమే కాకుండా సహజ మెరుపుని సొంతం చేసుకుంటుంది.



▸ రెండు చెంచాల రాగిపిండి, అంతే పరిమాణంలో ఉసిరిపొడి తీసుకుని బియ్యం కడుగు నీళ్లతో మెత్తని పేస్టులా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మాడు నుంచి చివర్ల వరకు పట్టించాలి. ఆరాక రసాయనాల్లేని షాంపూతో తలస్నానం చేయాలి. వారానికి రెండుసార్లు చేస్తే కురులు రాలవు. ▸ కప్పు ఉల్లి రసంలో రెండు చెంచాల రాగిపిండి వేసి బాగా కలిపి అరగంట పక్కన పెట్టేయాలి. ఈ మిశ్రమాన్ని మొదళ్ళ నుంచి చివర్ల వరకు పట్టించాలి. నాణ్యమైన షాంపూతో తలస్నానం చేస్తే సరి. వారానికి రెండు సార్లు ఇలా చేస్తే చుండ్రు తగ్గుముఖం పడుతుంది.

# తులసి కల్యాణం

హిందూ పంచాంగం ప్రకారం తులసి వివాహం ప్రతి సంవత్సరం కార్తీక మాసంలోని శుక్ల పక్షం ఏకాదశి తిథి తర్వాత రోజున జరుపుకుంటారు. ఈ రోజున దేశవ్యాప్తంగా తులసి వివాహాన్ని ఘనంగా నిర్వహిస్తారు. దీనితోపాటు వివాహం మొదలైన శుభకార్యాలకు కూడా శుభ ముహూర్తం ప్రారంభమవుతుంది. కార్తీక మాసం అంటేనే ఆధ్యాత్మిక మాసం. పూజ నెల. శివ కేశవులను అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. ఇక ఈ నెలలో చేసే తులసి వివాహానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈ రోజున శ్రీ మహా విష్ణువు. శాలిగ్రామ స్వరూపంతో తులసిని వివాహం చేసుకున్నాడని పురాణాల కథనం. ఆ ఆచారం నేటికీ కొనసాగుతోంది. ఈ రోజున ఎవరైతే తులసి మాత వివాహాన్ని శుభ సమయంలో జరుపుతారో వారి వైవాహిక జీవితం సుఖ సంతోషాలు నెలకొంటాయిని విశ్వాసం. కోరిన కోరికలన్నీ నెరవేరి సంతానం పొందే వరం కూడా లభిస్తుంది. తులసిని శ్రీ మహాలక్ష్మి స్వరూపంగా, శాలిగ్రామాన్ని శ్రీమహావిష్ణువు అవతారంగా భావించి వివాహం నిర్వహిస్తారు. ఈ రోజున తులసి-శాలిగ్రామ వివాహాన్ని ఆచారాల ప్రకారం నిర్వహించడం వల్ల జీవితంలో సానుకూలత ఏర్పడుతుందని నమ్ముతారు. అంతేకాకుండా వివాహానికి సంబంధించిన అడ్డంకులు కూడా తొలగిపోతాయన విశ్వాసం. జీవితంలో



ఒక్కసారైన తులసి కళ్యాణం శాస్త్రోక్తంగా చేస్తే కన్యాదానం చేసినంత ఫలితాలు లభిస్తాయని చెబుతారు. ❑

ఆధ్యాత్మికం

# బ్లాక్‌హెడ్స్‌తో బాధపడుతున్నారా?

**వాక్యూమ్ హోల్‌లో** చిక్కిన చర్మం అద్దంలో కనిపించదు కాబట్టి ఈ టెక్నాలజీ బాగా ఉపయోగపడుతుంది. ఈ మెషిన్‌కి ఇంటర్‌చేంజ్ హెడ్స్ లభిస్తాయి. వాటిని డివైస్‌కి అమర్చుకునే చోటే.. మాగ్నిఫికేషన్ డిస్‌ప్లే



హై-డోణిరిఫర్: లోన్స్‌తో ఒక కెమెరా ఉంటుంది. దాంతోనే ఫోన్‌లో చర్మం స్పష్టంగా కనిపిస్తుంది. ఈ విజువల్ ఫేషియర్ బ్లాక్‌హెడ్ వాక్యూమ్ క్లీనర్.. కూలింగ్ అండ్ హీటింగ్ కంప్రెస్ ఫంక్షన్‌తో పని చేస్తుంది. ఇది 40 డిగ్రీల సెల్సియస్ హీటింగ్ ఫంక్షన్‌తో.. బ్లాక్ హెడ్స్ లాగిన తర్వాత.. ఆ రంధ్రాలు పెద్దవి కాకుండా చర్మం కూడుకునేలా చేస్తుంది. దీనిలోని కూలింగ్ ఆప్షన్ చర్మాన్ని చల్లబరుస్తుంది. సాఫ్ట్, నార్మల్, స్ట్రాంగ్ నే ఆప్షన్స్‌తో ఈ మెషిన్ వినియోగించడానికి చాలా సులభంగా ఉంటుంది. మొదట హెడ్స్ మార్చుకుని బ్లాక్ హెడ్స్ తొలగించుకున్నాక. వెనక్కి తిప్పి.. స్టెయిన్‌లెస్ స్టీల్‌తో రూపొందిన మసాజర్‌తో ఆ ప్రదేశంలో మసాజ్ చేసుకోవాలి. దానికే హాట్ అండ్ కూల్ అడ్జస్ట్ చేసుకోవచ్చు. దీనికి ఎప్పటికప్పుడు చార్జింగ్ పెట్టవచ్చు. వైర్‌లెస్ డివైస్‌గా వాడుకోవచ్చు. ❑

# ముచ్చటగా తులసికోట అలంకరణ









కార్తీక మాసంలో తులసిని ఎక్కువగా పూజ చేస్తారు. క్షీరాబ్ది ద్వాదశి రోజున, పూర్ణమి రోజున తులసికోటకి పూజ చేస్తుంటాం. విశేషమైన ఈ రోజున కోటలో కొలువైన ఉన్న ఆ అమ్మవారిని చీర ఆభరణాలతో అలంకరించి, భక్తి శ్రద్ధలతో పూజించడం సంప్రదాయంగా మారిది. ఇవన్నీ అలా ముచ్చటగా అలంకరించిన తులసికోటలే. ఓ సారి చేసేయండి.









# ఈ అలవాట్లతో ఆనందంగా..

కొంతమంది అమ్మయిలు తెల్లవారు తుందంటేనే బోరు కొడుతున్నట్లు అని పిస్తుంది. రోజంతా ఏదో పోగొట్టుకున్నట్లు ఉంటుంది. ఈ ఆలోచన లొస్తున్నాయంటే ఈ కింది అలవాట్లు నేర్చుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

**నవ్వుతూ..** ముఖంపై చిరునవ్వు చెదరకూడదు. నవ్వడంవల్ల మెదడులో డోపమైన్ విడుదలై మరింత సంతోషాన్నిస్తుంది. అలాగని తెచ్చి పెట్టుకున్నట్లుగా కాకుండా మనస్ఫూర్తిగా నవ్వాలి. ఆ భావం మనసును ఉత్సాహపరుస్తుంది. నిద్ర లేవగానే అద్దంలో చూసుకొంటూ.. ఓసారి నవ్వి చూడడి. ఉల్లాసంగా రోజు మొదలవ్వడమే కాదు, ప్రతికూల ఆలోచనలూ.. రావు. నవ్వు ముఖ కండరాలకు వ్యాయామంగా మారి రక్త ప్రసరణ కూడా బాగా జరుగుతుంది. దీంతో మీ ముఖారవిందం మరింత అందాన్ని తెచ్చిపెట్టుకుంటుంది. మరింకెందుకాలస్యం.. ఉదయం లేవగానే కోపం, విసుగులను దూరంగా నెట్టేసి, ఓసారి హాయిగా నవ్వేయండి.

**వ్యాయామం...** ఉదయం శరీరమంతా బద్ధకంగా అనిపించొచ్చు. కండరాలకు కాస్తంత కదలిక వచ్చేలా చిన్నచిన్న వ్యాయామాలు చేస్తే చాలు. శరీరం ఉత్సాహాన్ని తెచ్చుకుంటుంది. లేదంటే రోజంతా ఆ బద్ధకం అలాగేలా ఉంది, ఏ పనీ చేయబుద్ధికాదు. నిరుత్సాహంగానూ అనిపిస్తుంది. వ్యాయామంతో రోజుని ప్రారంభిస్తే ఎంతో ఆరోగ్యం. ఒత్తిడి, ఆందోళన వంటివీ.. దూరమై సంతోషం, ఆత్మవిశ్వాసం దరిచేరతాయి. ఇవన్నీ ముఖంలో ప్రతిఫలించి అందం, ఆరోగ్యం రెండూ సొంతమవుతాయి.

**నిద్ర...** రాత్రి మంచంపైకి చేరడానికి రోజూ నిర్ణీత సమయాన్ని పాటించాలి. 6-7 గంటల సమయాన్ని నిద్ర కేటాయిస్తేనే, తెల్లారే సరికి మెదడు ఉత్సాహంగా ఉంటుంది. రోజంతా చురుకుగా పని చేయగలుగుతుంది. లేదంటే అలసటగా అనిపించి, సమయం దొరికితే చాలు.. చిన్న కునుకు వేద్దామా అనిపిస్తుంటుంది. ఏ పనిపైనా.. ఆసక్తి రాదు.



**కృతజ్ఞతగా..** మనిషిగా జీవించగలిగే అదృష్టం కలుగుతున్నందుకు కృతజ్ఞతగా ఉండాలి. ఎన్నో అనారోగ్యాలు, కష్టాలు, సమస్యలమధ్య బతుకుతున్న వారికన్నా మన పరిస్థితి నయం కదా అనుకోవాలి. అప్పుడే జీవితాన్ని ప్రేమించగలుగుతాం. రోజూ ఎవరికైనా చిన్న సహాయాన్ని చేయాలనే నియమం ఎంతో ఆనందాన్నిస్తుంది. ప్రతికూల ఆలోచనలకు దూరంగా ఉంటూ.. ప్రతి నిమిషాన్నీ సంతోషంతగా మలుకోవడానికి ప్రయత్నిస్తే చాలు అంతా ఆనందమే. ❑

# బంధం బలపడాలంటే..

గృహిణి దేనికి కోపం వచ్చినా.. దాన్ని భర్తపై చూపిస్తుంది. దీంతో ఇరువురి మధ్య దూరం ఏర్పడుతోంది. తెలిసో తెలియకో ఎదుటివారి మనసు గాయపడటానికి తాము కారణమైతే, తమ మధ్య ఆ బంధాన్ని పునరుద్ధరించుకోవాల్సిన అవసరం కూడా ఆలూమగలదే అంటున్నారు నిపుణులు.



దంపతుల మధ్య చికాకులు, కోపాలు, అలకలు వంటివి సహజమే. అయితే ప్రతిసారీ అప్పటికప్పుడు క్షమాపణలు అడిగి పరిస్థితిని చక్కదిద్దుకోవడం అలవాటైతే ఇది శాశ్వత పరిష్కారం కాదు. నాలుగైదుసార్లు ఇలా సారీ చెప్పినా.. అయిదోసారి భాగస్వామికి నమ్మకం కలగకపోవచ్చు. మంచి అభిప్రాయం దూరమయ్యే ప్రమాదం ఉంది. ప్రదిసారీ ఎందుకిలా జరుగుతోంది. దీనికి కారణమేంటి అని ఆలోచించి, అలా మరోసారి జరగకుండా జాగ్రత్తపడటానికి ప్రయత్నిస్తే శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. ఇరువురూ కాసేపు కూర్చుని ఎందుకిలా చిన్నచిన్న విషయాలకు గొడవపడాల్సిన అవసరమేంటి అని మృదువుగా చర్చించుకోవాలి. దానివల్ల కలిగే చికుతో ఎంతో కొంత సంతోషం దూరమవుతుందనే నిజాన్ని ఇరువురూ గుర్తించగలిగితే చాలు. ఒకరిపై మరొకరు అనవసరపు కోపాన్ని ప్రదర్శించాల్సిన సందర్భం రాదు.

**మాట్లాడితే...** కారణమేదైనా అవతలివారిపై మనసులోని కోపాన్ని ప్రదర్శించడం కాన్న, వెంటనే దానిగురించి మాట్లాడితే చాలు. కొందరు చిన్న చిన్న విషయాలకే రోజులతరబడి మాట్లాడకుండా భాగస్వామిని బాధిస్తుంటారు. సమస్య ఏంటో అవతలివారికి చెబితేనే పరిష్కారం దొరుకుతుంది. ఇరువురూ మనసువిప్పి మాట్లాడుకుంటే అసలు జరిగిందేంటో తెలుస్తుంది. ఊహాలకు తావు లేకుండా నిజాన్ని గుర్తించొచ్చు. అప్పుడు కోపం దూదిపింజలా ఎగిరి పోతుంది. లేదంటే ఎన్ని రోజులైనా ఇరువురి మధ్య నిశ్శబ్దం ఏర్పడి ఇంటి వాతావరణంపై ప్రభావం చూపుతుంది.

**నమ్మకం...** ప్రతి అంశంలో అవతలివారికి భాగస్వామిపై కోపం రావడానికి కారణం సరైన నమ్మకం లేకపోవడం కూడా కావొచ్చు. భార్యాభర్తలు ఎదుటివారికి తమపై నమ్మకాన్ని కలిగించడమే కాదు, పూర్తిగా ప్రేమించడం మొదలుపెడితే చాలు. ఇరువురి నడుమ బంధం ఎప్పటికీ బలంగా ఉంటుంది. ఒకరికొకరు ఎక్కువ సమయాన్ని కేటాయించడం, కలిసి సంతోషంగా ఆ రోజు విశేషాలను చెప్పుకోవడం, ఇరువురూ ఎదుటివారిపై బాధ్యతవహించడం, వారి బాధ్యతలను పంచుకోవడం వంటివన్నీ కోపతాపాలను దరికి రానివ్వవు. ఆ సంసారం సంతోషంగా సాగుతుంది. ❑

# పేర్ల తికమక

## అసలు పేరు ఒకటి.. వాడుకలో మరొకటి

## ఎన్నికల్లో అభ్యర్థుల ఆందోళన

**హైదరాబాద్, నవంబరు 23, ప్రభాతవార్త:** అసలు పేరు ఒకటైతే కొసరు పేర్లతో ప్రసిద్ధి చెందుతుంటారు కొంతమంది. ముఖ్యంగా సెలబ్రిటీల్లో ఇది ఎక్కువగా కనిపిస్తుంది. అయితే రాజకీయ నాయకులు కూడా దీనికి తీసిపోలేదు. వారి అసలు పేరు ఒకటి కాగా, వాడుకలో ప్రాచుర్యంలో ఉన్న పేరు మరొకటి. అదే ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల్లో ఇబ్బందిగా మారే పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇప్పటికే అభ్యర్థులు ప్రచారంలో హోరెత్తిస్తున్నారు. ఇదే సమయంలో తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో పేర్ల గందరగోళం నెలకొంది. అసలు పేరు ఒకటి, వాడుకలో మరొకటిగా ఉండటం కొంతమంది అభ్యర్థులకు పెద్ద సమస్యగా మారింది. పోలింగ్ రోజున బ్యాలెట్ పేపర్లలో ఉన్న అసలు పేరు తెలియక, వాడుకలో ఉన్న పేరులో లేకపోవడంతో పలువురి ఓటర్లు తికమకపడే అవకాశం కన్పిస్తోంది. బ్యాలెట్ పేపర్లలో పేర్కొన్న పేర్లతో చూస్తే వీరెవరు కొత్తవారా అనుకునేటట్లుగా ఉన్నాయి. ఇటువంటి వారిలో పోచారం శ్రీనివాసరెడ్డి, శ్రావణి, సీతక్క, రసమయి బాలకృష్ణ, మధు యాష్కి, పద్మాదేవేందర్‌రెడ్డి తదితరులు ఉండటం విశేషం. రసమయి బాలక్రిష్టగా అందరికీ పరిచితుడైన బిఆర్‌ఎస్ అభ్యర్థి అసలు పేరు ఇరుకుల బాలకిషన్‌గా ఉంది.

తెలంగాణ ఉద్యమ సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయంలో తమకు జరుగుతున్న అన్యాయాన్ని పాటల రూపంలో ఎలుగెత్తి తెలంగాణ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేలా కృషి చేశారు. ఇందుకు గాను తెలంగాణలో రసమయి అనే సాంస్కృతిక సంస్థను ఏర్పాటు చేసి దాని పేరు మీద ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పనిచేశారు. దీంతో రసమయి బాలక్రిష్టగా గుర్తింపు వచ్చింది. అప్పటి నుండీ ఆయన పేరు రసమయి బాలక్రిష్టగా స్థిరపడిపోయింది. అయితే బ్యాలెట్ పేపర్లో మాత్రం ఇరుకుల బాలకిషన్‌గా ఉంటుంది. అలాగే జగిత్యాల బిజెపి అభ్యర్థి బండారు శ్రావణి. ఈ పేరు ఎవరిదో సహజంగా స్థానికులకు తెలియదు. అదే భోగ శ్రావణి అంటే ఇట్టే గుర్తుపడతారు. అత్తవారి ఇంటి పేరు భోగ కావడంతో ఆమె భోగ శ్రావణిగా వాడుకలో ఉండగా, బ్యాలెట్ పేపర్లలో మాత్రం బండారు శ్రావణిగానే ఉంటుంది.

ఇక ములుగు కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క అసలు పేరు ధనసరి అనసూయ. ఈ పేరు కొంత మందికే తెలుసు. అనసూయ సీతక్కగా ఎందుకు మారాల్సి వచ్చిందనేది తెలుసుకుంటే నక్సలిజంలో ఉన్నప్పుడు ఈ పేరు ముందుకొచ్చింది. ఆ సమయంలో ఆమెను సీతక్కగా గుర్తింపు పొందారు. ఆ తర్వాత జనజీవన స్రవంతిలోకి మారిపోయి, రాజకీయాల్లో రాణించిన ఆమె సీతక్క పేరుతోనే పిలవబడుతున్నారు. బాన్సువాడ బీఆర్‌ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డిది కూడా ఇలాంటిదే. ఆయన అసలు పేరు పరిగె శ్రీనివాస్‌రెడ్డి. శ్రీనివాస్ అనే పేరుతో ఎక్కువ మంది కనిపిస్తుంటారు. దీంతో ఆయన స్వగ్రామమైన బాన్సువాడ మండలం పోచారం గ్రామం పేరుతో ముడిపెట్టారు. ఈ నేపథ్యంలో ఆయన స్వగ్రామమం పేరే ఇంటి పేరుగా మారి పోచారం శ్రీనివాసరెడ్డి అయింది. అదేవిధంగా మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి బిఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీలో ఉన్న పద్మాదేవేందర్‌రెడ్డి అసలు పేరు మారిపోయింది. ఆమె అసలు పేర మాధవరెడ్డిగారి పద్మ. కానీ రాజకీయాల్లో పద్మా దేవేందర్‌రెడ్డిగా గుర్తింపు పొందారు. ఇలా అసలు, వాడుకలో ఉన్న పేర్లతో పలువురు అభ్యర్థులు అసెంబ్లీ ఎన్నికల పోటీలో ఉన్నారు.

## ప్రభుత్వ నర్సుల అసోసియేషన్ ఎన్నికలు జరపరా ?

**విజయవాడ, నవంబర్ 23, ప్రభాతువార్త' :** ఎపి గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్ రిజిష్టర్డు నెంబరు 21/1973 ఎన్నికలను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు ఎస్ జ్యోతి, పద్మావతి ప్రకటించారు. ప్రభుత్వ గుర్తింపు గవర్నమెంట్ నర్సెస్ అసోసియేషన్‌కు ఎన్నికల నిర్వాహణకు గత అక్టోబరులో సభ్యత్వ నమోదు ప్రక్రియను పూర్తి చేశారు. దీంతో ఎన్నికల నిర్వాహణకు అంతా సిద్ధమైంది. అర్హత గల నర్సింగ్ అసోసియేషన్ సభ్యులందరూ నామినేషన్లు దాఖలుకు సిద్ధమయ్యారు. అసోసియేషన్ చట్ట ప్రకారం ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఐదు సంవత్సరాల సభ్యత్వం కలిగి ఉండాలి.

ఈ అసోసియేషన్‌కు అధ్యక్షులు, కార్యదర్శి, కోశాధికారి తదితర పదవులతో ఎన్నికలను నిర్వహిస్తారు. తొలుత ఆయా కేటగిరి ఎన్నికలు జరిగాక రాష్ట్రస్థాయి ఎన్నికలు నిర్వహిస్తారు. ఆ క్రమంలో 25వ తేదీన తొలుత జిల్లా స్థాయి ఎన్నికల నామినేషన్లు నిర్వహించి, డిసెంబర్ 13న ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయమైనది. ఈ ఎన్నికలు కో ఆపరేటివ్ సొసైటీ సమక్షంలో జరిపించాలని కొందరు ప్రభుత్వ పెద్దలు నిర్ణయిస్తున్నారు. నర్సులకు ఎటువంటి సంబంధం లేని కోఆపరేటివ్ సొసైటీని ఎందుకు దించుతున్నారో అర్థం కావట్లేదు. ఇది సబబు కాదని కొందరు సభ్యులు వాపోతున్నారు. సమస్యలపై పోరాడుతున్నప్పటికి సరైన గుర్తింపు లేదు. అనివార్య కారణాల రీత్యా నిలిపివేస్తున్నట్లు ప్రకటించడంతో సభ్యులు నిరుత్సాహం వ్యక్తం చేశారు. ఎన్నికలు లేనందున వివిధ స్థాయిల్లో ప్రభుత్వానికి వినతులు అందచేయడానికి అసౌకర్యంగా మారింది. కరోనా సమయంలో కూడా ప్రాణాలకు సైతం తెగించి నర్సులు తమ సేవలను సమర్ధవంతంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులు తక్షణమే స్పందించి అసోసియేషన్‌కు సత్వరమే ఎనినకలు నిర్వహించాల్సిన అవసరం ఉంది.

# 'ఎక్స్'లో మరో మార్పు..



**వాషింగ్టన్, నవంబరు 23:** దిగ్గజ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో వాణిజ్య ప్రకటనల నుంచి వచ్చే ఆదాయం పడిపోతున్న తరుణంలో దాని అధిపతి ఎలాన్ మస్క్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ వేదికపై షేర్ చేసే లింక్స్‌కు సంబంధించిన హెడ్‌లైన్లు కనిపించేలా తిరిగి మార్పులు చేయనున్నట్లు వెల్లడించారు. అయితే గతంలో వలే కాకుండా ఇకపై ఇమేజ్లపైనే లింక్‌కు సంబంధించిన హెడ్‌లైన్ కనిపిస్తుందని పేర్కొన్నారు. పునరుద్ధరిస్తున్న ఈ హెడ్‌లైన్ ఆప్షన్‌కు సంబంధించి ఎలాన్‌మస్క్ ఇతర వివరాలను వెల్లడించలేదు. ఎప్పటి నుంచి అమల్లోకి వస్తుంది? అసలు ఇమేజ్‌పై హెడ్‌లైన్‌ను ఎలా చూపించనున్నారే విషయంపై స్పష్టత ఇవ్వలేదు. లింక్ ప్రివ్యూలకు సంబంధించిన హెడ్‌లైన్లు కనిపించకుండా 'ఎక్స్'లో అక్టోబరులో మార్పులు చేసిన విషయం విదితమే. దాదాపు నెల వ్యవధిలోనే తిరిగి ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోనుండడం విశేషం. అక్టోబరులో చేసిన ఆ మార్పుతో వార్తలు, వ్యాసాలకు సంబంధించిన లింక్‌లు కనిపించే విధానమే మారిపోయింది. విషయం తెలుసుకోవడానికి యూజర్లు లీడ్ ఇమేజ్ పైభాగంలో కనిపించే లింక్‌పై కచ్చితంగా క్లిక్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా వార్త, ప్రచురణ సంస్థలు లీడ్ ఇమేజ్‌పైనే హెడ్‌లైన్‌ను రాయడం మొదలుపెట్టాయి. ఎక్స్‌పై యూజర్లు వెచ్చించే సమయాన్ని పెంచడం కోసం పలు మార్పులు చేస్తున్నట్లు మస్క్ ఇప్పటికే ప్రకటించారు. హెడ్‌లైన్ కనిపించడం వల్ల దృష్టి దానిపైకి మళ్లి యూజర్లు లింక్‌పై క్లిక్ చేసి ప్లాట్‌ఫామ్ నుంచి బయటకు వెళ్లిపోతున్నారని ఆయన వివరించారు. పైగా లింక్స్‌ను కాకుండా నేరుగా కంటెంట్‌నే పోస్ట్ చేయాలని మస్క్ ప్రోత్సహిస్తున్నారు.

# బ్రాడ్‌కామ్ చేతికి విఎంవేర్!

**వాషింగ్టన్, నవంబరు 23:** అమెరికా టెక్నాలజీ సెక్టార్ లో ఓ భారీ డీల్ జరిగింది. కంప్యూటర్ చిప్స్ తయారీ సంస్థ బ్రాడ్‌కామ్ 69 బిలియన్ డాలర్లు వెచ్చించి క్లౌడ్ కంప్యూటింగ్ సంస్థ విఎంవేర్‌ను హస్తగతం చేసుకొంది. ప్రపంచవ్యాప్తంగా పలు రెగ్యులేటరీలు ఈ డీల్‌కు ఇప్పటికే ఆమోదం తెలిపాయి. ఇక చైనా రెగ్యులేటరీ నుంచి ఈ డీల్‌కు ఆమోదం ఇప్పించడం లో అమెరికా చురుగ్గా వ్యవ హరించింది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భేటీజరిగింది. అది పూర్తయిన తర్వాత చైనా నుంచి బ్రాడ్ కామ్-విఎంవేర్ డీల్‌కు గ్రీన్‌సిగ్నల్ లభించింది. అమెరికాలోని కాలిఫోర్నియా లో సాన్‌జోస్ ప్రధాన కేంద్రంగా బ్రాడ్‌కామ్ కార్యకలాపాలు సాగిస్తోంది. సెమీ కండక్టర్ల డిజైన్, డెవలప్‌మెంట్, పంపిణీతో పాటు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సాఫ్ట్‌వేర్‌ను సేవలు కూడా అందిస్తుంది. ఇక విఎంవేర్ పాలో ఆల్టో కేంద్రంగా పనిచేస్తోం ది. ఇది వర్చువల్ స్టేసన్ సాఫ్ట్‌వేర్‌ను తయారు చేస్తుంది. ఇవి ఒక కంప్యూ టర్‌లో వర్చువల్‌గా మారో కంప్యూటర్‌ను నడిపించగలవు. ఇవి కంప్యూ టర్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతాయి. ఈరెండు సంస్థల విలీనానికి ఆస్ట్రేలియా, బ్రెజిల్, కెనడా, చైనా, ఐరోపాసమాఖ్య, ఇజ్రాయెల్, జపాన్, దక్షిణ కొరియా, దక్షిణ ఆఫ్రికా, తైవాన్, యూకే అనుమతు లు ఇచ్చాయి. ఈ నేపథ్యంలో న్యూయార్క్ స్టాక్ ఎక్చేంజీలో విఎం వేర్ షేర్ల ట్రేడింగ్‌ను నిలిపివేశారు. ఇక బ్రాడ్‌కామ్‌కు చైనాతో, హువావే టెక్నాలజీస్‌తో మంచి సంబంధాలున్నాయి. తొలుత సింగపూర్ కేంద్రంగా పనిచేసే ఈ సంస్థ ఆ తర్వాత అమెరికా కు ప్రధాన కార్యాలయాన్ని మార్చింది. ఈ సంస్థ 2017లో టెక్ దిగ్గజం క్వాల్‌కామ్‌కు దాదాపు 117 బిలియన్ డాలర్ల కు కొనుగోలుచేసేందుకు డీల్‌నుప్రకటించింది. కానీట్రంప్ ప్రభుత్వం దీనికి అనుమతించేందుకు తిరస్కరించింది. ఆతర్వాత అమెరికా జాతీయభద్రతా అధికారులు ఈ డీల్‌తో చైనా లబ్ధి పొందుతుందని వెల్లడించారు.

# ఐఆర్‌సిటిసి సేవల్లో స్వల్ప అంతరాయం

**న్యూఢిల్లీ, నవంబరు 23:** రైల్వే టికెట్ బుకింగ్ కోసం ఉద్దేశించిన ఐఆర్‌సిటిసి వెబ్‌సైట్, మొబైల్ యాప్ సేవల్లో గురువారం ఉదయం అంతరాయం ఏర్పడింది. కొన్ని గంటల పాటు సేవ లు నిలిచిపోయాయి. సాంకే తిక లోపంతో ఈ పరిస్థితి తలెత్తింది. తత్కాల్ సమయం కావడంతో యూజర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే కొన్ని గంటల తర్వాత సేవలు తిరిగి అందుబాటులోకి వచ్చాయి.ఈ మేర కు ఐఆర్‌సిటిసి అధికారికంగా ఎక్స్‌లో పోస్ట్ చేసింది. గురువారం ఉదయం నుంచి పలువురు యూజర్లు టిక్కెట్లు బుక్ చేయలేకపోతున్నామంటూ సామాజిక మాధ్యమా ల్లో పోస్టులు పెట్టారు. టికెట్ బుక్ చేస్తుంటే ఎర్రర్ మెసేజ్ వస్తోందంటూ సంబం ధిత స్క్రీన్‌షాట్లు షేర్ చేశారు. టికెట్ బుక్ చేసినప్పు డు మెయింటెనెన్స్ కారణంగా ఇ-టికెట్ సేవలు తాత్కా లికంగా నిలిచిపోయాయని సందేశం వస్తోందని, యాప్ లోనూ 'అనేబుల్ టు కనెక్ట్' అనే సందేశం కనిపిస్తోం దని తమ పోస్టుల్లో పేర్కొ న్నారు. దీనిపై స్పందిం చిన ఐఆర్‌సిటిసి సాంకేతిక కారణాల వల్ల ఇ- టిక్కెట్ బుకింగ్‌లో అంతరాయం ఏర్పడిందని ఎక్స్‌లో పోస్ట్ చేసింది. టెక్నికల్ టీమ్ దీనిపై పనిచేస్తోందని పేర్కొంది. మధ్యాహ్నం 1.55 గంటలకు సేవలు అందుబాటులోకి వచ్చినట్లు మరో పోస్ట్‌లో పేర్కొంది.

# భారత్ జట్టుకు కొత్త హెడ్ కోచ్‌గా లక్ష్మణ్!

## ముగిసిన రాహుల్ ద్రవిడ్ పదవీ కాలం



**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త:** భారత్ క్రికెట్ జట్టు కొత్త హెడ్ కోచ్‌గా మాజీ ఆటగాడు వీవీఎస్ లక్ష్మణ్ రానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటి వరకూ భారత్ జట్టు హెడ్ కోచ్‌గా ఉన్న రాహుల్ ద్రవిడ్ కాంట్రాక్ట్ వరల్డ్ కప్ 2023తో ముగిసింది. రెండేళ్ల పాటు భారత్ జట్టుకు కోచ్‌గా సేవలందించిన రాహుల్ కాంట్రాక్ట్ కాలపరిమితి పూర్తయింది. అయితే ఆయన హెచ్ కోచ్‌గా కొనసాగుతాడా లేదా, లేకుంటే బాధ్యతల నుండి తప్పకుంటాడా అనేది ఇప్పుడు సందిగ్ధం నెలకొంది. 2021లో హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన రాహుల్ పలు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నిర్వహించిన టోర్నీల్లో భారత్ జట్టులో కీలకంగా వ్యవహరించాడు. కోచ్‌గా ఉన్న సమయంలో భారత్ 2023 డబ్ల్యూటీసీ ఫైనల్, 2022 టీ 20 సెమీ ఫైనల్, తాజాగా వన్డే వరల్డ్ కప్ ఫైనల్ దాకా వెళ్లింది. అయితే రాహుల్ భారత్ జట్టుకు మళ్లీ కోచ్‌గా కనసాగడానికి ఆసక్తి చూపం లేదు. దీంతో బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా భారత్ జట్టుకు కొత్త హెచ్ కోచ్‌ను ఎంపిక చేసేందుకు అన్వేషిస్తోంది. ఈ నేపథ్యంలో భారత్ జట్టు మాజీ ప్లేయర్ లక్ష్మణ్‌ను హెడ్ కోచ్‌గా నియమించే విషయమై భారత్ క్రికెట్ బోర్డు పరిశీలనలో ఉంది. లక్ష్మణ్‌తో పాటు, మాజీ ఆటగాళ్లు వీరేంద్ర సెహ్వాగ్, అనిల్ కుంబ్లే కూడా హెడ్ కోచ్ రేసులో ఉన్నట్లు సమాచారం. కాగా లక్ష్మణ్ ప్రస్తుతం భారత్, ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న టీ 20 సిరీస్ మ్యాచ్‌లకు తాత్కాలిక కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. 49 ఏళ్ల లక్ష్మణ్ 2013లో కోచ్‌గా కెరీర్‌ను ప్రారంభించారు. అప్పుడు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు కోచ్‌గా వ్యవహరించాడు. ఆ తర్వాత మెంబర్‌గా అదే జట్టుకు సేవలందించి 2021లో ఎన్‌సీఏ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించాడు. ఎన్‌సీఏ డైరక్టర్‌గా ఉండటం వల్ల జట్టులోని ఆటగాళ్లు పిట్ నెస్‌పై ఓ స్పష్టత కూడా ఉంటుంది. గతంలో ద్రవిడ్ డైర్వాజరీలో లక్ష్మణ్ భారత్ ఏతో పాటు సీనియర్ జట్టుకు కోచింగ్ బాధ్యతలు నిర్వర్తించాడు. అలాగే అండర్ 19 ప్రపంచ కప్‌ను గెలుచుకోవడంలో లక్ష్మణ్ కీలక పాత్ర పోషించాడు. అంతేకాకుండా ఇదివరకు బెంగాల్ క్రికెట్ అసోసియేషన్‌లో బ్యాటింగ్ కన్సల్టెంట్‌గా కూడా వ్యవహరించాడు. లక్ష్మణ్ కెరీర్‌లో టెస్ట్ క్రికెట్‌లో అద్భుతంగా రాణించాడు. మొత్తం 134 టెస్ట్ మ్యాచ్‌ల్లో 45.50 సగటుతో 8,781 పరుగులు చేశాడు. అందులో 17 సెంచరీలు, 56 అర్ధ సెంచరీలు ఉండగా, రెండు సారులన 200 పై బడిన స్కోర్లు చేసి రికార్డు సాధించాడు.



# వరల్డ్‌కప్ వెస్టిండీస్ విజేతపై ఆరేళ్ల నిషేధం

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** వెస్టిండీస్ మాజీ క్రికెటర్, రెండు సార్లు ప్రపంచ కప్ విజేత మార్లోన్ శామ్యూల్స్‌పై ఆరేళ్ల పాటు నిషేధాన్ని విధిస్తూ అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. ఎమిరేట్స్ క్రికెట్ బోర్డు అవినీతి నిరోధక కోడ్‌ను ఉల్లంఘించినందుకు శామ్యూల్స్ దోషిగా తేలాడు. ఇంతకు ముందు 2021 సెప్టెంబరులో శామ్యూల్స్‌పై మొత్తం నాలుగు ఆరోపణలపై అభియోగాలు మోపింది. 2023 అగస్టులో ఆ నేరాలకు సంబంధించి మాజీ వర్డ్ కప్ ప్లేయర్ శామ్యూల్స్ దోషిగా తేలాడు. వెస్టిండీస్ తరపున రెండు 120 ప్రపంచ కప్ ఫైనల్స్‌లో సభ్యుడిగా ఉన్న మార్లోన్ శామ్యూల్స్‌పై ఆరేళ్ల నిషేధం ఈ నెల 11వ తేదీ నుండి ప్రారంభమవుతుందని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ధృవీకరించింది. ఈ నిషేధం అమలులో ఉన్న సమయంలో శామ్యూల్స్ ఎలాంటి క్రికెట్ ఆడకూడదు. దీని ప్రకారం 2029 వరకూ శామ్యూల్స్ క్రికెట్ మ్యాచ్‌ల్లో ఎక్కడా కనిపించడు. శామ్యూల్స్ దాదాపు రెండు దశాబ్దాల పాటు అంతర్జాతీయ క్రికెట్ ఆడినట్లు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ హెచ్‌ఆర్ ఇంటెగ్రిటీ యూనిట్ హెడ్ అలెక్స్ మార్షల్ వెల్లడించారు. శామ్యూల్స్ క్రికెట్ కెరీర్‌లో ఎన్నో అవినీతి వ్యతిరేక సెషన్లలో పాల్గొన్నట్లు తెలిపారు. కాగా శామ్యూల్స్ 18 సంవత్సరాల పాటు వెస్టిండీస్ క్రికెట్ జట్టులో కనసాగాడు. అంతర్జాతీయ కెరీర్‌లో 300కు పైగా మ్యాచ్‌లు ఆడిన ఆయన మొత్తం 17 సెంచరీలు చేశాడు. వన్డే కెరీర్‌లో విండీస్ జట్టుకు కెప్టెన్‌గా చేసిన అనుభవం కూడా ఉంది. 2012 వరల్డ్ కప్ ఫైనల్లో శ్రీలంకపై వీరోచిత ఇన్నింగ్స్ ఆడి వెస్టిండీస్‌కు ఒంటి చేత్తో తొలిసారి టీ 20 ప్రపంచ కప్ అందించాడు.

# నిరాశ పరిచిన భారత్ షట్లర్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 23, ప్రభాతవార్త :** భారత షట్లర్లు మరోసారి అభిమానులను తీవ్ర నిరాశపరిచారు. ఈ ఏడాది ఆరంభం నుండి విఫలమవుతూ వస్తున్న ఇండియన్ సింగిల్స్ షట్లర్లు చైనా మాస్టర్స్-2023 టోర్నమెంట్‌లోనూ తన వైఫల్యాన్ని కొనసాగించారు. తాజగా జరిగిన సింగిల్స్‌లో భారత బ్యాడ్మింటన్ ప్లేయర్లు ప్రియాన్షు రజావత్, లక్ష్యసేన్, కిదాంబి శ్రీకాంత్ ఓటమిపాలై టోర్నీ నుండి నిష్క్రమించారు. తొలుత జపాన్ ఆటగాడు కెంటా నిషిమోటో చేతిలో ప్రియాన్షు రజావత్ 21-17, 21-14 తేడాతో ఓటమిపాయ్యాడు. ఆ తర్వాత చైనా ప్లేయర్ షీ యూకీతో జరిగిన మ్యాచ్‌లో లక్ష్యసేన్ సైతం 21-19, 21-18 తేడాతో పరాజయం పాలయ్యాడు. చివరిగా థాయిలాండ్‌కు చెందిన కున్లావట్ విటిసార్న్ చేతిలో కిదాంబి శ్రీకాంత్ 15-21, 21-14, 13-21 తేడాతో ఓడిపోయాడు. రెండో రౌండ్‌లో అద్భుతంగా పుంజుకున్న శ్రీకాంత్ చివరి రౌండ్‌లో మళ్లీ తేలిపోయాడు. కాగా ఈ ఏడాదిలో లక్ష్యసేన్, జపాన్ మాస్టర్స్, ఫ్రెంచ్ ఓపెన్, డెన్మార్క్ ఓపెన్, హాంకాంగ్ ఓపెన్‌లో పాల్గొనగా, తొలి రౌండ్‌లోనే నిష్క్రమించాడు. కిదాంబి శ్రీకాంత్ సైతం ఈ ఏడాది ఎనిమిది సార్లు తొలి రౌండ్‌లోనే ఔట్ అయ్యాడు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot Nos, 56,27,28, Block GXX, Auto Nagar, VIJAYAWADA-520007. Cellphone : 9848041146, RNI No.64861/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.